
# Indian constitution

# Telugu



# భారత రాజ్యాంగము

## 1. భారత రాజ్యాంగ అభివృద్ధి క్రమాలు - చట్టాలు :

రాజ్యాంగం అనగా ఒక దేశంలోని ప్రజలు, పాలకులు, పాలనా యంత్రాంగం పాటించే అత్యున్నత నియావళి చట్టము. ప్రాథమిక శాసనం లేదా మౌళిక శాసనం.

రాజ్యాంగం అనేది ప్రభుత్వం గురించి ప్రభుత్వ విభాగాలు గురించి, ప్రభుత్వ పనితీరు గురించి, ప్రభుత్వ లక్ష్యాల గురించి తెలిపే అత్యున్నత చట్టం. రాజ్యాంగము అనే భావనను ప్రపంచములో మొదటి సారిగా అరిస్టాటికల్ ప్రతిపాదించారు. రాజనీతిని గ్రీకులు, శాస్త్రీయంగా అధ్యయనం చేసారు. ప్రపంచములో ప్రప్రధముగా రాజ్యాంగ చట్టంగా బ్రిటిష్ రాజ్యాంగమును అభివర్ణిస్తారు. ప్రపంచములో మొట్ట మొదటి లిఖిత రాజ్యాంగముగా అమెరికా రాజ్యాంగమును పేర్కొంటారు. భారతదేశములో ప్రప్రధమముగా రాజ్యాంగ చట్టంగా రెగ్యులేటింగ్ ఆక్ట్ 1773ని పేర్కొంటారు. 1600 నుండి 1947 వరకు గల సుదీర్ఘ భారతదేశం చరిత్రను B.C. రావత్ అనే చరిత్రకారుడు ఆరు దశలుగా విభజించి అధ్యయనం చేయవచ్చునని పేర్కొన్నాడు.

### మొదటి దశ 1600-1773 వరకు :

1773 లోపు East India Company భారతదేశములో మూడు రాష్ట్రాలు అనగా బాంబే, మద్రాసు, బెంగాల్‌లను స్వాధీనం చేసుకున్నాయి. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో జరుగుతున్న అవినీతిని వెలికి తీయడానికి బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన రహస్య కమిటిని అధ్యక్షులు జర్నల్ బుర్‌గోయింగ్.

### రెండవ దశ 1773-1858 :

1773 చట్టం ఈస్ట్ ఇండియా కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధం చేయడానికి రూపొందించిన మొట్ట మొదటి చట్టంగా దీనిని పేర్కొంటారు. ఈ చట్టాని అనుసరించి బ్రిటిష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీకి భారతదేశంలో 20 సంవత్సరాల పాటు వ్యాపారం చేసుకోవచ్చునని అనుమతి మంజూరు చేసింది. ఈ చట్టాన్ని అనుసరించి భారతదేశంలో పరిపాలనను కేంద్రీకృతం చేయడానికి మద్రాస్, బొంబాయి రెండు రాష్ట్రాలను బెంగాల్ రాష్ట్ర పరిధిలోకి తెచ్చారు. ఈ చట్టం ప్రకారం బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వ్యవహరిస్తారు.

నోట్ : మొట్ట మొదటి బెంగాల్ గవర్నర్ జర్నల్ వారన్ హేస్టింగ్స్.

ఈ చట్టాన్ని అనుసరించి భారతదేశంలో మొట్ట మొదటి సారిగా కలకత్తాలోని పోర్ట్ విలియమ్‌లో ఒక ఉన్నత న్యాయస్థానాన్ని అనగా సుప్రీమ్ కోర్టును ఏర్పాటు చేసారు. సుప్రీమ్ కోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, ముగ్గురు న్యాయమూర్తులు ఉంటారు.

నోట్ : సుప్రీమ్ కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి (తొలి) సర్ ఎలిజానింపె

### 1774 పిట్స్ ఇండియా చట్టం :

1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరించేందుకు ఈ చట్టం ఏర్పాటు చేయడమైనది.

నోట్ : బ్రిటిష్ ప్రధాన్ని సర్ విలియమ్ పిట్స్ ఈ చట్టాన్ని రూపొందించి అమలు చేయడం వల్ల దీనిని పిట్స్ ఇండియా చట్టం అంటారు. ఈ చట్టం ప్రకారం పరిపాలనా అంశాలను రెండు రకాలుగా విభజించారు. మొదటిది వ్యాపార వ్యవహార నియంత్రణ కొరకు "Court of Director" ని రాజకీయాల వ్యవహారణ నియంత్రణకు "Board of Control" ని ఏర్పాటు చేసారు.

నోట్ : ఈ చట్టం ప్రకారం ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో తొలిసారిగా ద్వంద ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టారు.

### 1793 చార్టెడ్ చట్టం :

ఈ చట్టం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీకి భారతదేశంలో మరో 20 సంవత్సరాల పాటు వ్యాపారం చేసుకునే అనుమతిని మంజూరు చేసింది.

### 1813 చార్టెడ్ చట్టం :

ఈ చట్టం కూడా ఈస్ట్ ఇండియా కంపెనీకి 20 సంవత్సరాల పాటు వ్యాపారాన్ని చేసుకునే అనుమతిని మంజూరు చేసింది. ఈ చట్టం ప్రకారం భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపార గుత్తాధికారాన్ని రద్దు చేస్తూ ఈస్ట్ ఇండియా కంపెనీతో పాటు బ్రిటిష్ పౌరుడు భారతదేశంలో వ్యాపారం చేసుకునే అనుమతిని ఇచ్చింది. 1813 చార్టెడ్ చట్టం ప్రకారం భారతదేశంలో తొలిసారిగా క్రిష్టియన్ మిషనరీ రాక ప్రారంభమైంది. ఈ చట్టం ప్రకారం భారతదేశములో విద్యా వ్యాప్తికే వార్షికంగా లక్ష రూపాయలు కేటాయించింది.

### 1833 చార్టెడ్ చట్టం :

ఇది కూడా ఈస్టిండియా కంపెనీకి వ్యాపారాని 20 సంవత్సరాల పాటు వ్యాపారం చేసుకునే అనుమతిని ఇచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం ఈస్టిండియా కంపెనీ పాలనలో రూపొందించిన చట్టాలలో ఇది ముఖ్యమైనది. ఈ చట్టం ప్రకారం బెంగాల్ గవర్నర్ జనరల్ పదవి భారత గవర్నర్ జనరల్‌గా వ్యవహరింపబడుతుంది.

నోట్ : మొట్ట మొదటి భారత గవర్నర్ జనరల్ విలియన్ బెంటింగ్.

1833 చార్టెట్ చట్టం ప్రకారం ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వ ఉద్యోగాలలో భారతీయుకలు తొలిసారి అవకాశం కల్పించింది. ఈ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ యందు ఒక న్యాయస్థాన సభ్యుడుగా “లా మెంబర్” నియామకం చేసింది.

నోట్ : మొట్ట మొదటి న్యాయ సభ్యుడు లార్డ్ మెఖలే 1833 చార్టెడ్ చట్టం ప్రకారం భారతదేశములో తొలిసారిగా “లా కమీషన్” న్యాయ సంఘాన్ని ఏర్పాటు చేసారు.

నోట్ : మొదటి లా కమీషన్ ఛైర్మెన్ Lord Mechalgy

**1853 చార్టెడ్ చట్టం :**

ఈ చట్టం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం ప్రభుత్వానికే ఈస్టిండియా కంపెనీకి భారతదేశంలో 20 సంవత్సరాల పాటు వ్యాపారం చేసుకునే అవకాశం ఇవ్వలేదు. ఈ చట్టం ప్రకారం శాసన నిర్మాణములో భారతీయులకు తొలిసారిగా అవకాశం కల్పించారు. అయితే తుది నిర్ణయం మాత్రం గవర్నర్ జనరల్‌ది. ఈ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ కౌన్సిల్ అధికారాలను శాసన నిర్మాణ విధులు, కార్యనిర్వాహక విధులు రెండు రకాలుగా విభజించారు. శాసన నిర్మాణ విధుల నిర్వహణకు శాసన మండలి కార్యనిర్వాహణ విధులకు కార్యనిర్వాహక మండలిని ఏర్పాటు చేసారు. ఈ చట్టం ప్రకారం ఇండియాలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు, పోటీ పరీక్షల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1853 చార్టెడ్ చట్టాన్ని అనుసరించి లా కమీషన్ సిఫారసులకు తుది రూపు ఇవ్వడానికి కమీషనర్‌లను ఏర్పాటు చేయగా వారు ఈ క్రింది చట్టాలను రూపొందించారు. మొదటిది 1859లో సివిల్ ప్రొసీజర్ కోర్టు పౌర వ్యజ్య విధాన సంహితం, రెండవది 1860లో ఇండియన్ పీనల్ కోడ్ భారత శిక్షాస్మృతి మరియు మూడవది 1861 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నేర విచార విధాన సంహితమని ఏర్పాటు చేసారు.

**మూడవ దశ 1858-1909 వరకు :**

నోట్ : 1858 సిపాయిల తిరుగుమాటును ఈస్ట్ ఇండియా కంపెని సక్రమంగా, సమర్ధవంతంగా అణచి వేయలేదనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీని ఈ చట్టం అనుసరించి రద్దు చేసింది. వి.డి. సనార్కర్ 1857లో సిపాయి తిరిగుబాటును ప్రప్రధముగా భారత స్వాతంత్ర్య పోరాటంగా అభివర్ణించారు. ఈ చట్టం ఆధారంగా భారతదేశంలో బ్రిటిషు రాజు ప్రత్యక్ష పరిపాలన ప్రారంభమవుతుంది. ఈ చట్టాన్ని అనుసరించి భారత గవర్నర్ జనరల్ అనే పదవి బ్రిటిష్ వైస్రాయి మరియు గవర్నర్ జనరల్‌గా వ్యవహరింపబడుతుంది.

నోట్ : మొదటి బ్రిటిష్ వైస్రాయి గవర్నర్ జనరల్ లాట్ కానింగ్ 1858 భారత ప్రభుత్వ చట్ట ప్రకారము భారతదేశ పరిపాలన నియంత్రణ కొరకు పార్లమెంటులో క్యాబినేట్ మంత్రి హోదా గల భారత వ్యవహారాల మంత్రి లేదా భారత రాజ్య కార్యదర్శి అనే నూతన పదవిని సృష్టించింది. ఈ పదవి 15 మంది సభ్యులు గల ఇండియా కౌన్సిల్ సలహా సహకారం మేరకు బ్రిటిష్ వైస్రాయి మరియు గవర్నర్ జనరల్ చేత భారతదేశ పరిపాలన చేస్తారు.

నోట్ : మొట్ట మొదటి భారత వ్యవహారాల మంత్రి చార్లెస్ ఉడ్ ఈయన చివరి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ప్రెసిడెంట్ 1858 భారత ప్రభుత్వ చట్టాన్ని అనుసరించి భారతదేశ పరిపాలన క్రమము ఒకటి బ్రిటిషు రాణి రెండు బ్రటిష్ పార్లమెంట్ 3) భారత వ్యవహారా మంత్రి 4) బ్రటిష్ వైస్రాయ్ మరియు గవర్నర్ జనరల్.

**1861 భారత కౌన్సిల్ చట్టం :**

ఈ చట్టం ప్రకారం ఇండియాలో తొలిసారిగా వాసన మండలాలను ప్రవేశపెట్టారు. 1861 భారత

కౌన్సిల్ చట్ట ప్రకారం రాజ్యాంగ చట్ట నిర్మాణంలో భారతీయులకు తొలిసారిగా రాజు, జమీందార్‌లకు అవకాశం కల్పించారు. ఈ చట్టం ప్రకారం పోర్ట్ పోలియో విధానంను అనగా వ్యవహారాలు పాలనాపరంగా కేటాయింపు అనే దాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టారు. ఈ చట్టం 1862లో కలకత్తాలోని పోర్ట్ విలియమ్‌లో తొలిసారి హైకోర్టును ఏర్పాటు చేసింది.

**1892 భారత కౌన్సిల్ చట్టం :**

ఈ చట్టం ప్రకారం దేశంలోని తొలిసారిగా ఎన్నికల విధానాన్ని పరోక్షంగా ఎన్నికలను ప్రవేశపెట్టారు. 1892 భారత కౌన్సిల్ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లోని సభ్యులను 10 నుండి 16 వరకు పెంచారు.

నాలుగవ దశ 1909 నుండి 1935 వరకు 1909 భారత కౌన్సిల్ చట్టం.

నోట్ : ఈ చట్టాన్ని మార్లేమింటో సంస్కరణ అభివర్ణబిస్తరు. మార్లే భారత వ్యవహారాల మంత్రి మింటో బ్రిటిష్ వైస్రాయ్ మరియు గవర్నరల్ జనరల్ ఈ చట్టం ప్రకారం ఇండియాలోనే తొలిసారిగా ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించారు.

నోట్ : 1947 భారత స్వాతంత్ర్య చట్టాన్ని అనుసరించి ఇండియా జాతి విభజన ప్రకారం రెండు దేశాలుగా విభజించడానికి ఈ చట్టమే మూలాధారం. తొలిసారిగా ముస్లింలకు ప్రత్యేక నియోజవర్గాలను కేటాయించారు.

ఇండియా జాతి విభజన ప్రకారం రెండు దేశాలుగా విభజించడానికి ఈ చట్టమే మూలాధారం. ఈ చట్టాన్ని అనుసరించి మింటో అతని నియోజకవర్గాల పితామహుడని పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం విధానాలను ప్రవేశపెట్టారు. 1909 భారత కౌన్సిల్ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లోని శాసనమండలి సభ్యుల సంఖ్య పదహారు నుండి 60కి పెంచారు. ఈ చట్టం ప్రకారం గవర్నర్ జనరల్ కార్య నిర్వాహక మండలిలో ఒక న్యాయ సభ్యుడిగా సత్యేంద్రప్రసాద్ సెన్హా అనే భారతీయుడిని నియమించడమైనది. ఈ చట్టాన్ని అనుసరించి కేంద్ర శాసనసభను ఇంటిరియల్ లెజిస్‌లేచర్ అని పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం కేంద్ర శాసనసభకు బడ్జెటును చర్చించే అవకాశం కల్పించారు.

1919 భారత ప్రభుత్వ చట్ట స్వరూపం భారత ప్రభుత్వం పరిపాలన విభాగాలలో కార్యనిర్వాహణశాఖ శాసన నిర్మాణ శాక, న్యాయ శాఖ ఉంటాయి. ఇంగ్లాండులో భారత పరిపాలన విభాగంలో కార్యనిర్వాహక శాకలో భారత వ్యవహారల మంత్రి ఇండియల్ కౌన్సిల్ భారత హై కమీషన్ ఉంటాయి. ఇంగ్లాడులో భారత పరిపాలనా విభాగంలోని శాసన నిర్మాణశాఖలో బ్రిటిషు పార్లమెంటు ఉంటుంది. ఇంగ్లాండులో భారత పరిపాలనా విభాగంలో న్యాయశాఖ ప్రీవి కౌన్సిల్ ఉంటుంది. బ్రిటిష్ ఇండియాలో కేంద్ర ప్రభుత్వంలోని కార్య నిర్వాహకశాఖలో బ్రిటిష్ వైస్రాయ్ మరియు గవర్నర్ జనరల్ లేదా కార్యనిర్వాహక మండలి ఉంటుంది. బ్రిటిష్ ఇండియా కేంద్ర ప్రభుత్వంలోని శాసన నిర్మాణశాఖలో కేంద్ర శాసనసభ అనగా ద్విసభ విధానం ఉంటుంది. బ్రిటిష్ ఇండియాలో కేంద్ర ప్రభుత్వంలోని న్యాయశాఖలో సుప్రీం కోర్టు ఉంటుంది. బ్రిటిష్ ఇండియాలోని రాష్ట్ర ప్రభుత్వంలో కార్యనిర్వాహణశాఖలో గవర్నర్ ఉంటారు. గవర్నర్ పరిధిలోని పరిపాలనా

అంశాలు రెండు శాఖలుగా విభజించబడినాయి. దానిలో మొదటిది. రిజర్వ్‌శాఖ రెండవది బదలాయింపు శాఖల్లోని అంశాలు ఆర్థిక శాఖ, రెవెన్యూ శాఖ, హోం శాఖ, న్యాయశాఖ మరియు నీటి పారుదల శాఖ బదలాయింపు శాఖలలోని అంశాలు వ్యవసాయ శాఖ, ప్రజారోగ్య శాఖ స్థానిక ప్రభుత్వాలు, రోడ్స్ & ట్రాన్స్‌పోర్ట్ ఈ శాఖలన్నింటిలో సివిల్ సర్వీస్ ఉద్యోగులు పనిచేస్తారు. బ్రిటిషు ఇండియాలో రాష్ట్ర ప్రభుత్వంలోని శాసన నిర్మాణ శాకలలో రాష్ట్ర శాసన సభ ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వంలోని న్యాయశాఖలో హై కోర్టు ఉంటుంది.

**1919 భారత ప్రభుత్వ చట్ట ముఖ్యాంశాలు :**

ఈ చట్టాన్ని మాంటెక్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు అని అంటారు. మాంటెక్ భారత వ్యవహారాల మంత్రి జేమ్స్ ఫర్డ్ బ్రిటిష్ వైస్రాయ్ మరియు గవర్నర్ జనరల్. ఈ చట్టం ప్రకారం ఇండియాలో తొలిసారిగా ద్వంద్వ ప్రభుత్వ విధానం అనుసరించనైనది. ఈ ద్వంద్వ ప్రభుత్వ విధానం రాష్ట్రాలలో ప్రవేశపెట్టడం అయినది. ఈ చట్టం ప్రకారం కేంద్రంలో ద్వి సభావిధానం ప్రవేశ పెట్టడం అయినది.

నోట్ : ద్విసభా అనగా కేంద్ర శాసన సభను రెండుగా రెండు సభలుగా అనగా దిగువ సభను లెజిస్లేటివ్ అసెంబ్లీ, ఎగువ సభను కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ గా ఏర్పాటు చేసారు. Legislative Assembly మొదటి ఛైర్మెన్ వి.జి. పేటల్, కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ Sur Fedrik White 1919 భారత ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి దౌత్య నిర్వాహణ వ్యవహారాలను భారత హై కమీషనర్ నియమించాడు. ఈ చట్టం ప్రకారం కేంద్ర బడ్జెట్ నుండి రాష్ట్ర బడ్జెట్‌ను వేరు చేసారు. రాష్ట్ర బడ్జెట్‌ను చర్చించి ఆమోదించుకునే అధికారం రాష్ట్ర శాసనసభకే అప్పజెప్పడం జరిగింది. ఈ చట్టం ప్రకారం ఆంగ్లో ఇండియన్‌లకు, క్రైస్తవులకు, సిక్కులకు, ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ సర్వీస్ భర్తీ కోసం పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేయమని కోరింది. ఈ చట్టం ప్రకారం ఇండియాలో తొలిసారిగా బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టారు.

నోట్ : ఈ బాధ్యతాయుత ప్రభుత్వాన్ని భారతీయులు పాక్షిక భారతీయ ప్రభుత్వం అని పేర్కొన్నారు.

**సైమన్ కమీషన్ :**

సైమన్ కమీషన్ 1927, 1919 భారత ప్రభుత్వ చట్టాలను వీక్షించేందుకు సర్జాన్ సైమన్ అధ్యక్షతన, 1927లో 6గురు సభ్యులతో కూడిన ఒక కమీషన్‌ను ఏర్పాటు చేశారు. 1928లో భారతదేశాన్ని సందర్శించింది. ఈ సైమన్ కమీషన్‌లో భారతీయ సభ్యులెవరు లేనందున అన్ని రాజకీయ పార్టీలు దీన్ని బహిష్కరించాయి. సైమన్ కమీషన్ అనేక రాష్ట్రాలను సందర్శించి ప్రభుత్వ విధానంను ఏకపక్షంగా 1930లో బ్రటిష్ ప్రభుత్వాన్ని సమర్పించింది.

**సిఫార్సులు :**

రాష్ట్రాంలోని ద్వంద్వ ప్రభుత్వం రద్దు చేసి, బాధ్యతయుత ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టమని పేర్కొంది. ఈ సైమన్ నివేదికను లండన్‌లోని జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాలలో సమీక్షించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాలలో మొదటిది 1930లో రెండవది 1931లో మూడవది 1932వ సంవత్సరంలో నిర్ణయం జరిగింది.

**నోట్ :** పై మూడు సమావేశాలలో పాల్గొన్న భారతీయులు డా॥ బి.ఆర్. అంబేద్కర్ రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి ఐయెన్సి ప్రతినిధిగా మహాత్మగాంధీ పై సమావేశాలకు హాజరు అయిన భారతీయ మహిళ శ్రీమతి సరోజిని నాయుడు ఈ సైమన్ కమీషన్ నివేదికను అనుసరించి 1935లో భారత ప్రభుత్వ చట్టాన్ని రూపకల్పన చేసింది. 5వ దశ 1935 నుండి 1947 లోపు 1935 భారత ప్రభుత్వ చట్టం : ఈ చట్టం నందు 321 నిబంధనలు 10 షెడ్యూలు భారత రాజ్యాంగంలో వుండేవి. భారత రాజ్యాంగానికి ఈ చట్టాన్ని నకలు లేదా మాతృకలాంటిదని పేర్కొంటారు.

భారత రాజ్యాంగంలోని అధిక అంశాలను ఈ చట్టం నుండే గ్రహించారు. దీనిలోని ముఖ్యాంశాలు ఈ చట్ట ప్రకారం ఇండియాలోని తొలిసారిగా అఖిల భారత సమైక్య పద్ధతిని ప్రవేశపెట్టారు. నోట్ : సమాఖ్యను 'ఫెడరేషన్' అంటారు. ఫెడరేషన్ అనే ఆంగ్ల పదం ఫియాడేర్స్ అనే లాటిన్ పదం నుండి తీసుకున్నారు. ఫియాడేర్స్ అనగా ఒప్పందం. సమాఖ్య లక్షణం మొదటిది కేంద్ర రాష్ట ప్రభుత్వాలు, రెండవది ఈ రెండు ప్రభుత్వాల మధ్య అధికారం విభజన. మూడవది లిఖిత రాజ్యాంగం. నాల్గవది ధృడరాజ్యాంగం. ఐదవది స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ. ఆరవది నాయ్య సమీక్ష. అధికారాలు ఏడు రాజ్యాంగ చట్ట ఔన్నతం అనగా రాజ్యాంగం అత్యున్నతమైనది అనే భావన ఈ చట్టం ప్రకారం రాష్ట్రాలకు స్వతంత్ర ప్రతిపత్తి అందజేసారు. ఈ చట్టం ప్రకారం కేంద్ర, రాష్ట్రాల మధ్య, అధికార విభజన ఈ క్రింది విధంగా కలదు.

1. 59 అంశాల గల కేంద్రజాబితా.
2. 54 అంశాల గల రాష్ట్రజాబిత.
3. 36 అంశాలు గల ఉమ్మడి జాబిత.
4. అవశిష్ట గవర్నర్ జనరల్‌కు ఇవ్వడం అయినది.

ఈ చట్టం ప్రకారం కేంద్రంలో తొలిసారిగా, ద్వంద్వ ప్రభుత్వ విధానం ప్రవేశపెట్టింది. ఈ చట్టంను అనుసరించి రాష్ట్రాలలో తొలిసారిగా ద్విసభా విధానం, ద్వి సభా విధానం అనగా రాష్ట్ర శాసన సభ నందు దిగువసభను లెజిస్లేటివ్ అసెంబ్లీ, ఎగువ సభను లెజిస్‌లేటివ్ కౌన్సిల్‌గా పేర్కొన్నారు. ఇండియాలోని 11 రాష్ట్రాలలో, 6 రాష్ట్రాలను అనగా మద్రాస్, బొంబాయి, బెంగాల్, బీహార్, అస్సాం, యునైటెడ్ ప్రావిన్స్‌లలో ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారంలో ఢిల్లీలో ఒక ఫెడరల్ కోర్టును ప్రవేశపెట్టారు.

ఫెడరల్ కోర్టు ముందు ఒక ప్రధాన న్యాయమూర్తి ఆరుగురు ఇతర న్యాయమూర్తులు వుంటారు. ఈ చట్టం ప్రకారం బొంబాయిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను నెలకొల్పారు. ఈ చట్టాన్ని అనుసరించి కార్మికులకు, స్త్రీలకు యస్.సి., యస్.టి. లకు తొలిసారిగా ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించారు. ఈ చట్ట ప్రకారం ఇండియాలో తొలిసారిగా మహిళలకు ఓటు హక్కు ఇవ్వడం అయింది.

నోట్ : మహిళలకు తొలసారిగా ఓటు హక్కు ఇచ్చిన దేశం న్యూజిలాండ్ ఈ మధ్యకాలంలో 2006వ సంవత్సరం మహిళలకు కువైట్లో ఓటు హక్కును కల్పించారు. మహిళలకు ఓటుహక్కును నిరాకరించినవారు అరిస్టాటిల్. ఈ చట్ట ప్రకారం కేంద్ర, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఒక ఫెడరల్ పబ్లిక్ కమీషన్‌ను రాష్ట్రాలలో

ప్రావిన్స్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు జాయింట్ పబ్లిక్ సర్వీస్ కీమషన్ ఏర్పాటు చేయాలని పేర్కొంటుంది.

**క్రిప్స్ రాయబారం 1942 :**

రెండవ ప్రపంచ యుద్ధంలో భారతీయుల సహాయ, సహకారాలను పొందేందుకు బ్రిటిష్ ప్రభుత్వ క్రిప్స్ రాయబారాన్ని 1942లో భారతదేశమునకు పంపెను.

**ప్రతిపాదనలు :**

భారతీయులు రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రటిషు వారికి సహాయ సహకారాలు అందించిన రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే భారత్‌కు తాత్కాలిక స్వాతంత్ర్య ప్రతిపత్తిని రాజ్యాంగాన్ని రాసుకొనుటకు ఒక రాజ్యాంగ కమీషన్‌ను ఏర్పాటు చేస్తాము. మహాత్మగాంధి ఈ క్రిప్స్ ప్రతిపాదనను దివాలాతీసిన బ్యాంకు ముందు తారీఖు వేసి ఇచ్చే చెక్కులాంటిదని పేర్కొన్నారు.

**క్యాబినెట్ మిషన్ 1946 :**

లార్డ్ క్లిమిట్ ఆట్లి లేబర్ పార్టీ బ్రిటన్‌లోని అధికారంలోకి రావడంతో భారతదేశాన్ని స్వాతంత్ర్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ క్యాబినేట్ మిషన్ 1946లో భారత్ వచ్చింది. దీనిలోని సభ్యులు లార్డ్ ఫెలక్ లారెన్స్, స్టాఫర్డ్ క్రిప్స్ మరియు అలెగ్జాండర్ వి.వి.

**సిఫార్సులు :**

భారతదేశంలో 1946 జూన్, జూలైలో రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు నిర్వహింపబడతారని ఎన్నికైన రాజ్యాంగ సభ్యులు రాజ్యాంగాన్ని రూపొందిస్తారని పిదప స్వాతంత్ర్యాన్ని అందజేస్తారని ఈ కమిటి పేర్కొంది.

**1947 భారత ప్రభుత్వ చట్టం :**

ఈ చట్టం రూపొందించడానికి మూలాధారం మౌంట్ బాటన్ ప్లాన్ భారత స్వాతంత్ర్యపు బిల్లు, బ్రిటిషు పార్లమెంటులో 5 జూలై 1947లో ప్రవేశపెట్టారు. బ్రిటిష్ పార్లమెంటు ఆ బిల్లును 15 జూలై 1947లో ఆమోదించింది. బ్రటిషు రాణి ఈ బిల్లుకు 18 జూలై 1947న ఆమోదం ఇచ్చారు. 15 ఆగష్టు 1947న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. ఈ చట్టం భారతదేశము జాతి విభజన ప్రకారము భారత్ మరియు పాకిస్థాన్ యూనియన్‌లుగా విభజించబడింది. సంస్థలకు ఏ యూనియన్‌లోనైన చేరే అవకాశం కల్పిస్తూ తమకుతాము స్వతంత్రంగా వుండే అవకాశం ఈ చట్టం కల్పించింది. ఏ యూనియన్‌లో చేరకుండా స్వాతంత్రం ప్రకటించుకున్న సంస్థానాలు 1) ట్రావెన్‌కూర్, కేరళ 2) జూనాఘట్, 3) జమ్మూ & కాశ్మీర్, 4) హైద్రాబాద్.

స్వాతంత్ర్య భారతదేశ తొలి మరయు తుది గవర్నర్ జనరల్ సి. రాజాజి.

నోట్ : 1954లో ఇండియాలో అత్యున్నత అవార్డు భారతరత్న తొలిసారిగా సి. రాజగోపాలాచారి స్వీకరించారు. ప్రస్తుత పశ్చిమ బెంగాల్ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీ సి. రాజగోపాలాచారి గాంధీ మనుమడు. 1947లో నెహ్రూ అధ్యక్షతగా పనిచేసిన తాత్కాలిక ప్రభుత్వం జవహార్‌లాల్ నెహ్రూ ఈయన ప్రధాని మరియు విదేశీ వ్యవహారాలు, సాంకేతిక పరిశోధన కామన్‌వెల్త్ సంబంధాలను పరిశీలించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపప్రధాని హోంశాఖ రాష్ట్రాలు సమాచార మంత్రిత్వశాకలు, డా॥ బి.ఆర్. అంబేడ్కర్, న్యాయశాఖ డా॥ బాబు రాజేంద్రప్రసాద్ ఫుడ్ & అగ్రికల్చర్, షణ్ముఖశెట్టి, ఆర్థిక శాక, బల్దేర్ సింగ్, డిఫెన్స్, జాన్ మత్తాయి, రైల్వే ఉపరితల రవాణా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యా శాఖ రాజకుమారి అమృతకౌర్ వైద్య మరియు ఆరోగ్యశాఖ జగ్‌జీవన్‌రామ్, కార్మిక శాఖ, సి.హెచ్. బాబా వాణిజ్యం పి. రఫీద్ అహ్మద్ కిద్వాయ్ కమ్యూనికేషన్ ఎన్.వి. డ్గిల్ వణులు, పనులు మరియు విద్యుచ్ఛక్తి, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పరిశ్రమలు మరియు సరఫరా శాఖలను నిర్వహించారు.

**రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు :**

రాజ్యాంగ పరిషత్తు 1926 జూన్, జూలైలో ఏర్పాటు అయినది. ఈ సంవత్సరంలోనే రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు నిర్వహిస్తారు. ప్రారంభంలో రాజ్యాంగ పరిషత్తులో మొత్తం సభ్యుల సంఖ్య 389.

నోట్ : దీనిలో 292 మంది సభ్యులు రాష్ట్రాల శాసన సభల నుండి 93 మంది సంస్థానాల నుండి 4గురు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ఎన్నికయ్యారు.

1947 స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగ పరిషత్తులో మొత్తం సభ్యుల సంఖ్య 299.

నోట్ : 229 మంది రాష్ట్రాలు శాసనసభ నుండి, 70 మంది సంస్థానాల నుండి ఎన్నికయ్యారు.

జి.జి. వెవేల్ ఆదేశం మేరకు 9-12-1946 న రాజ్యాంగ పరిషత్తు తొలి సమావేశం నిర్వహించగా హాజరు అయిన మొత్తం సభ్యులు 211 మంది రాజ్యాంగం పరిషత్తులో సభ్యత్వంలోని ప్రముఖ జాతీయోద్యమ నాయకులు, మహాత్మగాంధీ మరియు మహ్మద్ ఆలీ జిన్నా.

నోట్ : గాంధిని 'బాపూజీ' అని తొలిసారిగా సంబోధించారు. గాంధిని సుభాష్ చంద్రబోస్ 'జాతిపిత' అని సంబోధించాడు. గాంధీని రవీంద్రనాథ్ ఠాగూర్ గారు 'మహాత్మ' అని సంబోధించారు. రవీంద్రనాథ్ టాగూర్‌ని గాంధి 'గురుదేవ' లేదా 'గురూజి' అని సంబోధించేవారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతాన్ని చిత్తూరు జిల్లాలో మదన్‌పల్లెలో రాశారని ప్రతీది. 1911లో జరిగిన కలకత్తా ఐయెన్సి సమావేశాలు జాతీయ గీతాన్ని తొలిసారిగా ఆమోదించారు. ఆలపించినవారు రవీంద్రనాథ్ ఠాగూర్.

**రాజ్యాంగ పరిషత్తులోని ప్రముఖ మహిళలు :**

**సరోజిని నాయుడు :** ఈమె భారతదేశ తొలి మహిళా గవర్నర్ గా ఉత్తరప్రదేశ్‌కు పనిచేసింది.

విజయలక్ష్మి పండిట్ : ఈమె భారతదేశ తొలి మహిళ రాయబారి. యు.ఎన్.ఓ. సాధారణ సభకు 1953లో తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచేసారు.

రాజకుమారి అమృత్‌కౌర్ : ఈమె కేంద్ర ప్రభుత్వంలో తొలి మహిళా క్యాబినేట్ మినిస్టర్‌గా ఆరోగ్యశాఖను నిర్వహించారు.

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ : రాష్ట్ర పరిషత్తులో ఆంధ్రప్రాంతానికి ప్రాతినిధ్యం వహించినారు. మరియు ప్రముఖ సంఘ సంస్కర్త.

హన్స మెహతా : ఈమె రాజ్యాంగ పరిషత్తులో అఖిల భారత మహిళ సభకి ప్రతినిధిగా పనిచేసారు. రాజ్యాంగ నిర్మాత, రచయిత పితామహుడు ఆధునిక మనువు అని డా॥ బి.ఆర్. అంబేద్కర్‌ని అభివర్ణించనవారు

పైలిన్. చిత్తు రాజ్యాంగ నిర్మాత సలహాదారులు అని బెంగాల్ నర్సింహారావును అభివర్ణస్తారు. బి.ఎన్. రావు రాసిన  చిత్తు రాజ్యాంగం 240 ఆర్టికల్స్‌ను 13 షెడ్యూళ్లను కలిగి వుంటుంది. రాజ్యాంగ పరిషత్తు, రాజ్యాంగ రచనకు, విషయ నిర్ధారిత, విషయ నిర్ణయక కమిటిలను మొత్తం 25 కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలన్నింటిలోను అతి పెద్ద కమిటి రాజ్యాంగ సలహా సంఘం. ఈ కమిటి 24-1-1947న సర్ధార్ వల్లాబాయ్ పటేల్ అధ్యక్షతన 54 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు. రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసిన కమిటిలలో అతి ముఖ్యమైన కమిటి రాజ్యాంగ ముసాయిదా కమిటి.

ఈ కమిటి అధ్యక్షులు డా॥ బి.ఆర్. అంబేడ్కర్ మరియు దీనిలో సభ్యులు ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, కె.ఎన్. మున్షి సయ్యద్ మహ్మద్ సాదుల్ల, బి.ఎల్. మిట్టల్, డి.పి. కైతాన్.

నోట్ : బి.ఎల్. మిట్టల్ గారి దీర్ఘకాలిక అస్వస్థత వల్ల, ఎన్. మాధవ రావు గారు, డి.పి. కైతాన్ గారు, 1948లో చనిపోయినందున, టి.టి. కృష్ణమాచార్యులు గారు రాజ్యాంగ ముసాయిదా కమిటి అందు చేరారు.

**రాజ్యాంగ పరిషత్తు కమిటీ :**

డ్రాఫ్టింగ్ కమిటి అనగా ముసాయిదా కమిటి చైర్మెన్, డా॥ బి.ఆర్. అంబేడ్కర్, స్టిరింగ్ కమిటి సారధ్య సంఘం మరియు నియమావళి కమిటి అనగా రోల్స్ కమిటికి చైర్మన్ డా॥ బాబు రాజేంద్రప్రసాద్, స్టేట్స్ కమిటి, యూనియన్ కాంటినెంటర్ కమిటి, యూనియన్ పవర్స్ కమిటి చైర్మెన్‌గా జవహార్‌లాల్ నెహ్రూ అడ్వయిజర్ కమిటి అనగా సలహా సంఘం, Provitual Powers Commity అనగా రాష్ట్రాల అధికారాల కమిటికి చైర్మెన్ సర్ధార్ వల్లభాయ్ పటేల్, Sub Committee of Minorities అనగా అల్పసంఖ్యాక వర్గాల వారికి ఉప సంఘానికి చైర్మెన్ H.C. ముఖర్జి సబ్ కమిటి of Fundamental Rights ప్రాథమిక హక్కుల ఉపసంఘానికి చైర్మెన్ జె.బి. కృపాలాని, అడహక్ కమిటి of Supreme Court కి చైర్మెన్ ఎస్. వరదాచారి అయ్యర్. యస్. వరదాచారి అయ్యర్ గారు రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు కాడు.

**రాజ్యాంగ పరిషత్తు వివిధ వర్గాల వారికి ప్రాతినిధ్యం :**

1. I.N.C. అనగా (Indian National Congress) కి ప్రాతినిధ్యం వహించినవారు డా॥ బాబు రాజేంద్రప్రసాద్, జవహార్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్.
2. అఖిల హిందూ మహాసభ దీనికి ప్రాతినిధ్యం వహించినవారు శ్యామ్ ప్రసాద్ ముఖర్జి.
3. భారతీయ క్రైస్తవులు దీనికి ప్రాతినిధ్యం వహించినవారు. హెచ్.సి. ముఖర్జీ
4. అఖిల భారతం ముస్లింలకు ప్రాతినిధ్యం వహించినవారు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్.
5. ఆంగ్లో ఇండియన్‌లకు ప్రాతినిధ్యం వహించినవారు, ఫ్రాంక్ ఆంటోని.
6. పారసిక్కులకు ప్రాతినిధ్యం వహించినవారు డా॥ హెచ్.పి. మోడి, అఖిల భారత షెడ్యూల్డు కులాల సంఘాలకు ప్రాతినిధ్యం వహించినవారు డా॥ బి.ఆర్. అంబేడ్కర్.
7. అఖిల భారత జమీందారి మహ సంఘానికి ప్రాతినిధ్యం వహించినవారు దార్‌భంగా మహారాజు.
8. అఖిల భారత మహిళ సంఘానికి ప్రాతినిధ్యం వహించిన మహిళా హన్స్ మోహల్.

9-12-1940న రాజ్యాంగ పరిషత్తు తొలి సమావేశం జరిగింది. ఈ రోజున రాజ్యాంగ పరిషత్తు తొలి తాత్కాలిక అధ్యక్షుడిగా సచ్చిదానంత సిన్హా. ఈయన ఎన్నికను స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఐ.ఎన్.సి. అధ్యక్షుడైన జె.వి. కృపలాని ప్రతిపాదించాడు. ఈయన ఫ్రెంచి సాంప్రదాయ పద్ధతిన ఎన్నికయ్యారు. ది. 11-12-1946న రాజ్యాంగ పరిషత్తు శాశ్వత అధ్యక్షుడుగా డా॥ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

నోట్ : రాజ్యాంగ పరిషత్తు ఉపాధ్యక్షులు హెచ్.సి. ముఖర్జీ, వి.టి. కృష్ణమాచార్యులు.

భారతదేశంలో ప్రణాళిక సంఘానికి తొలి ఉపాధ్యక్షుడు బి.డి. జెట్టి, కేంద్ర క్యాబినేట్‌చే పూర్తి కాల అధ్యక్షులుగా నియమించిన తొలివాడు వి.టి. కృష్ణమాచారి.

13-12-1946న చారిత్రక లక్ష్యాలు, ఆశయాల తీర్మాణంను నెహ్రూ రాజ్యాంగ పరిషత్తులో ప్రవేశపెట్టారు.

నోట్ : నెహ్రూను లక్ష్యాల, ఆశయాల, నిర్మాతగా వర్ణిస్తాడు. ఈ లక్ష్యాలు, ఆశయాల తీర్మాణంను రాజ్యాంగ పరిషత్తు ది. 22-1-1947న ఆమోదించింది. ఈ లక్ష్యాల ఆశయాల తీర్మాణంలో పేర్కొనబడిన ఆశయాలు 4. అవి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం. వీటి ఆధారంగా రాజ్యాంగ నిర్మాథలు, రాజ్యాంగ ప్రవేశికను రూపొందించారు. రాజ్యాంగ ప్రవేశిక ఆధారంగా భారత రాజ్యాంగం భారత సంవిధానాన్ని రూపొందించారు. రాజ్యాంగాన్ని ఆధారం చేసుకొని, పార్లమెంటు ప్రజా సంక్షేమం కోసం సాధారణ చట్టాలను రూపొందిస్తుంది. ఈ లక్ష్యాలు ఆశయాల తీర్మాణాన్ని నెహ్రూ గారు మనం ప్రజలకు చేసిన పవిత్ర ప్రతిజ్ఞ అని వివరించారు. కె.యం. మున్షి ఈ లక్ష్యాలు, ఆశయాలు తీర్మాణాన్ని భారత జాతి జాతక చక్రం అభివర్ణించారు.

# రాజ్యాంగ ప్రవేశిక

దీనిని రాజ్యాంగ ప్రస్తావన, రాజ్యాంగ పీటిక, రాజ్యాంగ మూలతత్వం, రాజ్యాంగ ఉపోద్ఘాతం, రాజ్యాంగ పరిచయం, ముందుమాట అని అంటారు. భారత రాజ్యాంగం ప్రవేశికలో ప్రారంభమవుతుంది. ప్రవేశిక భారత ప్రజలమైన మేము అనే పదాలతో ప్రారంభమవుతుంది.

**రాజ్యాంగ ప్రవేశిక స్వరూపం :**

భారత ప్రజలమైన మేము ఈ భారతదేశాన్ని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా రూపొందించుకుని భారత పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచనలోనూ, భావ ప్రకటనలోనూ మత విశ్వాసంలోను, ఆరాధనలోను, స్వేచ్ఛను జీవిత అవకాశాలలో సామాజిక విషయాలలోను సమానత్వాన్ని, వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను, సమగ్రతను పెంపొందించుకోవడానికి విధంగా సౌభ్రాతృత్వాన్ని కల్పించి ఈ రాజ్యాంగ పరిషత్తులో చర్చించి, తీర్మానించి, పరిగ్రహించి చట్టరూపంలో మాకు మేము 26 నవంబరు 1949 నాడు సమర్పించుకుంటున్నాము.

**రాజ్యాంగంలో అంతర్జాతీయ  కాదా?**

1960లో బెర్బలీ కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెప్తూ రాజ్యాంగ ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని పేర్కొంది. మహావీర్ త్యాగి అభిప్రాయాలలో ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదు. 1973లో కేశవానందా భారతి కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెప్తూ రాజ్యాంగ ప్రవేశిక అంతర్భాగం అని పేర్కొంది.

నోట్ : కాబట్టి ప్రస్తుతం ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగంగా కొనసాగుతుంది. రాజ్యాంగ ప్రవేశికను సవరించవచ్చా? రాజ్యాంగ ప్రవేశికను సవరించవచ్చు. అయితే కేశవానంద భారతీకేసు తీర్పును అనుసరించి ఆ సవరణ ప్రవేశిక మౌళిక స్వరూపాన్ని దెబ్బతినకుండా సవరించాలి.

42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976 ప్రకారము ప్రవేశికలో ఒకసారి సవరించి సామ్యవాద, లౌకిక, సమగ్రత అనే మూడు పదాలను చేర్చారు.

నోట్ : 1976కు పూర్వం భారత ప్రభుత్వ స్వరూపం సార్వభౌమ ప్రజాస్వామ్య, గణతంత్ర, రాజ్యాంగంగా ఉండగా ప్రస్తుతం దాని రూపు సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా ఉంది. రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ ప్రవేశికను రూపొందించటంలో క్రింది విప్లవాలను చూసి ప్రేరణ పొందారు.

ఫ్రెంచి విప్లవం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, రష్యా విప్లవం, సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయం, అమెరికా విప్లవం రాజ్యాంగ ప్రవేశిక మరియు లిఖిత రాజ్యాంగం.

రాజ్యాంగ ప్రవేశిలో డా॥ బి.ఆర్. అంబేడ్కర్ భారత రాజ్యాంగానికి ప్రాణం లాంటిదని అభివర్ణంచారు. Eairnest Barkar" రాజ్యాంగ ప్రవేశికలో భారత రాజ్యాంగానికి కీమోర్ట్ అని పేర్కొన్నారు.

జె.ఆర్. శివాగ్ ప్రవేశికను నాలుగు భాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చునని పేర్కొన్నారు.

**అధికారానికి మూలం :**

రాజ్యాంగ ప్రవేశికలో భారత ప్రజలమైన మేము ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. అనే మాటల వల్ల దేశంలో అధికారానికి మూలం ఏమనగా ప్రజలు అని అర్థం.

**భారత ప్రభుత్వ స్వరూపము :**

సార్వభామ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర్య రాజ్యము సార్వభౌమ అనగా సర్వస్వాతంత్ర్యమైన అని అర్థము. సామ్యవాద అనగా దేశంలోని ధనిక, పేదల, మధ్య జాతీయ సంపదను ప్రజల మధ్య పంచి పెట్టడము.

లౌకిక రాజ్యము అనగా మత ప్రమేయం లేని రాజ్యం. మతాతీయ రాజ్యం, రాజ్యమతం అంటూ ఉండదు. ప్రభుత్వానికి అధికారమతం అనేది ఉండదు. ప్రభుత్వం అన్ని మతాలకు సమ ప్రాతినిధ్యాన్ని, ప్రాధాన్యతను కల్పిస్తుంది. ప్రభుత్వ విద్యాలయాల్లో సహాయం పొందే విద్యాలయాల మతబోధం నిషేదం.

నోట్ : 2006కు పూర్వం నేపాల్ ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యం కాని ప్రస్తుతం అది లౌకిక రాజ్యం.

ప్రజాస్వామ్యం అనగా అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజల యొక్క ప్రజల చేత ప్రజా సంక్షేమం కోసం ఎన్నికయ్యే ప్రభుత్వం.

ప్రత్యక్ష ప్రజలు ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రత్యక్ష పర్యవేక్షణ కలిగి ఉండటం. ఉదా : స్విట్జర్లాండ్.

పరోక్ష ప్రజాస్వామ్యం అనగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు ప్రభుత్వ కార్యకలాపాలలో పర్యవేక్షించటం. ఉదా : ఇండియా.

రిపబ్లిక్ గణతంత్ర రాజ్యము అనగా ఒక దేశాధినేత ప్రజల చేత ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఒక నిర్ణీత కాలానికి ఎన్నుకోబడటం.

**భారత రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు :**

స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగం ఆమోదించబడి అమలులోకి వచ్చిన రోజు నవంబరు 26, 1949 రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26, 1950.

నోట్ : అందుకు గల కారణం సంపూర్ణ స్వరాజ్య, పూర్ణ స్వరాజ్ అనే తీర్మాణం. జవహార్‌లాల్ నెహ్రూ సంపూర్ణ స్వరాజ్యం అనే తీర్మాణాన్ని 1929 డిసెంబరు 31న జవహార్ కాంగ్రెస్ మహాసభలో ప్రవేశపెట్టారు. సంపూర్ణ స్వరాజ్య్ అనేది జనవరి 26, 1930లో అమలులోకి వచ్చింది. అందుకని జనవరి 26ను గణతంత్ర దినోత్సవముగా పేర్కొంటారు. భారత రాజ్యాంగమునకు పట్టిన సమయం 2 సం॥ల 11 నెలల 18 రోజులు. దాదాపు 3 సం॥లు రాజ్యాంగ రచనకు రాజ్యాంగ పరిషత్ 64 లక్షల రూపాయలను ఖర్చు చేసింది. రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశం జనవరి 24, 1950. ఈ రోజే రాజ్యాంగ పరిషత్ జాతీయ గీతాన్ని, గేయాన్ని ఆమోదించింది. ఈ రోజే తొలి రాష్ట్రపతిగా డా॥ బాబు రాజేంద్రప్రసాద్ రాష్ట్ర పరిషత్ చేత ఎన్నికయినాడు.

రాజ్యాంగ ప్రవేశికకు చట్టబద్ధత లేదు. కోర్టుల ద్వారా అమల్లు అతి పెద్ద లిఖిత రాజ్యాంగం - భారత రాజ్యాంగం. ప్రారంభంలో ప్రవేశిక కాకుండా 395 నిబంధనలు మొత్తం నిబంధనల సంఖ్య 445, 12 షెడ్యూల్లు, 22 భాగాలుగా ఉంది. మొత్తం భాగాల సంఖ్య 24. భారత రాజ్యాంగ చిహ్నం ఏనుగు. హెచ్.వి. కావత్ అనే రాజ్యాంగ పరిషత్ సభ్యుడు భారత రాజ్యాంగాన్ని ఇంద్రుని ఏనుగైన ఐరావతం వలె కలదని పేర్కొన్నాడు. ఐవర్ జెన్నింగ్స్ భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలోని రాజ్యాంగాలకెల్ల సుదీర్ఘమైన, సువిష్కృతమైన రాజ్యాంగం అని పేర్కొన్నాడు. షెడ్యూల్డు పరిపిష్టాలు అనగా అనుబందము. ఒక నిబందనకు గాని సవరణ చట్టానికి గాను విస్తృతమైన వివరణ ఇచ్చేది షెడ్యూలు.

**షెడ్యూల్లు :** మొదటిది భారతదేశ భూభాగ పరిధిని గూర్చి తెలుపును.

నోట్ : అనగా భారత్‌లోని 28 రాష్ట్రాలు 7 కేంద్ర పాలిత ప్రాంతాల గురించి తెలుపును.

రెండవ షెడ్యూలు : రాజ్యాంగ ఉన్నత పదవులు జీతభత్యాల గురించి తెలుపును.

నోట్ : రాజ్యాంగ ఉన్నత పదవులు అనగా రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నరు, లోక్ సభ, విధాన సభ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, విధాన పరిషత్ ఛైర్మెన్, రాజ్యసభ, సుప్రీం కోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు.

మూడవ షెడ్యూలు : రాజ్యాంగ ఉన్నత పదవులు మరియు ఇతరుల పదవీ ప్రమాణ స్వీకరణ గురించి తెలుపును.

నోట్ : ఇతరులు అనగా ప్రధాని, కేంద్రమంత్రి మండలి, పార్లమెంటు సభ్యులు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు, ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి మండలి విధాన సభ విధాన పరిషత్ సభ్యులు, విధాన పరిషత్‌కు పోటీ చేయు అభ్యర్థులు

నాలుగవ షెడ్యూలు : రాజ్యసభలో రాష్ట్రాలకు, కేంద్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయించే సీట్ల వివరాలు.

ఐదవ షెడ్యూలు : యస్.సి., యస్.టి. అడ్మినిస్ట్రేషన్ ఇన్ ఇండియా.

ఆరవ షెడ్యూల్డు : యస్.టి. అడ్మినిస్ట్రేషన్ ఇన్ ఫోర్ స్టేట్స్

Assam, Meghalayam, Mezoram, Thirupura

నోట్ : ఈ షెడ్యూలు నందు W.B. Dargeleng, గోర్ఖాహిల్ కౌన్సిల్‌కు చేర్చాలని ప్రతిపాదన చేశాడు.

ఏడవ షెడ్యూలు : కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార జాబితా.

కేంద్ర జాబితా : ప్రారంభం 97 ప్రస్తుతం 99

రాష్ట్ర జాబితా : ప్రారంభం 66 ప్రస్తుతం 61

ఉమ్మడి జాబితా : ప్రారంభం 47, ప్రస్తుతం 52

ఎనిమిదవ షెడ్యూలు : అధికార భాషలు

నోట్ : రాజ్యాంగ ప్రారంభంలోని అధికార భాషల సంఖ్య 14 ప్రస్తుతం భాషల సంఖ్య 22. 1) ఒకటి దక్షిణ భారతంలోని ప్రధాన భాషలు నాలుగు ఎ.పి. తెలుగు, తమిళనాడు తమిళం, కర్ణాటక - కన్నడం, కేరళ - మలయాలం.

రెండు భారత్‌లో ప్రధాన భాషలు మూడు ఒకటి సంస్కృతం, హిందీ, ఉర్దూ.

3) A.B. అస్సామి - బెంగాలి, జి.కె. గుజరాతి - కాశ్మీర్ పి.ఎమ్.ఓ. పంజాబి - మరాఠి, ఒరియా.

4) 15 వ భాషగా సింథిని 21వ రాజ్యాంగ సవరణ 1667 ద్వారా గుర్తించింది. 16 కొనికిని, 17 మణిపూర్, 18 నేపాల్, 71వ రాజ్యాంగ సవరణ చట్టం 1992, 19 బోడో, 20 డోగ్రీ, 21 మైథిలి, 22 సంథాలి, 92వ రాజ్యాంగ సవరణ చట్టం 2003.

తొమ్మిదవ షెడ్యూలు : భూ సంస్కరణలు మరియు జమిందారి విధానం రద్దు.

నోట్ : ఈ షెడ్యూల్‌లోని రాజ్యాంగ సవరణ చట్టం 1951 ప్రకారం రాజ్యాంగంలో చేర్చారు. 2006 వరకు ఈ షెడ్యూల్ పై న్యాయ సమీక్ష అధికారం వర్తించదు. ఐతే ప్రస్తుతం సుప్రీం కోర్టును అనుసరించి ఈ షెడ్యూల్ పై కూడా న్యాయ సమీక్ష అధికారం వర్తిస్తుంది.

నోట్ : దీన్ని రాజీవ్ గాంధీ ప్రభుత్వం 52వ రాజ్యాంగ సవరణ చట్టం 1985 ప్రకారం రాజ్యాంగంలో చేర్చారు. ప్రస్తుతం ఈ చట్టం అనుసరించి 2/3 వంతు సభ్యులు ఒక పార్టీని ఫిరాయించిన యెడల ఈ చట్టం వారికి వర్తించదు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని అనుసరించి వారి అర్హతను నిర్ణయించే అధికారం విధాన సభలలో స్పీకర్‌కు రాజ్యసభ విధాన సభలలో చైర్మెన్‌కు ఉంటుంది.

పదకొండవ షెడ్యూలు : పంచాయితి రాజ్ అధికార విధులు.

నోట్ : పి.వి. నరసింహారావు ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రకారం రాజ్యాంగంలో చేర్చినది.

పన్నెండవ షెడ్యూలు : పట్టణ ప్రభుత్వ అధికారుల విధులు.

నోట్ : పి.వి. నరసింహారావు ప్రభుత్వ 74వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.

**భారత రాజ్యాంగం పై ఇతర రాజ్యాంగాల ప్రభావం :**

**1) 1935 భారత ప్రభుత్వ చట్టం.**

భారత రాజ్యాంగంలోని అధిక అంశాలలో అనగా 70% శాతంను దీని నుండి గ్రహించారు. కనుక భారత రాజ్యాంగానికి ఈ చట్టాన్ని "మాతృక" అందురు. ముఖ్యాంశాలు : ఒకటి సమాఖ్య పద్ధతి రెండు న్యాయ వ్యవస్థ నిర్మాణం మూడు గవర్నర్ వ్యవస్థ నాలుగు అధికారుల విభజన ఐదు రాష్ట్రపతికి చెందిన అత్యవసర పరిస్థితి అధికారాలు ఆరు యు.పి.యస్.సి. ఏడు పరిపాలనా అంశాలు.

**2) బ్రిటిష్ రాజ్యాంగం నుండి :**

1) పార్లమెంటరీ ప్రభుత్వ విధానం

2) శాసన నిర్మాణ ప్రక్రియలు

3) సభా హక్కులు 4) స్పీకర్ వ్యవస్థ 5) సమీకృత న్యాయ వ్యవస్థ

6) ఏక పౌరసత్వం 7) సమన్యాయ పాలన 8) ద్విసభ విధానం

9) క్యాబినేట్ తరహా ప్రభుత్వం

**అమెరికా ప్రభుత్వం నుండి గ్రహించినది :**

1) రాజ్యాంగ చట్ట ఔన్నత్యం అనగా రాజ్యాంగం అత్యున్నతమైనదని అర్ధం

2) రాష్ట్రపతిని తొలగించే పద్ధతి.

3) సుప్రీమ్, హై కోర్టు ఇతర న్యాయమూర్తులను తొలగించే పద్ధతి.

4) స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థ.

5) న్యాయ సమీక్ష అధికారం

6) ప్రాథమిక హక్కులు

7) రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం.

**ఐర్లాండ్ రాజ్యాంగం నుండి :**

1) ఆదేశిత సూత్రాలు

2) రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానం, ఎన్నిక విధానంలో పాటించే నిష్పత్తిక ప్రాతినిధ్య ఓటు పద్ధతి.

3) రాష్ట్రపతి రాజ్యా సభకు 12 మందిని నామినేట్ చేయు విధానం.

**కెనడా రాజ్యాంగం నుండి :**

1) బలమైన కేంద్ర ప్రభుత్వం

నోట్ : భారత రాజ్యాంగంలోని సమాక్యమునకు నాకు నిర్మాణమునకు దీని నుండి గ్రహించారు.

2) 248 ప్రకారం కేంద్రానికి అవషిష్ట అధికారాలు ఇవ్వడం.

3) రాష్ట్రపతి గవర్నర్‌లను నియమించటం.

4) రాష్ట్రపతి 143వ నిబంధన ప్రకారం సుప్రీం కోర్టు న్యాయ సలహా పొందుట.

**కెనడా రాజ్యాంగం నుండి :**

1) బలమైన కేంద్ర ప్రభుత్వం

నోట్ : భారత రాజ్యాంగంలోని సమాక్యనమునాకు నిర్మాణమును దీని నుండి గ్రహించారు.

2) 248 ప్రకారం కేంద్రానికి అవశిష్ట అధికారాలు ఇవ్వడం.

3) రాష్ట్రపతి, గవర్నరల్‌లను నియమించడం

4) రాష్ట్రపతి 143వ నిబంధన ప్రకారం సుప్రీం కోర్టు న్యాయ సలహా పొందుట.

**ఆస్ట్రేలియా నుండి :**

1) ఉమ్మడి జాబితా 2) వ్యాపారం, వాణిజ్యం, అంతర్‌రాష్ట్ర వ్యాపారం, వాణిజ్యాలు

3) రాష్ట్రపతి, పార్లమెంటు ఉభయసభల సమావేశాన్ని ఏర్పాటు చేసే విధానం

**దక్షిణ ఆఫ్రికా నుండి :**

1) రాజ్యాంగ సవరణ పద్ధతి  2) రాజ్య సభ సభ్యులను ఎన్నిక చేయు పద్ధతి

**పశ్చిమ జర్మనీ నుండి :**

రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేయు విధానం.

**ఫ్రెంచ్ రాజ్యాంగం నుండి :**

1) రిపబ్లిక్ - రాజ్యాంగ ప్రవేశికలో నుండి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే అంశాలు.

USSR **నుండి :**

రాజ్యాంగ ప్రవేశికలోని ఆర్థిక, రాజకీయ, సాంఘీక, న్యాయమైన ఆదర్శాలు

**ప్రాథమిక విధులు జపాన్ నుండి :**

1) 21వ నిబంధన వ్యక్తి ప్రాణానికి స్వేచ్ఛకు గల రక్షణ హక్కుల చట్టం నిర్ధారించిన పద్ధతి అనే పదాలలో

నోట్ : భారత రాజ్యాంగంలో తక్కువ అంశాలను జపాన్ నుండి గ్రహించారు.

**ధృడ - అధృడ రాజ్యాంగం :**

ధృడ రాజ్యాంగం అనగా సవరించడానికి కష్టమైనది. అనగా ఆ దేశ శాసన నిర్మాణ శాఖలో ప్రత్యేక మెజారిటీతో 2/3 లేదా 3/4 వంతు సవరించనైనది. ఉదా : అమెరికా రాజ్యాంగం.

అధృడ రాజ్యాంగం అనగా సవరించడానికి సులభమైనది. ఆదేశ శాసన నిర్మాణ శాఖలో ప్రత్యేక మెజారిటీతో సవరించనైనది. ఉదా : బ్రిటిష్ రాజ్యాంగం.

భారత రాజ్యాంగం అమెరికా రాజ్యాంగంవలె ధృడమైనది కాదు. బ్రిటిష్ వలె అధృడమైనది, సులభమైనది కాదు. రెండింటి సమ్మేళనములను భారత రాజ్యాంగములో భాగం 360వ నిబంధన రాజ్యాంగ సవరణ పద్ధతి గురించి పేర్కొంటుంది. భారత రాజ్యాంగాన్ని క్రింది మూడు పద్ధతుల ద్వారా సవరించవచ్చు.

1) సాధారణ మెజారిటీ పద్ధతి, రాజ్యాంగంలోని ఈ క్రింది 18 అంశాలను సవరించాలి. అనగా పార్లమెంటులో హాజరై ఓటు వేసిన వారిలో సాధారణ మెజారిటీతో సవరించవచ్చు. అవి ఒకటి రెండవ నిబంధన ప్రకారం కొత్త రాష్ట్రాల విలీనం.

2) మూడవ నిబంధన : రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ.

3) 169వ నిబంధన : రాష్ట్రాలలో విధాన పరిషత్ ఏర్పాటు

4) రెండవ షెడ్యూల్ అనగా రాజ్యాంగ ఉన్నత పదవులు, వారి జీతభత్యాలు.

5) పార్లమెంటులో కోరం నిర్ణయించుట.

6) 105 నిబంధన

7) 106 నిబంధన - పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు

8) 118 నిబంధన - పార్లమెంటులో ఉభయ సభలు రూపొందించిన నియమాలు

9) 20వ నిబంధన - పార్లమెంటులో ఇంగ్లీష్ వాడకం.

10) హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకం.

11) 348 నియామకం - అధికార భాష విషయం

12) 11వ నిబంధన - పౌరసత్వాన్ని పొందే పద్ధతులు రద్దు చేసే పద్ధతులు

13) 307 నిబంధన - పార్లమెంటు రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలు నిర్వహించుట.

14) 81వ నిబంధన - డిలిమిటేషన్ అనగా నియోజకవర్గాల నిర్ణయం.

15) 240వ నిబంధన - కేంద్ర పాలిత ప్రాంతాల విషయం.

16) 5వ షెడ్యూలు - యస్.సి., యస్.టి. పరిపాలన వివరాలు

17) 6వ షెడ్యూలు - నాలుగు రాష్ట్రాలలో యస్.టి. పరిపాలనా వివరాలు

18) 135 నిబంధన ప్రకారం సుప్రీం కోర్టు అధికార పరిధిన విస్తృత పరచడం. రెండు ఏకపక్ష ప్రత్యేక మెజారిటీ.

రాజ్యాంగంలోని మరికొన్ని నిబంధనలు సవరించాలి అనగా సాధారణ మెజారిటీ పద్ధతి, ద్విపక్ష పద్ధతితో సవరించేవి తప్ప మిగిలినవి అన్ని ప్రత్యేక మెజారిటీ పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ 2/3 శాతం అవసరం.

ఉదా : నిర్దేశ నియమాలు, ప్రాథమిక విధులు

3) ద్విపక్ష మెజారిటీ పద్ధతి :

రాజ్యాంగంలోని సమైక్య లక్షణాలను సవరించాలి అనగా పార్లమెంటులో 2/3 మెజారిటీతో పాటు సగం కాన్న ఎక్కువ రాష్ట్రాలలో సుమారు 15 రాష్ట్రాలలో ప్రతి రాష్ట్ర నిర్మాణ శాఖలో సాధారణ మెజారిటీ అవసరం. అవి 7 అంశాలు

1) 54వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి ఎన్నిక

2) 55వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి ఎన్నిక విధానం

3) 73-162వ నిబంధన ప్రకారం కేంద్ర రాష్ట్ర కార్యనిర్వాహక శాఖల అధికార పరిధిని విస్తృత పరచటం

4) 5వ భాగం 4వ అధ్యాయం 124 నుండి 147 గల నిబంధనలు సుప్రీం కోర్టుకు సంబంధించిన అంశాలు.

5) 6వ భాగం 9వ అధ్యాయనం 214 నుంచి 232 హై కోర్టుకు సంబంధించిన అంశాలు.

6) 7వ షెడ్యూలు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార జాబితా.

7) 4వ షెడ్యూలు లోని రాజ్యసభలో రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయించిన సీట్లలో వివరాలు 360వ నిబంధన రాజ్యాంగ సవరణ అంశాలు.

నోట్ : ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించి శాసన నిర్మాణ శాక ఆమోదానికి పంపినపుడు ఎంతకాలం పరిధిలోపు ఆమోదించాలి అనే విషయాన్ని రాజ్యాంగంలో పేర్కొనలేదు. ఒకవేళ రాష్ట్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉంటే ఈ బిల్లులు రెండింటి ఆమోదం పొందాలి.

**సార్వజనీన వయోజన ఓటు హక్కు :**

రాజ్యాంగంలోని 15వ భాగం 326వ నిబంధన పౌరులకు ఓటు హక్కును ఇస్తుంది. ప్రారంభం రాజ్యాంగ ప్రకారం 21 సంవత్సరాలు నిండిన పౌరునికి ఓటు హక్కు ఉంది.

ఐదు విచక్షణాలు : కుల, మత, స్త్రీ పురుష జన్మ రాజీవ్ గాంధి, ప్రభుత్వం 61వ సవరణ చట్టం 1888 ప్రకారం ఓటింగ్ హక్కును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు. భారతదేశంలో మహిళలకు ఓటు హక్కును కల్పించిన చట్టం 1935 భారత రాజ్యాగంలో సమాక్య లక్షణాలు.

నోట్ : రాజ్యాంగరీత్యా కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు పంపిణీ చేయబడితే దానిని సమాఖ్య అంటారు.

1) కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజన.

2) లిఖిత రాజ్యాంగం

3) ధృడ రాజ్యాంగం

4) స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థ

5) న్యాయ సమాక్య విధానం

6) రాజ్యాంగ ఔన్నత్యం

7) ద్విసభ విధానం

**ఏక కేంద్ర లక్షణాలు :**

భారత రాజ్యాంగంలో పేర్కొనబడిన ఏక కేంద్ర లక్షణాలు

1) ఒకే రాజ్యాంగము

2) ఒకే పౌరసత్వం

3) న్యాయ వ్యవస్థ లేదా ఏకీకృత న్యాయ వ్యవస్థ లేదా సమీకృత న్యాయవ్యవస్థ

4) ఒకే యు.పి.యస్.సి.

5) ఒక్క సి.ఎ.జి.

6) ఒకే ఒక్క ఎన్నికల సంఘం

7) రాష్ట్రపతి, గవర్నర్‌లను నియామకం చేయడం.

8) రాజ్యసభలో రాష్ట్రాలకు అసమాన ప్రాతినిధ్యం

9) రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి అధికారంలో కలిగివుండటం.

ఉదాహరణ : 352 ప్రకార జాతీయ అత్యవసర పరిస్థితి విధించడం.

**360వ ప్రకారం ఆర్థిక, అత్యవసర పరిస్థితి :**

365 ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆజ్ఞలు జారీ చేసే అధికారం కలిగి వుండుట. 248 నిబంధన ప్రకారం కేంద్రానికి అవశిష్ట అధికారాలు ఇవ్వడం. 249 నిబంధన రాష్ట్ర జాబితాలోని అంశాలకై పార్లమెంటు చట్టాలను రూపొందించే అధికారం కలిగి ఉండటం. ఇలా పార్లమెంటు చట్టాలను రూపొందించాలంటే రాజ్యసభ 2/3 మెజారిటీతో తీర్మాణం ఆమోదించారు.

కేంద్ర జాబితాలోని అంశాలు : 99

రాష్ట్ర జాబితాలోని అంశాలు : 69

రెండింటిని పోల్చి చూసినపుడు కేంద్ర జాబితాలో అధిక అంశాలు ఉండటం. ఉమ్మడి జాబితా అంశాలపై కేంద్రానికి అధిక ప్రాబల్యం ఉంటుంది.

200 నిబంధన ప్రకారం రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ ఒక బిల్లును ఆమోదించడానికి అది గవర్నర్ ఆమోద ముద్రతోనే చట్టం అవుతుంది. అయితే కొన్ని సందర్భాలలో ఆ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వు చేయవచ్చు. అప్పుడు 201 నిబంధన ప్రకారం రాష్ట్రపతి రాష్ట్ర శాసన నిర్మాణ అదికారం పై అధికారాన్ని కలిగి ఉంటాడు. మూడవ నిబంధనను అనుసరించి దేశంలో రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చేసే అధికారం పార్లమెంటును ఉండటం.

**వాఖ్యానాలు :**

కె.సి. వీర్ భారత రాజ్యాంగాన్ని అర్ధ సమాఖ్య అని పేర్కొన్నాడు. ఐవర్ జెన్నింగ్స్ భారత రాజ్యాంగమును కేంద్రీకృత సమాఖ్య అని పేర్కొన్నారు. డి.ఎన్. బెనర్జీ గ్రాన్విల్ అస్టిన్ భారత రాజ్యాంగం సహకార సమాక్య "పాల్ ఆపిల్ బీ' అధిక సమాఖ్య లక్షణాలు గల ఏక కేంద్ర సమాఖ్య మార్షన్ జోన్స్ భారత రాజ్యాంగం బేరమాడు సమాఖ్య డా॥ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగం సాధారణ పరిస్థితులలో సమాఖ్య గాను అవసరమైనప్పుడు ఏక కేంద్రంగాను పనిచేస్తుందని పేర్కొన్నారు.

**భారత భూభాగ పరిధి :**

రాజ్యాంగంలోని 1వ భాగం ఒకటి నుండి నాలుగు వరకు గల నిబంధనలు భారత భూభాగ పరిధి గురించి పేర్కొంటున్నాయి.

1వ నిబంధన దేశ నామ ధ్యేయము భూభాగముల గురించి ఇండియా దీనినే యూనియన్ ఆఫ్ స్టేట్స్ రాష్ట్రాల సముదాయం అని పేర్కొంటుంది.

నోట్ : భారత రాజ్యాంగంలో ఎక్కడ కూడా సమాఖ్య అను పదము ఉపయోగించలేదు. కారణం దేశంలోని రాష్ట్రాం స్వతంత్ర్యంగా, అధికారికంగా, చట్టబద్ధంగా విడిపోయే అధికారం కలిగి ఉంటుంది. అందుకనే భారత రాజ్యాంగం సిద్ధాంతపరమైన సమాఖ్య కాదు. అనగా పాలనా పరమైన సమాఖ్య అని అర్ధం.

2) భారత భూభాగ పరిధి అనగా దేశ సార్వభౌమాధికారం ఎంతవరకు వర్తిస్తుందో అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు కొత్తగా చేరిన ప్రాంతాలు మనం జయించుకున్న ప్రాంతాలు కలిసి ఉంటాయి.

నోట్ : అనగా భారతదేశంలో ప్రస్తుతం 28 రాష్ట్రాలు 7 కేంద్ర పాలిత ప్రాంతాలు కలవు.

3) రెండవ నిబంధన కొత్త రాష్ట్రాల విలీనం ఏర్పాటు : ఒక కొత్త దేశం కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి ఈ నిబంధన పేర్కొంటుంది. ఉదాహరణ : గోవా, పాండిచ్చేరి, సిక్కిం ఇలా కొత్తగా చేరిన ప్రాంతాలు.

**సిక్కిం రాష్ట్ర ప్రత్యేకత :**

బ్రిటిష్ వారి పాలనా కాలంలో సిక్కిం చోద్యాల్ అనే రాజరికం రాజ్యాంగా ఉండేది. ఇండియాకు 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సిక్కిం ప్రజలు ఇండియాలో కలవాలనుకున్నారు. అయితే చోగ్యాల్ దీనికి సహకరించలేదు. అయితే భారత ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకొని విదేశీ వ్యవహారాలు, రక్షణ మొదలగునవి భారతదేశం నిర్వహించాలని పేర్కొన్నారు. 1974 మే 4న సిక్కిం కాంగ్రెస్ ఒక శాసన నిర్మాణం శాకను ఏర్పాటు చేయడంతో చోగ్యాల్ నామమాత్రపు రాజ్యాంగ అధిపతి అయ్యారు. కేంద్ర ప్రభుత్వం 35వ రాజ్యాంగ సవరణ చట్టం 1975 ద్వారా సిక్కిం భారత్‌లో విలీనం చేస్తూ దానికి Associate State హోదాను స్వహారాష్ట్ర హోదాను ఇస్తూ 10వ షెడ్యూల్ నందు పొందుపరిచారు. ఇతర రాష్ట్రాల నుండి విమర్శలు రావడంతో సిక్కింకు స్వహారాష్ట్ర హోదాను తొలగిస్తూ 10వ షెడ్యూల్‌ను తొలగించి 36వ రాజ్యాంగ సవరణ చట్టం 1975 ప్రకారం సిక్కింను పూర్తి స్థాయి రాష్ట్రంగా అనగా 225వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.

**మూడవ నిబంధన :**

రాష్ట్రాలను వ్యవస్థీకరించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.

నోట్ : సమాఖ్య రాజ్యంలో పునర్ వ్యవస్థీకరించే అధికారం కేంద్రానికి ఉండదు. అనగా ఇండియా సమాక్య సూత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది.

రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ అనగా :

1) కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయుట.
2) రాష్ట్రాల సరిహద్దులు మార్చుట
3) రాష్ట్రాల పేరు మార్చడం
4) రాష్ట్రాల విస్తీర్ణం మార్చడం

పై బిల్లులోను పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి పూర్వ అనుమతి పొందాలి. రాష్ట్రపతికి సమర్పించిన బిల్లులను ఆ రాష్ట్ర విదాన సభ అనుమతి పంపుతారు. ఆ రాష్ట్ర విధాన సభ రాష్ట్రపతి విధించి పరిమితుల లోపై తమ అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయాలి. ఆ రాష్ట్ర విధాన సభ అభిప్రాయం ఏదైనా రాష్ట్రపతి గౌరవించాల్సిన అవసరం లేదు. తరువాత ఆ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి సాధారణ మెజారిటీతో పొందవచ్చును.

రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టాలు రాజ్యాంగ సవరణగా పరిగణింపబడవు.

**రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ పరిణామ దశలు :**

భాషాప్రయుక్త ప్రావిన్సుల కమిటి, 1948 జూన్, రాజ్యాంగ రచనలు జరిగే సమయంలో ఇండియాలో భాషా ప్రాతిపదిక పైన రాష్ట్రాల ఏర్పాటును పరిశీలించేందుకు రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడైన డా॥ బాబు రాజేంద్రప్రసాద్ యస్.కె. దర్ అధ్యక్షతన ఒక కమిటిని ఏర్పాటు చేశారు.

**సిఫార్సులు :**

ఈ కమిటీ తన సిఫార్సులను 1948 డిసెంబర్‌లో సమర్పిస్తూ భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును తిరస్కరించింది.

**జె.వి.పి. కమిటీ (1948 డిసెంబర్) :**

యస్.కె. దర్ కమిటీ సిఫార్సులు ప్రత్యేకించి ఆంధ్రప్రాంతంలో తీవ్ర నిరసనలు వ్యక్తం కావటంతో కాంగ్రెస్ పార్టీ జె.వి.పి. కమిటీని మరొక్కసారి యస్.కె. దర్ సిఫార్సును పరిశీలించమని కోరింది.

నోట్ : నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్య సిఫార్సులు

1949 ఏప్రిల్‌లో సమర్పిస్తూ భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును వాయిదా వేయమని పేర్కొంది. అయితే ఆంధ్రప్రాంతాన్ని మినహాయించింది.

నోట్ : 1) దీంతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు పొట్టి శ్రీరాములు 1932 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.

2) 58 రోజుల అనంతరం శ్రీరాములు మరణించడముతో 1952 డిసెంబర్ 15 ఆంధ్రప్రాంతంలో తీవ్ర స్థాయిలో విధ్వంసకర చర్యలు చెలరేగాయి.

3) పొట్టి శ్రీరాములు వలుసు సాంబమూర్తి గృహము నందు ఆమరణ నిరాహార దీక్ష చేసాడు.

4. 1952 డిసెంబర్ 19న నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని లోక్ సభలో ప్రకటించారు.

5. ఆ మేరకు నెహ్రూ గవర్నమెంట్ 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది.

6. ఆంధ్ర రాష్ట్రం ప్రారంభంలో 11 జిల్లాలు ఉండేవి.

7. ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలు.

8. ఆంధ్ర రాష్ట్ర హై కోర్టు గుంటూరు.

9. ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు.

10. ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ కమీషనర్ నీలం సంజీవరెడ్డి.

ఆంధ్రరాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి మరియు చివరి ముఖ్యమంత్రి బెజావడ గోపాల్‌రెడ్డి.

హైదరాబాద్ రాష్ట్ర మొదటి మరియు తుది ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావు.

పెద్ద మనుష్యుల ఒప్పందం పై సంతకం చేసి ఎ.పి. ఆవిర్భవానికి 1953 నవంబర్ 1న నాంది పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రారంభంలో జిల్లాలు 20, ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద జిల్లా అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ రెండవ అతిపెద్ద జిల్లా మహబూబ్‌నగర్. ఆంధ్రప్రదేశ్‌లో అతి చిన్న జిల్లా హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి.

ఇండియాలో మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

యస్.ఆర్.సి., State Reorganisation Commission, ఆంధ్ర భాషా ప్రాతిపదికన ఏర్పాటు చేయడంతో దేశంలోని ఇతర ప్రాంతాలు మీకు కూడా భాషా ప్రాతిపదికన స్టేట్స్ ఏర్పాటు చేయడంతో నెహ్రూ ప్రభుత్వం 1953లో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ S.R.C. ని ఏర్పాటు చేసింది. ఛైర్మెన్ ఫజల్ అలీ మెంబర్స్ H.N. ఖుర్జాన్ మరియు K.M. ఫణిక్కర్.

**సిఫార్సులు :**

1955 సెప్టెంబర్ S.R.C. తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తూ భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది. ఆయా మార్పులను పార్లమెంటు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాలని 1956 రూపొందించి 7వ రాజ్యాంగ సవరణ 1956 ద్వారా రాజ్యాంగంలో పొందు పరిచారు. ప్రారంభ రాజ్యాంగంలో ఫస్ట్ షెడ్యూల్ నందు 29 రాష్ట్రాలు A B C D వర్గీకరణ కింద ఉండేవి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద ఈ వర్గీకరణ రద్దు చేసి రాష్ట్రాలను తరగతి గాను, కేంద్ర పాలిత ప్రాంతాలలో మరొక తరగతి గాను వర్గీకరించారు.

1956 ఏర్పాటైన రాష్ట్రాలు 14, కేంద్ర పాలిత ప్రాంతాలు 6. ప్రస్తుతం ఇండియాలోని రాష్ట్రాలు 28, కేంద్ర పాలిత ప్రాంతాలు 7, మౌళిక రాజ్యాంగంలో పేర్కొనబడిన 29 రాష్ట్రాలు.

పార్ట్ -A రాష్ట్రాలు : Bihar, Bombay, Assam, Madhya Pradesh, Madras, Orissa, Punjab, United Pravince, West Bengal.

పార్ట్ -B రాష్ట్రాలు : Hyderabad, Jammu and Kashmir, Madhya Bharath, Patyala, Mysore, Rajasthan, Maharashtra, Travancore, Cochin, Vindya.

పార్ట్ -C రాష్ట్రాలు : Ajmir, Bhopal, Bilaspoor, Kochbihar, Katch, Kurg, Delhi, Himachal Pradesh, Manipur, Tripura.

పార్ట్ -D రాష్ట్రాలు : Andaman Nicobar

1956లో ఏర్పాటైన భాషా ప్రయుక్త రాష్ట్రాలు 14 అవి : ఆంధ్రప్రదేశ్, అస్సాం.

నోట్ : 2006లో దీనిని అస్సాం అని మార్చారు.

బీహార్, కేరళ, మధ్య ప్రదేశ్, మద్రాస్, ఒరిస్సా, మైసూర్, బొంబాయి, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్.

1956లో కేంద్ర పాలిత ప్రాంతాలు 6 అవి అండమాన్ నికోబార్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, లక్ష్యదీవ్, మనికై అమినీ దీవులు, మణిపూర్, త్రిపుర. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రాలు 1956 తరువాత గుజరాత్, నాగాలాండ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, మేఘాలయా, సిక్కిం, మిజోరామ్, అరుణాచల్ ప్రదేశ్, గోవా, చత్తీస్‌ఘడ్, ఉత్తరాంచల్.

2006లో దీనిని ఉత్తరాఖండ్‌గా మార్చారు. జార్ఖండ్.

ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతాలు 7 అవి : 1) చండీఘడ్ 2) ఢిల్లీ 3) పాండిచ్చేరి 4) డెడ్రా నగర్, 5) లక్ష దీవులు 6) అండమాన్ నికోబార్ దీవులు 7) డామన్ డయ్యూ

పై కేంద్ర పాలిత ప్రాంతాలలో ఢిల్లీ, పాండిచ్చేరిలకు రాష్ట్రాలకు విధాన సభలు ఉన్నాయి.

69వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రకారం ఢిల్లీని నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ ఆఫ్ ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంగా పేర్కొన్నారు.

నాల్గవ నిబంధన : రెండవ, మూడవ నిబంధనలకు సవరణ చేసినప్పుడు 1వ షెడ్యూలు, 4వ షెడ్యూలు కూడా మార్పు చేయాలి.

**పౌరసత్వం :** భారత రాజ్యాంగంలోని రెండవ భాగం 5 నుంచి 11 వరకు గల నిబంధన భారత పౌరచట్టం గురించి పేర్కొంటున్నారు. ఒక రాజ్యంలోని జవాభాను రెండు (2) రకాలుగా విభజించారు.

1) పౌరులు : వీరు రాజకీయ హక్కులను కలిగి ఉంటారు. అనగా ఎన్నికల్లో పోటీ చేసే అధికారం, ఎన్నికల్లో ఓటు రాజ్యాంగ ఉన్నత పదవులను స్వీకరించే అధికారం, ఎన్నికలు విమర్శించే అధికారం మొదలగునవి.

2) విదేశించుట : వీరికి రాజకీయ హక్కులు ఉండవు. భారత రాజ్యాంగం నారత పౌరులకు ఏక పౌరసత్వంను అందిస్తుంది. ద్వి పౌరసత్వంను అమెరికా, స్విట్జర్లాండ్ దేశాలు కలిగి ఉన్నాయి. పౌరసత్వం ఎలా పొందాలి. ఎలా రద్దు అవుతుంటే అనే విషయాలు గూర్చి రాజ్యాంగం పేర్కొనలేదు.

5వ ఆర్టికల్ :

1) రాజ్యాంగం ఆరంభంలోని పౌరసత్వం : 26 జనవరి 1950లో భారత భూభాగంలో స్థిర నివాసం ఉంటూ ఇక్కడ జన్మించిన వారు.

2) ఒక వ్యక్తి 26 జనవరి 1950 ముందు విదేవాల్లో జన్మించిన అతని తల్లి లేదా తండ్రి భారత పౌరసత్వం కలిగి ఉంటి అట్టి వారందరు.

3) 26 జనవరి 1950 లోపు భారత్‌లో 5 సంవత్సరాల స్థిరనివాసంలో ఉన్న ప్రతి ఒక్కరు భారతీయ పౌరసత్వం పొందుతారు.

6వ ఆర్టికల్ :

పాకిస్థాన్ నుంచి భారతదేశానికి వలన వచ్చిన వారి పౌరసత్వ హక్కులు.

7వ ఆర్టికల్ :

భారత్ నుండి పాక్ వలన వెళ్లి తిరిగి భారత్‌కు వచ్చి వలస వచ్చిన వారి పౌరసత్వం.

8వ ఆర్టికల్ :

విదేశాల్లో నివసించే భారతీయ సంతతి, వారి పౌరసత్వం హక్కులు.

9వ ఆర్టికల్ :

స్వచ్ఛందంగా విదేశి పౌరసత్వంను పొంది భారత పౌరసత్వంను వదులుకున్న వారి విధివిధానాలు.

10వ నిబంధన :

భారతీయుడు ఎప్పుడు భారతీయుడు అనగా భారతీయ పౌరసత్వం శాశ్వతాన్ని కలిగి ఉంటుంది.

11వ నిబంధన :

పౌరసత్వాన్ని సంబంధించిన ఏ చట్టానైన రూపొందించే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంటుంది.

పౌరసత్వం పొందే పద్ధతులు :

1955 భారత ప్రభుత్వ చట్టం కింద 5 రకాలుగా భారత పౌరసత్వం పొందవచ్చని పేర్కొంటుంది.

1) జన్మత 1950 జనవరి 26 తరువాత ప్రతి ఒక్కరు భారతీయతను పొందుతారు. విదేశీ రాయబార కార్యాలయ ఉద్యోగుల పిల్లలు, శత్రుదేశాల మరియు విదేశాల వారికి జన్మించిన పిల్లలు దీనికి మినహాయించుతారు.

**వారసత్వరీత్యా పౌరసత్వం :**

1950 జనవరి 26 తరువాత ఒక వ్యక్తి విదేశాలలో జన్మించినప్పటికి అతని తల్లి కాని, తండ్రి కాని భారతీయ పౌరసత్వం కలిగి ఉంటే అట్టి వారందరు భారతీయ పౌరులు అవుతారు.

ఉదా : శశిదరూర్ నమోదు ద్వారా పౌరసత్వం.

ఒక విదేశీ మహిళ భారతీయ పౌరున్ని వివాహం ద్వారా భారతదేశంలో 6 నెలలు స్థిర నివాసం ఉండి, ఆ పిమ్మట సంబంధిత అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా పౌరసత్వం పొందవచ్చును.

ఉదా : సోనియా గాంధీ

**సహజీకృత పౌరసత్వం :**

ఒక విదేశీ పౌరుడు భారతదేశం పట్ల మక్కువతో, ప్రేమాభిమానాలతో మన దేశ పౌరసత్వం పొందాలనుకున్నప్పుడు దేశంలో 5 సంవత్సరాలు స్థిర నివాసం ఉండాలి.

ఉదా : మధర్ థెరిస్సా

ఒక భూభాగం దేశంలో కలిసిపోవడం ద్వారా పౌరసత్వం, ఒక ప్రాంతం ఒక దేశం భారతదేశంలో శాశ్వతంగా కలిసిపోతే ఆ ప్రాంత ప్రజలందరికి భారత పౌరసత్వంను అందిస్తారు. ఉదా : పురంచ్చేరి, గోవా, సిక్కిం. భారత్‌లో కలిసిపోయినప్పుడు ఆ ప్రాంత ప్రజలు భారత పౌరసత్వంను పొందారు.

**1986 భారత పౌరసత్వ సవరణ చట్టం :**

1. నమోదు ద్వారా భారతదేశం పౌరసత్వం పొందగోరు వ్యక్తి ఇంతకు పూర్వం 6 నెలలకు పూర్వం ఈ చట్టం అనుసరించి 5 సంవత్సరాలు స్థిర నివాసం ఉండాలి.
2. సహజీకృతం ద్వారా భారతదేశం పౌరసత్వం పొందాలనుకునేవారు ఇంతకుపూర్వం 5 సంవత్సరాలు బదులు 10 సంవత్సరాలు స్థిర నివాసం ఉండాలి. 2004 భారత పౌరసత్వం చట్టం మరియు ద్వంద్వ పౌరసత్వం.

   విదేశాలలో నివసించే ప్రవాస భారతీయులకు పౌరసత్వంను అందించడానికి ఈ చట్టాన్ని ఉద్దేశించారు. 2004లో 16 దేశాలలో నివసించే ప్రవాస భారతీయులు ఈ చట్టం అనుసరించి భారతదేశం ద్వంద్వ పౌరసత్వం పొందవచ్చు.

   2006 జనవరి 9న ప్రవాస భారతీ దివస్ సందర్భంగా ప్రపంచ దేశాలలో నివసించే ప్రతి ప్రవాస భారతీయుడిని ద్వంద్వ పౌరసత్వంను పొందే వీలు కల్పించాలి.

**మినహాయింపులు :**

పాక్, బంగ్లాదేశ్ ఈ రెండు దేశాలలో మినహాయింపు.

ప్రయోజనాలు : భారతదేశంలో ఆస్తులు సంపాదించవచ్చు, పెట్టుబడులు పెట్టవచ్చు. విద్యా, సాంస్కృతిక, ఆర్థిక వ్యవహారాలలో భారతీయులతో సమాన అవకాశాలు. భారతీయ పాస్‌పోర్టులను అందజేస్తారు.

పరిమితులు : ప్రవాస భారతీయులకు రాజకీయ హక్కులు ఉండవు.

**భారత పౌరసత్వం రద్దు అయ్యే పద్ధతులు :**

నోట్ : 1950 భారత పౌరసత్వం చట్టం ప్రకారం క్రింది 3 పద్ధతుల ద్వారా భారత పౌరసత్వం రద్దు చేయవచ్చు.

రెన్యున్సియేచన్, పరిత్యాగం : ఒక భారతీయ పౌరుడు విదేశీ పౌరసత్వం పొందాలనుకున్నప్పుడు స్వతహాగ భారతీయ పౌరసత్వాన్ని త్యజించవచ్చు. దీనిని పరిత్యాగం అంటారు.

2) టర్మినేషన్ - అంతమవుట : ఒక భారతీయ పౌరుడు భారతీయ పౌరసత్వాన్ని త్యజించకుండా విదేశీ పౌరసత్వం పొందినపుడు అతని భారతీయ పౌరసత్వం భారత ప్రభుత్వం రద్దు చేయుటను టర్మినేషన్ అంటారు.

3) అనివార్య తొలగింపు : సహజీకృతం ద్వారా భారత పౌరసత్వం పొందిన ఒక విదేశీయుడు అక్రమంగా కాని, మోసపూరితంగా కాని పౌరసత్వం సంపాదించిన లేదా భారత రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, భారతీయ సంస్కృతిని విమర్శించినా, అగౌరవ పరచినా, అమర్యాదగా వ్యవహరించినా అతని పౌరసత్వంను రద్దు చేయడాన్ని అనివార్య తొలగింపు అంటారు.

4) భారత పౌరసత్వం జమ్మూ కాశ్మీర్‌కు గల మినహాయింపు :

370 నిబంధన ప్రకారం జమ్మూ కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉన్నందున రాష్ట్రయేతరులు ఎవరు జమ్మూ కాశ్మీర్‌లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకోరాదు. ఆ రాష్ట్రా పౌరసత్వాన్ని చట్టాన్ని రూపొందించే అధికారం ఆ రాష్ట్ర శాసన నిర్మాణంనకే కలదు. అనగా భారతీయ పార్లమెంటుకు అధికారం లేదు. దీనిని జమ్మూ కాశ్మీర్ ద్వంద్వ పౌరసత్వం కలిగి వుందని పేర్కొనవచ్చు.

**భారత పౌరసత్వం - ప్రయోజనాలు :**

భారత పౌరుడు ఇండియాలో రాజ్యాంగ ఉన్నత పదవులు స్వీకరించవచ్చు. ఎన్నికలలో పోటీ చేసే అధికారం కలిగి వుండుట. ప్రాథమిక హక్కులు కేవలం భారత పౌరునికి మాత్రమే వర్తిస్తాయి.

రాజ్యాంగ విహంగ వీక్షణం :

I Part : భూభాగ పరిధి 1 నుండి 4వ ఆర్టికల్

II Part : పౌరసత్వం 5 నుంచి 11వ ఆర్టికల్

ప్రాథమిక హక్కులు 12 నుండి 35వ ఆర్టికల్

III Part : డి.పి.ఎస్.పి. నిర్దేశిక నియమాలు 36 నుంచి 51వ ఆర్టికల్

IV Part : ప్రాథమిక విధులు, 51(ఎ) ఆర్టికల్

V Part : కేంద్ర ప్రభుత్వం 52 నుండి 151 ఆర్టికల్

**కేంద్ర కార్యనిర్వాహక శాఖ :**

1. 52 నుండి 78వ ఆర్టికల్ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, మంత్రిమండలి, అటర్నీ జనరల్

**కేంద్ర శాసన నిర్మాణ శాఖ :**

79 నుండి 122 పార్లమెంట్

**రాష్ట్రపతి శాసనాధికారాలు :**

123వ ఆర్టికల్ ఆర్డినెన్స్ అధికారాలు

**న్యాయశాఖ :**

సుప్రీం కోర్టు 124 నుండి 147వ ఆర్టికల్

E.A.G. (Controller Aditor General)

148 నుండి 151వ ఆర్టికల్

**రాష్ట్ర ప్రభుత్వ నిర్వచనం :**

నిర్వచనం : 152వ ఆర్టికల్

రాష్ట్ర కార్యనిర్వాహణ శాక : 153 నుండి 167వ ఆర్టికల్ గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రిమండలి, అడ్వకేట్ జనరల్.

రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ : 168 నుండి 212వ ఆర్టికల్ విధాన సభ, విధాన పరిషత్.

గవర్నర్ శాసన నిర్మాణ అధికారాలు : 214 నుండి 232వ ఆర్టికల్

దిగువ కోర్టులు : 233 నుండి 237వ ఆర్టికల్

7. బి. రాష్ట్రాల గురించి పేర్కొనేది : 238 ఆర్టికల్

   నోట్ : దీనిని తొలగించారు.

8. కేంద్ర పాలిత ప్రాంతాలు : 239 నుంచి 242 ఆర్టికల్

9. పంచాయితి రాజ్ వ్యవస్థ : 243, 243 (ఎ) నుంచి 243 (O), 16 ఆర్టికల్ వరకు.

9 ఎ) పార్ట్ పట్టణ ప్రభుత్వాల గురించి : 243 (P) నుంచి 243 (ZG) వరకు.

10. షెడ్యూల్డు కులాలు, జాతులు, ప్రాంతాల పరిశీలన వివరాలు : 244, 244 (ఎ) ఆర్టికల్.

11. కేంద్ర రాష్ట్ర సంబంధాలు : 245 నుంచి 263 ఆర్టికల్.

1. కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలు : 245 నుండి 255 ఆర్టికల్.

2. పరిపాలక సంబంధాలు : 256 నుండి 263 ఆర్టికల్ వరకు

12. కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలు : 264 నుండి 300 (ఎ) ఆర్టికల్ వరకు

1) ఆర్థికం : 264 నుండి 291 ఆర్టికల్

2) అప్పులు : 292, 293 ఆర్టికల్

3) ఆస్తి, హక్కులు, అవసరాలు, వివాదాలు : 294 నుండి 300 ఆర్టికల్

4) ఆస్తి హక్కు : 300 (ఎ) ఆర్టికల్

13. వ్యాపారం, వాణిజ్యం, అంతరాష్ట్ర వ్యాపార, వాణిజ్యాలు : 301 నుండి 307 ఆర్టికల్

14. కేంద్ర రాష్ట్ర సర్వీసులు : 308 నుండి 323 ఆర్టికల్

   1) అఖిల భారత సర్వీసులు : 308 నుండి 314 ఆర్టికల్

2) యు.పి.యస్.సి., స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ : 315 నుంచి 323 ఆర్టికల్

15. ఎ) ట్రిబ్యూనల్స్ : 323 (ఎ), 323 (బి)

16. యస్.సి., యస్.టి. ఆంగ్లో ఇండియన్స్ : 330 నుండి 342 ఆర్టికల్

ప్రత్యేక సదుపాయాలు :

17. అధికార భాష : 343 నుండి 351 ఆర్టికల్

18. రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి, అధికారాలు : 352 నుండి 360 ఆర్టికల్.

19. నానావిధ అంశాలు, ఇరతములు : 361 నుండి 367 ఆర్టికల్

20. రాజ్యాంగ సవరణ పద్ధతి : 368

21. తాత్కాలిక పరివర్తణ ఆక్రమణ ప్రత్యేక నిబంధనలు : 369 నుండి 392 ఆర్టికల్.

22. నామధ్యేయము రాజ్యాంగం అములోకి వచ్చుట, హిందీ అనువాదం, తొలగించబడిన శాసనాలు : 393 నుండి 395 ఆర్టికల్ వరకు

మొత్తం 22-1 = 21 కలిసినవి 4(ఎ), 9(ఎ), 14(ఎ), 3+21 = 24

# 3. ప్రాథమిక హక్కులు
## (Fundamental Rights)

రాజ్యాంగంలోని మూడవ భాగం 12 నుండి 35 వరకు గల నిబంధనలు ప్రాథమిక హక్కుల గురించి పేర్కొంటున్నాయి. ఒక మానవుడు సంపూర్ణంగా, సమగ్రంగా అభివృద్ధి చెందేందుకు కావల్సిన కనీస హక్కులను ప్రాథమిక హక్కులని పేర్కొంటారు. హెచ్.జె. లాస్కి అభిప్రాయంలో ఒక రాజ్యాగం యొక్క లక్ష్యం కాని లేదా స్వభావం కాని ప్రజలకు అందించే హక్కులను బట్టి తెలుస్తుందని పేర్కొన్నారు.

నోట్ : అనగా ప్రజాస్వామ్య రాజ్యాలు మాత్రమే హక్కులను అందిస్తాయి.

సామ్యవాద రాజ్యాలు, కమ్యూనిస్టు దేశాలు, నియంతృత్వ రాజ్యాలు, బాధ్యతలను లేదా నిధులను అందిస్తాయి. రాజ్యాంగ నిర్మాతలు, ప్రాథమిక హక్కులను రూపొందించడంలో యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగంలోని బిల్స్ ఆఫ్ రైట్స్, బ్రిటిష్ రాజ్యాంగంలోని Magnakarta UNO లోని మానవ హక్కుల ప్రకటన ఆధారంగా ప్రేరణ పొంది వీటిలో రాజ్యాంగంలో పొందుపరిచారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పతంగతి శాస్త్రి ప్రాథమిక హక్కుల ప్రాముఖ్యతను క్రింది విధంగా పేర్కొన్నారు.

సర్వోన్నతమైనది అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర రాష్ట్ర శాసన సభల మెజారిటీ నియంతృత్వాన్ని అరికట్టి వ్యక్తుల హక్కులకు రక్షణ కల్పిస్తాయి. క్లుప్తంగా చెప్పాలంటే ఇవి ప్రజాస్వామ్యానికి రక్షణ కవచాల్లాంటివి అని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు జాతీయోద్యమానికి కాలంలో వాటి గూర్చి పోరాటం : 1895లో బాల గంగాధర్ తిలక్ 'స్వరాజ్' అను బిల్లునదీ ప్రతిపాదించి వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వాతంత్ర్యం వారి ఇల్లకు కాని, ఆస్తులకు కాని రక్షణ కావాలని డిమాండ్ చేశారు. 1925లో అనిబిసెంట్ కామన్ వెల్త్ ఆఫ్ ఇండియా అనే బిల్లును ప్రతిపాదించారు. 1921 దాటి ఐరిష్ రిపబ్లికన్‌కు ఇచ్చిన హక్కులనే భారత్‌కు ఇవ్వాలని ప్రతిపాదించింది. 1927లో మద్రాస్ జాతీయ కాగ్రెస్ మహాసభల తీర్మాణం, భవిష్యత్ రాజ్యాంగానికి ప్రాథమిక హక్కులు కావాలని ప్రకటించింది. 1928లో మోతీలాల్ నెహ్రూ నివేదిక భారతదేశంలో వివిధ కులాలు, మతాలు, జాతులు, విభిన్న ప్రాంతాలు శాంతియుత సహజీవనం చేయాలనగా భారతీయులకు ప్రాథమిక హక్కులు ఇవ్వాల్సిన ఆవశ్యకతను పేర్కొంది. 1931లో కరాచి కాంగ్రెస్ మహాసభల తీర్మాణం భారతీయులకు ప్రాథమిక హక్కులు ఇవ్వాలని తొలిసారి డిమాండ్ చేసింది. 1931లో మహాత్మగాంధి రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలోను లండన్ వెళ్లినప్పుడు ప్రాథమిక హక్కులను డిమాండ్ చేశారు. 1935లో భారత ప్రభుత్వం చట్టం నందు భారతీయులకు కొన్ని ప్రాథమిక హక్కులను అందిస్తుండగా లార్డ్ రీడింగ్ మరియు సర్ జాన్ సైమన్‌లు అడ్డుకున్నారు. 1944-45 మధ్య కాలంలో ప్రాథమిక హక్కులను పరిశీలించేందుకు సర్ Tej Bahadhur Sapru అధ్యక్షతన ఒక సమన్వయ సంఘం ఏర్పడినది. ప్రాథమిక హక్కులు.

**ప్రాథమిక హక్కులు - రాజ్యాంగ రచన :**

24-1-1947న ప్రాథమిక హక్కులను పరిశీలించేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన 54 సభ్యులతో ప్రాథమిక హక్కుల సలహా సంఘం ఏర్పాటైంది. ఈ ప్రాథమిక హక్కుల సంఘం 12-02-1947న ఐదు ఉపసంఘాలుగా విభజించబడింది. అందులో ఒకటి ప్రాథమిక హక్కుల ఉపసంఘం జె.బి. కృపలాని అధ్యక్షతన 9 మంది సభ్యులతో ప్రాథమిక హక్కుల సంఘాన్ని రూపొందించేందుకు ఏర్పాటైంది. బి.ఎన్. రావు రాసిన చిత్తు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసిన ప్రాథమిక హక్కుల ఉపసంఘం దానిని 16-4-1947న ప్రాథమిక హక్కుల సలహా సంఘానికి అప్పజెప్పింది. ప్రాథమిక హక్కుల ఉపసంఘం నివేదికలోని ముఖ్యాంశాలు.

హక్కులు రెండు రకాలు అవి : ఎ) న్యాయరక్షణకు అవసరమైనవి, చట్ట సంరక్షణ వీలున్నవి, న్యాయస్థానాల ద్వారా అమలు పరచడానికి వీలున్నవి. అవి : ప్రాథమిక హక్కులు.

బి ) న్యాయ రక్షణకు ఆవశ్యకము కానివి, చట్ట సంరక్షణకు వీలు కానివి, కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేనివి. వీటిని నిర్దేశిత నియమాలు అంటారు.

ప్రాథమిక హక్కులలో కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తాయి. ఉదా : 15,16,19,29,30 నిబంధనలు మరికొన్ని భారతీయ పౌరులతో పాటు విదేశీయులకు కూడా వర్తిస్తాయి. అందరికి సమానంగా వర్తిస్తాయి. ఉదా : 14,20,21,23,25,27,28 నిబంధనలు.

ఈ ప్రాథమిక హక్కులు భారత సమాఖ్య వ్యవస్థలో కేంద్రంలోనే కాకుండా రాష్ట్రాలలో కూడా అందరికి సమానంగా వర్తిస్తాయి.

రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొనబడిన నాలుగు ఆదర్శాలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటివి. విస్తృతమైన వివరణ అందించేందుకు ప్రాథమిక హక్కులను పేర్కొన్నారు. పార్లమెంటు రూపొందించే ఇతర సాధారణ చట్టాలకంటే ప్రాథమిక హక్కులు సర్వోన్నతమైనవి. ప్రాథమిక హక్కులు 28 నిబంధనమైనవి. కావున అనగా నిరాక్షేపమైనవి లేదా అపరితనమైనవి కావు. అనగా ప్రతి ప్రాథమిక హక్కులు ప్రభుత్వాలు హేతుబద్ధమైన ఆంక్షలు విధించే అధికారం కలిగి ఉంటాయి. అయితే ఆ హేతుబద్ధతను నిర్ధారించే అధికారం న్యాయ స్థానాలకు ఉంటుంది.

ప్రాథమిక హక్కులలో సాంప్రదాయమైనవి కావు. ఉదా : సమానత్వపు హక్కు, స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు. మరికొన్ని ప్రాథమిక హక్కులు ఆధునికతమైనవి కావు. ఉదా : పీడనాన్ని నిరోధించే హక్కు. మత స్వేచ్ఛ హక్కు, విద్యా సాంస్కృతిక హక్కు.

ప్రాథమిక హక్కులు కొన్ని బాలబాలికలకు కేటాయించారు.

ఉదా : 21, 21(ఎ) 23,24 నిబంధనలు

మరికొన్ని అల్ప సంఖ్య వర్గాలకు కేటాయించారు.

ఉదా : మత స్వేచ్ఛ హక్కు 25 నుండి 28 నిబంధనల వరకు

విద్యా సాంస్కృతిక హక్కు 29 మరియు 30 నిబంధనలు

ప్రాథమిక హక్కులను జాతీయ అత్యవసర కాలంలో రాష్ట్రపతిని తాత్కాలికంగా నిలుపుదల చేయవచ్చు. కొన్ని సర్వీసులను అత్యవసర ప్రభుత్వ సర్వీసులను భావించి వారికి కూడా ప్రాథమిక హక్కులను పరిమితం చేయవచ్చు. ఉదా : వైద్య, ఆరోగ్య సర్వీసులు, RTC, Railway, తంతి తపాలా మొదలగునవి.

ప్రాథమిక హక్కులను సాయుధ దళాల వారికి వర్తించకుండా పరిమితులను విధించవచ్చు.

నోట్ : రాజ్యాంగం ప్రారంభంలో ప్రాథమిక హక్కులు 7 వర్గాలుగా ఉండగా ప్రస్తుతం క్రింద 6 వర్గాలు కలవు.

1) సమానత్వపు హక్కు : 14 నుండి 18 నిబంధనలు, స్వేచ్ఛ హక్కు : 19 నుండి 22, పీడనాన్ని నిరోధించే హక్కు : 23 నుండి 24, మత స్వేచ్ఛ హక్కు : 25 నుండి 28 నిబంధన, విద్యా సాంస్కృతిక హక్కు : 29 నుండి 30 నిబంధనలు. రాజ్యాంగ పరిరక్షణ హక్కు 32వ నిబంధన.

నోట్ : 31వ నిబంధన ఆస్తి హక్కు గూర్చి పేర్కొనేది. అయితే జనతా ప్రభుత్వం అనగా మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978 ప్రకారం ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించి ప్రస్తుతం 12వ భాగంలో 4వ అధ్యాయం నందు 300 (ఎ) చట్టబద్ధమైన, న్యాయబద్ధమైన లేదా శాసన బద్ధమైన లేదా సాధారణ హక్కుగా పేర్కొంటున్నారు.

12వ నిబంధన : రాజ్యాంగం గురించి నిర్వచిస్తుంది. మరియు ప్రాథమిక హక్కుల నిర్వచనం గురించి పేర్కొంటుంది.

నోట్ : రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను రాజ్యానికి సమర్పించింది.

13వ నిబంధన : ప్రాథమిక హక్కుకు సరిపడని లేదా వ్యతిరేకమైన చట్టాలు చెల్లనేరవు, అనగా న్యాయ స్థానాలకు, న్యాయ సమీక్ష కలదని ఈ నిబంధన పేర్కొనును.

14వ నిబంధన : 14 (ఎ) చట్టం దృష్టిలో అందరూ సమానులే. ఈ భావనను బ్రిటిష్ మరియు ఐరిష్ రాజ్యాంగాల నుండి గ్రహించడం జరిగింది. బ్రిటిష్ రాజ్యాంగంలో ఎ.బి. డైసీ పేర్కొన్న సమన్యాయాన్ని ఇది పోలి ఉంది. ఎ.బి. డైసీ ప్రకారం చట్టం దృష్టిలో రాజు లేదా పేద ఎవరు తప్పు చేసినా శిక్ష సమానమే. ఈ నిబంధనను అనుసరించి భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుని వరకు ఒకే విధంగా శిక్షించబడతారు.

హేతుబద్ధమైన మినహాయింపులు :

361వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్‌లు, విదేశీ రాయబారులు, సుప్రీం కోర్టు, హై కోర్టు న్యాయమూర్తులు, చట్టం దృష్టిలో సమానులు కారు. అనగా తమ పదవి, విధి నిర్వహణలో నిర్వర్తించిన విధులకు గాను న్యాయస్థానాలకు జవాబుదారీ కాదు. వీరిని అరెస్టు చేయకూడదు. వీరిపై క్రిమినల్ కేసులు

పెట్టకూడదు. ఒకవేళ సివిల్ ద్వారా వేయాలన్న 2 నెలల మునుపు సూచన చేయాలి.

14 (బి) నిబంధన : చట్టము మూలంగా సమాన రక్షణ. ఈ భావనను అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించారు. దీని ప్రకారం సమాన పరిస్థితులలో మాత్రమే సమాన రక్షణ కల్పిస్తుంది. ఉదా : ఒక రకమైన పరిస్థితులలో ఒక రకమైన పన్నుల విధానం ఉంటుంది తప్ప ఒక్కరికి ఒక్క ఒక్క పన్నుల విధానం ఉండదు.

హేతుబద్ధమైన మినహాయింపులు : రాజ్యాంగం వ్యవసాయాన్ని ప్రత్యేక తరగతిగా గుర్తించి ఆస్తి పన్నును మినహాయించారు.

15వ ఆర్టికల్, 5 విచక్షణాలను నిషేదించడం. రాజ్యాంగంలోని ఈ నిబంధనను అనుసరింలీ భారత పౌరుల మధ్య 5 రకాల విచక్షణాలను అనగా కుల, మత, జాతి, స్త్రీ, పురుష జన్మలను నిషేదిస్తుంది. ఈ నిబంధనను అనుసరించి ప్రభుత్వం మతపరమైన విచక్షణ పాటించకూడదు.

ఉదా : హిందూ వివాహ చట్టం ప్రకారం బహు భార్యతత్వం నిషేధం. అదే ముస్లిం వివాహ చట్ట ప్రకారం బహుభార్యతత్వం చెల్లుతుది.

ఈ నిబంధనను అనుసరించి హోటల్స్, షాప్స్, చెరువులు, బావులు, రైళ్లు, రోడ్లు దేవాలయాలలో 5 రకాల విచక్షణాలను పాటించరాదు.

హేతుబద్ధమైన మినహాయింపులు : స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రభుత్వం కొన్ని ఉద్యోగాలకు మహిళలకు మాత్రమే కేటాయించవచ్చు. మరికొన్నింటిలో నిషేదించవచ్చు.

ఉదా : నర్సులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు మొదలగునవి.

ఉద్యోగాలలో మహిళలకే అధిక అవకాశం కల్పి,చింది. కఠిన శ్రమతో కూడుకున్న కర్మాగారాలు, గనులు, మిల్టరి వంటి ఉద్యోగాలలో పూర్తిగా నిషేదించవచ్చు. సామాజికంగా విద్యా విషయంగా వెనుకబడిన తరగతులలో సహా యస్.సి., యస్.టి. వర్గాల వారి అభివృద్ధి నిమిత్తం వారికి రిజర్వేషన్‌లు కేటాయించవచ్చు.

నోట్ : బాలాజిడ్ మైసూర్ చట్టం 1943 కేసులో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రిజర్వేషనులు 50% శాతానికి మించకూడదు. అయితే కర్ణాటకలో 68% తమిళనాడులో 69% రిజర్వేషన్ కల్పించిన ఆ అంశాలను 9వ షెడ్యూల్‌లలో పొందుపర్చారు. న్యాయ సమీక్ష అధికారం వర్తించింది.

16వ నిబంధన : ప్రభుత్వ ఉద్యోగాలలో అందరికి సమాన అవకాశం. ఈ నిబంధనను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగాలలో 7 విచక్షణాలను నిషేదించడం జరిగింది. అవి కుల, మత, జాతి, స్త్రీ, పురుష, జన్మ, వంశం, నివాసం. దీని ప్రకారం ఇతర విచక్షణాలను పాటించవచ్చు.

ఉదా : విద్యార్హత, వయస్సు, శారీరక దాంపత్యం, లిఖిత, మోకిత పరీక్షలు మొదలగునవి.

హేతుబద్ధమైన పరిమితులు :

ఈ నిబంధనను అనుసరించి ప్రభుత్వం కొన్ని కులాలు, మతాలు, స్త్రీ పురుషులను ప్రాతిపదిక చేసుకొని ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చు.

ఉదా : 1. యస్.సి., యస్.టి., బి.సి. వర్గాల వారికి కేటాయించిన రిజర్వేషన్లు.

2. హిందూ ధర్మాదాయ సంస్థలలో కేవలం హిందూ మతస్థులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు.

3. మహిళలకు సాధికారత కోసం మహిళకు ప్రభుత్వ ఉద్యోగాలలో 33.3% ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తారు.

17వ నిబంధన: అస్పృశ్యత నిషేధం, మహాత్మగాంధి రాజ్యాంగ పరిషత్ సభ్యుడు కానప్పటికి ఆయన ప్రభావం రాజ్యాంగ పరిషత్ సభ్యుల పైన కలదు అనడానికి ఈ నిబంధన ఒక ఉదాహరణ. దేశంలో ఉండే సాంఘీక దురాచారాలైన అస్పృశ్యత నిషేదించడానికి భారత ప్రభుత్వం 1955 సంవత్సరములో అస్పృశ్యత నిషేద చట్టాన్ని రూపొందించింది. మద్రాసు హై కోర్టు అస్పృశ్యత అనే పదాన్ని ముక్కుసూటిగా ఉపయోగించి సై హిందూజ సమాజ నేపధ్యంలో వారి మనోభావాలు దెబ్బతింటాయనే విషయంలో దీనిని మార్చమని పేర్కొన్నది.

నోట్ : రాజ్యాంగంలో అస్పృశ్యత అనే పదాన్ని నిర్వచించలేదు. 1955 అస్పృశ్యత నిషేద చట్టానికి 1976లో పేరు మార్చారు. దీనిని ప్రస్తుతం ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ లేదా మానవ హక్కుల పరిరక్షణ చట్టంగా పేర్కొంటున్నారు. పై చట్టాన్ని ఉల్లంఘించిన ఏ వ్యక్తికైన 6 నెలల నుంచి 2 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధిస్తారు.

18వ నిబంధన : కీర్తి చిహ్నాలను నిషేధించడం, బ్రిటిష్ వారు భారతదేశంలోని సమాజాన్ని విభజించాలనే ఉద్దేశ్యంతో కొన్ని కులీన వర్గాలకు రావ్ బహదూర్, రాజా బహదూర్, జింగ్ బహదూర్, మహారాజా అనే గౌరవ బిరుదులిచ్చి సత్కరించారు. భారత రాజ్యాంగం ఈ నిబంధనను అనుసరించి గౌరవ బిరుదలను నిషేదిస్తుంది. 1954 నుండి సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం, పద్మ విభూషణ, పద్మ భూష, పద్మశ్రీ పై బిరుదలను ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని మధ్య ప్రదేశ్ హై కోర్టు పేర్కొనడం వలన 1977లో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం బిరుదులను రద్దు చేసింది. 1980లో తిరిగి అధికారంలోకి వచ్చిన ఇందిరా ప్రభుత్వం వీటిని పునరుద్ధరింరించి. దేశంలో భారతీయ పౌరులు దేశీయంగా కాని విదేశీయంగా కాని రాష్ట్రపతి లేకుండా ఎటువంటి కీర్తి చిహ్నాలను పొందరాదు.

హేతుబద్ధమైన పరిమితులు : విద్యా విషయముగా పి.హెచ్.డి. చేసినందుకు డాక్టర్, ప్రొఫెసర్ లాంటి బిరుదులను ఇవ్వవచ్చును. సైనిక పరంగా విశిష్ట సేవలు అందించినందుకు కీర్తి చక్ర, సౌర్య చక్ర, అశోక చక్ర, మహావీరచక్ర, పరమవీరచక్ర లాంటి బిరుదులను ఇవ్వవచ్చును.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యపు హక్కు :

నోట్ : ప్రాథమిక హక్కులకు దీనిని ఆత్మ లేదా ప్రాణం లాంటిదని పేర్కొంటారు.

19వ నిబంధన : ఆరు స్వాతంత్ర్యాలను గురించి పేర్కొంటుంది.

19 1 (ఎ) : వాక్ స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్య ప్రకటన స్వాతంత్ర్యం : ఈ నిబంధన ప్రకారం భారతీయ పౌరులు, వాక్ స్వాతంత్ర్యాన్ని, భావ ప్రకటన స్వాతంత్ర్యాన్ని ఈ విధంగా కలిగి ఉన్నారు. ఉదా : రచనలు,

కథలు, కార్టూన్లు, సినిమాలు, రేడియో, టి.వి. ఇంటర్‌నెట్, సభలు, సమావేశాలు, చర్చలు మొదలగునవి.

నోట్ : పత్రికా స్వాతంత్ర్యం గురించి ఈ నిబంధనే పేర్కొంటుంది.

హేతుబద్ధమైన పరిమితులు : దేశ సార్వభౌమాధికారం, సమగ్రత, శాంతి భత్రదల దృష్ట్యా ఈ నిబంధనలకు పరిమితులు విధించవచ్చు. ఉదా : సాల్మాన్ రశ్దీ క్యాటనిక్ సర్వీస్ అనే పుస్తకాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది.

19. 1 (బి) : సమావేశానికి ఏర్పాటు చేసుకోవడానికి గల స్వేచ్ఛ : దీని ప్రకారం భారతీయ పౌరులు, ఆయుధాలు ధరించకుండా శాంతియుతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు.

పరిమితులు : సిక్కులు, క్రుపానం అనే చిన్న కత్తిని ధరించి సమావేశాలకు హాజరు కావచ్చు.

19. 1 (సి) : సంఘాలను ఏర్పాటు చేసుకునే స్వాతంత్ర్యం : ఈ నిబంధ ప్రకారం రాజకీయ పార్టీ, విద్యార్థులు, టీచర్స్, కర్షకులు, కార్మికులు మొదలగువారు వారి ప్రయోజనాల రీత్యా సంఘాలని ఏర్పాటు చేసుకోవచ్చు.

ఆంక్షలు : దేశ సార్వభౌమాదికారం, సమగ్రత, శాంతి భద్రతలు మొదలైన నైతిక విలువల దృష్ట్యా క్రింది సంఘాలను ఏర్పాటు చేసుకోరాదు.

ఉదా : మిలిటరీ వారు, దొంగలు, వ్యభిచారులు, త్రాగుబోతులు.

19. 1 (డి) : సంచార స్వేచ్ఛ : ప్రతి భారతీయ పౌరుడు భారతంలో ఏ ప్రాంతంలో నైనా సంచరించడానికి లేదా యాత్రలు చేయడానికి అధికారం కలదు.

ఆంక్షలు : ప్రజారోగ్యము రీత్యా అంటురోగులు, పిచ్చివారు సమాజంలో సంచరించరాదు.

19.1 (ఇ) : స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే స్వాతంత్ర్యం : ప్రతి భారతీయ పౌరుడు ఏ ప్రాంతాలనైనా స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవచ్చు.

ఆంక్షలు : 1970 నిబంధనలు ప్రకారం రాష్ట్ర ఇతరులు Jammu Kashmir లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు.

19.1 (జి) ఇష్టమైన వృత్తి, వ్యాపారం, వాణిజ్యం చేపట్టే స్వాతంత్ర్యం :

ఆంక్షలు : ప్రభుత్వం నిషేదించిన వృత్తులను వ్యాపార వాణిజ్యాలను ప్రజలు చేపట్టరాదు.

ఉదా : దొంగతనం, వ్యభిచారం, ఆయుదాల తయారీ మరియు అమ్మడం.

నోట్ : 19.1 (ఎఫ్) ఆస్థిని సంపాదించడానికి, ఖర్చు పెట్టడానికి, అన్యాక్రాంతం చేయడానికి గల స్వేఛ్ఛ గురించి పేర్కొనేది. అయితే 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978వ ద్వారా దీనిని స్వేచ్ఛా హక్కు నుంచి తొలగించారు.

జాతీయ అత్యవసర పరిస్థితి లేదా బాహ్య అత్యవసర పరిస్థితి : ఇది వివరించినప్పుడు 19వ నిబంధన తక్షణమే రద్దు చేయబడును.

20వ నిబంధన : నేరం, శిక్ష నుండి రక్షణ పొందే హక్కు :

1. చట్టం రీత్యా నేరం చేయని వ్యక్తి శిక్షార్హుడు కాదు.
2. అమలులో ఉన్న చట్టం ప్రకారమే శిక్ష విధించాలి.

3. ఒక నేరానికి రెండు శిక్షలు విధించరాదు.

4. నేనం రుజువు కానిదే శిక్ష విధించరాదు.

5. నిందితుడు తనకు తాను వ్యతిరేకంగా సాక్షం చెప్పడానికి నిర్బంధించరాదు.

నోట్ : రాష్ట్రపతి 352 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ఈ నిబంధనను తాత్కాలికంగా రద్దు చేయలేరు.

21వ నిబంధన : వ్యక్తి ప్రాణానికి స్వేచ్ఛకు గల రక్షణ హక్కు లేదా జీవించే హక్కు : ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వ, ప్రజలు కాని చట్ట నిర్ధారించిన పద్ధతి మినహా మరో పద్ధతిలో ఒక వ్యక్తి, ప్రాణానికి, స్వేచ్ఛకు ఎటువంటి హాని కల్పించరాదు.

నోట్ : రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ఈ నిబంధన తాత్కాలికంగా కూడా చేయలేరు.

21 (ఎ) నిబంధన : 6 నుంచి 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు ఉచిత నిర్బంధన ప్రాథమిక విద్యను అందించడం ప్రాథమిక బాధ్యత : ఈ నిబంధన ఇంతకు పూర్వం నిర్దేషిత నియమాలలో 45 నిబంధన పేర్కొనేది. అయితే 86వ సవరణ చట్టం 2002 ప్రకారం దీనిని ప్రాథమిక హక్కుగా గుర్తించారు.

22వ నిబంధన : నిగ్రహణ, నిర్బంధం నుంచి రక్షణ పొందే హక్కు.

ఈ నిబంధన క్రింది 3 రక్షణలను కల్పిస్తుంది.

1. అరెస్టు కాబడిన వ్యక్తికి కారణం తెలియజేయాలి.

2. అరెస్టు కాబడిన వ్యక్తికి తనకు ఇష్టమైన న్యాయవాది ద్వారా న్యాయరక్షణ పొందే వీలును కల్పించాలి.

3. అరెస్టు చేయబడిన 24 గంటల లోపు దగ్గర ఉన్న మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచాలి.

నోట్ : శత్రు దేశాల వారికి, తీవ్రవాదులకు ఇవి వర్తించవు.

23వ నిబంధన : స్త్రీలు, బాలికల అమ్మకం నిర్బంధంగా అవమానకర పనులని ప్రోత్సాహించుట, వెట్టిచాకిరి, వ్యభిచారం, జోగిని లేదా దేవదాసి లేదా మాతాంగి లాంటి పద్ధతులు నిషేదం. పై రుగ్మతలను రూపుమాపడానికి భారతదేశ ప్రభుత్వం 1955లో స్త్రీలు, బాలికల అవినీతి వ్యాపార నిరోధచ చట్టం పిటా అనగా Prevention of Immoral Traffic Act. రూపొందించింది.

పరిమితులు : ప్రభుత్వం కొన్ని వర్గాల ప్రజల నుండి ప్రజా సంక్షేమం కోసం వెట్టిచాకిరి గ్రహించవచ్చు.

ఉదా : చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జన్మభూమి, శ్రమదానం పథకాల ద్వారా వీటిని గ్రహించారు.

24వ నిబంధన : బాల కార్మిక నిషేధం : 14 సంవత్సరాల లోపు బాల బాలికలను కఠినమైన శ్రమకు, గనులు, కర్మాగారాలు, ఇతర పనులు చేయించరాదు. బాల కార్మిక నిషేధాన్ని అమలు చేసేందుకు భారతదేశ ప్రభుత్వం క్రింది చట్టాలను రూపొందించింది.

ఉదా : 1938 బాల బాలికల చట్టం 1948 కర్మాగారాల చట్టం, 1952 గనుల చట్టం.

25వ నిబంధన : మత స్వేచ్ఛ గురించి. ఈ నిబంధనలను అనుసరించి ప్రతీ భారతీయ పౌరుడు తన మనోభీష్టం ప్రకారం లేదా అంతరాత్మ ప్రభోదానుసారం ఇష్టమైన మతాన్ని స్వీకరించవచ్చు. ఈ నిబంధనను అనుసరించి హిందువులు అనగా సిక్కులు, బౌద్దులు, జైనులు అని అర్థం.

పరిమితులు : బల వంతపు మత మార్పిడి నిషేధం. క్రింది రాష్ట్రాలు బలవంతపు మత మార్పిడిలను నిషేదించాయి.

1) తమిళనాడు 2) ఒరిస్సా 3) రాజస్థాన్ 4) మధ్యప్రదేశ్ 5) కేరళ

26వ నిబంధన : మత వ్యవహారాల నిర్వహణలో స్వేచ్ఛ : ప్రతి మతస్థులు తమ మత వ్యవహారాలను నిర్వహించుకోవడానికి మత సంస్థలను స్థాపించుకోవచ్చు. వాటికి సంబంధించి స్థిర, చరాస్థులను సంపాదించుకోవచ్చు.

27వ నిబంధన : ప్రత్యేక మత వ్యాప్తికి లేదా మత పోషణకు ప్రజల నుండి పన్నులు వసూలు చేయడం నిషేధం.

మినహాయింపులు : మత కల్లోల పరిస్థితులలో మత కట్టడాలకు నష్టం వాటిల్లినపుడు ప్రభుత్వం వాటిని పునర్ నిర్మించవచ్చు.

28వ నిబంధన : ప్రభుత్వ విద్యాలయాల్లోను ప్రభుత్వం సహాయం పొందే విద్యాలయాల్లోను మత బోధ నిషేదం.

29వ నిబంధన : అల్ప సంఖ్యాక వర్గాల వారు ప్రత్యేక భాష, లిపి, సంస్కృతిని సంరక్షించుకునే హక్కు.

30వ నిబంధన : అల్ప సంఖ్యాక వర్గాల వారు తమ ప్రత్యేక భాషా, సంస్కృతులను రక్షించుకునేందుకే కాని విద్యాలయాలను స్థాపించవచ్చు. వాటిని నిర్వహించుకోవచ్చు.

32వ నిబంధన : రాజ్యాంగ పరిరక్షణ హక్కు : డా॥ బి.ఆర్. అంబేడ్కర్ అభిప్రాయంలో రాజ్యాంగ పరిరక్షణ హక్కు, ప్రాథమిక హక్కు, హృదయంలాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కల్పిస్తూ సుప్రీం కోర్టు 32వ నిబంధన ప్రకారం హై కోర్టు 226 నిబంధన ప్రకారం ఈ క్రింది 5 రకాల రిట్స్ జారీ చేస్తాయి.

నోట్ : రిట్ అనగా తప్పనిసరిగా పాటించాల్సిన కోర్టు ఆదేశాలు లేదా ఆజ్ఞలు.

మొదటి రిట్ :

హెబియస్ కార్పస్ - బంది ప్రత్యక్ష

బంది లేదా నిందితున్ని వెంటనే కోర్టులో హాజరు పరచమని ఆదేశం.

నోట్ : దీనిని ప్రభుత్వ, ప్రభుత్వేతర వర్గాలపై జారీ చేయవచ్చు.

రెండవ రిట్ : మాండామ్యాన్, పరమాదేశ అనగా ఉన్నత ఆదేశం.

నోట్ : రిట్‌లలో కెల్ల దీనిని ఆదేశం లాంటి రిట్ పేర్కొంటారు. ఒక ప్రభుత్వ అధికార సంస్థ తమ ప్రాథమిక బాధ్యతను సక్రమంగా నిర్వహించనప్పుడు దానిని నిర్వహించమని కోర్టు ఆదేశించవచ్చు.

మూడవ రిట్ : ప్రొహిబిషన్ - ప్రతి సేదా, అనగా నిషేధించడం.

నోట్ : దీనిని కోర్టుల మీద మాత్రమే ప్రవేశపెట్టాలి. పై కోర్టు కింది కోర్టుకు జారీ చేయాలి. క్రింది కోర్టు తాను విచారిస్తున్న కేసును వెంటనే నిలిపివేయమని పై కోర్టు ఆదేశం.

నాల్గవ రిట్ : సెర్చీరియో అనగా ఉత్ప్రేషణ ధృకరించుట. క్రింది కోర్టు నిలిపివేసినప్పుడు కేసును ప్రక్క కోర్టుకు గాని లేదా పై కోర్టుకు బదలీ చేయమని ఆదేశం.

ఐదవ రిట్ : కోవ్వారంటో అనగా అధికార పృదవ అనగా ఏ అధికారంతో చట్టపరమైన అర్హతలు లేకుండా ప్రభుత్వం అధికారం నిర్వహిస్తుంటే ఆ అధికారాన్ని తొలగించమనే ఆదేశం.

33వ నిబంధన : సాయుధ దళాల వారికి ప్రాథమిక హక్కులు పరిమితం చేయడం.

34వ నిబంధన : సైనిక శాసనం అమలులో ఉన్న ప్రాంతంలో ప్రాథమిక హక్కులను పరిమితం చేయడం.

35వ నిబంధన : ప్రాథమిక హక్కులను సవరించే అధికారం. మార్పులు చేసే అధికారం, హేతుబద్ధ కట్టుబాటీట్ల, పరిమితులు విధించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.

రాష్ట్రపతి 352వ నిబంధన ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు అనగా భాహ్య అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు 19వ నిబంధన ప్రకారం 6 స్వాతంత్ర్యాలు తక్షణమే రద్దు చేయబడతాయి. 20వ నిబంధన, 21వ నిబంధన తాత్కాలికంగా కూడా రద్దు చేయలేము. మిగిలిన ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేయు అధికారాన్ని రాష్ట్రపతి కలిగి ఉంటారు. అయితే తాత్కాలిక రద్దు పార్లమెంటు ఆమోదం పొందడం తప్పనిసరి. ఇప్పటి వరకు మూడు సార్లు అనగా 1962, 1971, 1975లలో జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ఒక్కసారి కూడా ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేయలేదు.

1. గోలక్‌నాత్ కేసు : 1967 పంజాబ్‌లో జరిగినది. ఈ కేసులో ప్రధానంగా ఆస్తి హక్కును సవాలు చేసారు. ఈ కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ ఆస్తి హక్కును సవరించే అధికారం పార్లమెంటుకు లేదని ఆస్తి హక్కుతో పాటు మిగిలిన ప్రాథమిక హక్కులను సవరించే అధికారం, మార్పు చేసే అధికారం పార్లమెంటుకు లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒకవేళ ప్రాథమిక హక్కులను సవరించాలంటే రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

A.K. Gopalan కేసు 1957 :

ప్రాథమిక హక్కులలోని 21వ ఆర్టికల్ స్వేచ్ఛా హక్కునకు సంబంధించినది. మేనకాగాంధి కేసు 1978 కూడా 21వ నిబంధనకు సంబంధించినది. సుప్రీంకోర్టు ఈ కేసులో సహాజ హక్కులను గూర్చి పేర్కొంది.

రాజ్యాంగంలోని 4వ భాగం 36 నుంచి 51 వరకు గల నిబంధనలు నిర్దేష నియమాలను గూర్చి

పేర్కొంటున్నాయి. నిర్దేశక నియామలను రాజ్యాంగ నిర్మాతలు ఐర్లాండ్ రాజ్యాంగం నుంచి గ్రహించారు.

నోట్ : ఇర్లాండ్, స్పెయిన్, రాజ్యాంగం నుంచి 1937లో వీటిని గ్రహించడం జరిగింది. నిర్దేశ నియమాల ముఖ్య లక్ష్యం లేదా ఆశయం ప్రజా సంక్షేమం మరియు సంక్షేమ రాజ్య స్థాపన లేదా శ్రేయోరాజ్య స్థాపన. ప్రభుత్వ విధానం రూపొందించడంలో వాటిని అమలు చేయడంలోను నిర్దేశ నియమాలను ప్రాథమికాలుగా భావిస్తారు.

రాజ్యాంగం గురించి నిర్వచిస్తుంది. నిర్దేశిత నియమాల గురించి పేర్కొంటుంది.

నోట్ : నిబంధన నియమాలను రాజ్యాంగం రాజ్యానికి సమర్పించినది.

నిబంధన నియమాలకు న్యాయ సంరక్షణ ఉండదు. కోర్టుల ద్వారా వీటిని అమలు చేసుకొనడానికి వీలుకాదు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని అందిస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రింది విధానాలు రూపొందించి, వాటిని అమలు చేయాలి.

39 (ఎ) ప్రజలందరికి జీవన భృతి కల్పించాలి.

39 (బి) సహజ వనరులపై ప్రభుత్వ నియంత్రణ నెలకొల్పి సరసమైన ధరలకు ప్రజా పంపిణీ చేయాలి.

39 (సి) సంపద వికేంద్రీకరణ

39 (డి) స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం

39 (ఇ) కార్మికులు తమ శక్తికి మించి పనిచేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

39 (ఎఫ్) బాల బాలికలు, యువతీ యువకులు, దుర్వ్యసనాలకు లోనుకాకుండా శ్రద్ధ వహించాలి.

గ్రామ పంచాయితీ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా గ్రామీణ అభివృద్ధికి బాటలు వేయాలి.

ఈ ఐదు అంశాలను గురించి పేర్కొంటుంది.

1) నిరుద్యోగ భృతి కల్పించాలి.
పశ్చిమ బెంగాల్ మరియు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలు దీన్ని అమలు చేస్తుంది.

2) వికలాంగులకు భృతి కల్పించాలి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తుంది.

3) వృద్ధాప్య ఫించన్ అందించాలి.

ఉదా : ఆంధ్రప్రదేశ్‌లో రామారావు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రస్తుతం కూడా కొనసాగుతుంది.

4) పౌరులందరికి పని హక్కు కల్పించాలి. లేదా ఉపాధి కల్పించాలి లేదా ఉద్యోగం కల్పించాలి. ప్రస్తుతం: యు.పి. ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం సంవత్సరానికి 100 రోజుల పని కల్పిస్తుంది.

5) విద్యార్థులందరికి విద్యా హక్కును కల్పించాలి లేదా చదువుకునే హక్కు కల్పించాలి.

1. కార్మికులకు న్యాయమైన పని పరిస్థితులు కల్పించాలి.
2. స్త్రీలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలి.

నోట్ : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1000 రూపాయల గ్రాంట్‌భు సౌకర్యం క్రింద ఇస్తుంది.

ఇది నాలుగు అంశాలను పేర్కొంటుంది.

1. కార్మికుల, శారీరక మానసిక వికాసం పట్ల కృషి చేయాలి.
2. కార్మికుల కనీస పని గంటలు ఏర్పాటు చేయాలి.
3. కార్మికుల కనీస వేతనాలు ఏర్పాటు చేయాలి. నోట్ : 1976లో కనీస వేతనాల చట్టం ప్రకారం దీన్ని అందిస్తున్నారు.
4. కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.

పౌరులంధరికి ఒకే శిక్షాస్మృతి లేదా ఉమ్మడి పౌరచట్టాన్ని అందించాలి.

ఉదా : కేవలం గోవా రాష్ట్రం మాత్రమే దీనిని అమలు చేస్తుంది.

6 సంవత్సరాలలోపు బాలిబాలికలకు బాలబడి విద్య కల్పించాలి.

నోట్ : 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002లో నూతనంగా చేర్చారు. అంగన్‌వాడి స్కూల్స్‌ను ఏర్పాటు చేసి అమలు చేస్తున్నారు.

యస్.సి., యస్.టి., బి.సి. వారి విద్యా మరియు ఆర్థికాభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

మత్తు మందులు, మత్తు పానీయాలు నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి.

నోట్ : భారత్‌లో గుజరాత్ సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని అమలు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ పాక్షిక మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తుంది.

1. వ్యవసాయం, పశుపోషణ శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి చేయాలి.
2. గోవధను నిషేదించాలి.

నోట్ : యు.పి., యం.పి. ప్రభుత్వాలు గోవధను పూర్తిగా నిషేధించాయి.

చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలి మరియు జాతీయ వస్తువులను పరిరక్షించాలి.

న్యాయ శాఖను, కార్యనిర్వాహక శాఖ నుండి వేరు చేయాలి.

ప్రతీ భారతీయ పౌరుడు ప్రపంచ శాంతికి తమ వంతు సహకారాన్ని అందించాలి.

నోట్ : 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976 ద్వారా క్రింది కొత్త నిబంధనలను చేర్చడమైనది.

39 (ఎ) : పేదలకు ఉచిత న్యాయ సలహా పద్ధతిని అందించాలి.

43 (ఎ) : పారిశ్రామిక యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి.

48 (ఎ) : పర్యావరణం సంరక్షించడానికి అడవులను, అడవి జంతువులను పరిరక్షించాలి.

ఈ సవరణ చట్టం ప్రకారం రాజ్యాంగంలో ఏ భాగానైనా సవరించే అధికారం పార్లమెంటుకు కలదని పేర్కొంది.

ఈ సవరణ చట్టం ప్రకారం ఆస్తి హక్కులోని “నష్ట పరిహారం” అనే పదాన్ని తొలగించి “మొత్తం” అనే పదాన్ని చేర్చారు.

ఈ కేసులో 24వ రాజ్యాంగ సవరణ చట్టం యొక్క చట్టబద్ధతను సవాలు చేశారు. ఈ కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెపుతూ రాజ్యాంగంలో ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు కలదని అయితే రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌళిక లక్షణాలను లోబడి ఉండాలని పేర్కొంది. ప్రాథమిక హక్కులను సవరించవచ్చు. కాని అనగా పెంచవచ్చు కాని తగ్గించడానికి వీలు లేదని పేర్కొంది.

దీనిని మిని రాజ్యాంగం అని అంటారు. రాజ్యాంగానికే రివిజన్ లాంటిదని అంటారు. ఈ సవరణ చట్టం ప్రకారం రాజ్యాంగంలో ఏ భాగాన్నైనా సవరించే అపరిమిత అధికారం పార్లమెంటుకు లభించినది. న్యాయ స్థానాలకు న్యాయ సమీక్ష అదికారం తొలగించబడినది.

ఈ చట్టాన్ని అనుసరించి ఆస్తి హక్కును ప్రాథమిక హక్కులను జాబితా నుంచి తొలగించారు. న్యాయస్థానాలకు న్యాయ సమీక్ష తిరిగి అందించారు.

ఈ కేసులో 42వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసారు. సుప్రీం కోర్టు ఈ కేసులో తీర్పు చెబుతూ రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదని కేవలం సవరించే అధికారం కలదని పేర్కొంది. ప్రాథమిక హక్కులను సవరించవచ్చు కాని సారాంశం దెబ్బతీయరాదని తెలుపుతుంది.

ఈ కేసులో 42వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసారు. సుప్రీం కోర్టు ఈ కేసులో తీర్పు చెబుతూ రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదని కేవలం సవరించే అధికారం కలదని పేర్కొంది ప్రాథమిక హక్కులను సవరించవచ్చు కాని సారాంశం దెబ్బతీయరాదని తెలుపుతుంది.

39 (ఎఫ్) : ఒక అంశాన్ని చేర్చారు. దాని ప్రకారం పిల్లలకు, పౌష్టిక ఆహారం కల్పించాలి.

16వ భాగంలోని 335 నిబంధన ప్రకారం యస్.సి., యస్.టి. వారికి కేంద్ర రాష్ట్ర పరిపాలనలు సముచిత స్థానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి.

17వ భాగంలోని 350 నిబంధన ప్రకారం భాషా పరంగా అల్ప సంఖ్యాక వర్గాల వారికి పిల్లలకు ప్రాథమిక విద్యను మాతృభాషలో విధించగా రాష్ట్రాలు కృషి చేయాలి.

నోట : 7వ రాజ్యాంగ సవరణ చట్టం 1956 ప్రకారం దీనిని చేర్చారు.

17వ భాగంలోని 351 నిబంధన ప్రకారం రాజ్యభాషగా హిందీని అభివృద్ధి చేయడానికి వ్యాప్తి చేయడానికి కేంద్రం తగిన చర్యలు చేపట్టాలి.

యం.డి. శర్మ అనే పరిపాలనా శాస్త్రవేత్త నిర్దేశిత నియామలను 3 రకాలుగా వర్గీకరించి అధ్యయనం చేయవచ్చని పేర్కొన్నారు.

1) సామ్యవాద నియమాలు : అవి 38, 39(ఎ), 39(బి), 39(సి), 39 (డి) 41, 42, 43 పై 3 అంశాలు.

43 (ఎ) : గాంధేయవాద నియమాలు 43, 46, 47, 50.

ఉదారవాద నియమాలు : 39 (ఎఫ్), 44,45,48,48 (ఎ), 49, 51, 335, 350 (ఎ) మరియు 351.

డా॥ బి.ఆర్. అంబేడ్కర్ నిర్ధిష్ట నియమాలను ఆధునిక రాజ్యాంగాలకు నూతన పోకడలాంటిదని అభివర్ణించారు.

యం.సి. చాస్లు : సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి నిర్దేశిత నియమాలను భారత ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తే భారతదేశం ఒక భూలోక స్వర్గం అవుతుందని అభివర్ణించారు.

యం.సి. సెటల్వర్ : మొదటి అటార్ని జనరల్, నిర్దేశ నియమాలను ఒక శాసన వ్యవస్థకు ఒక కరదీపం లాంటిదని అభివర్ణించారు.

కె.టి. షా : నిర్దేశ నియమాలు వసతి ఉన్నప్పుడు ఒక బ్యాంకు చెల్లించే చెక్కు లాంటిదని అభివర్ణించారు.

రాజ్యాంగం ప్రారంభంలో ప్రాథమిక విధులను పేర్కొనలేదు. స్వర్ణ సింగ్ కమిటీ సిఫారసు మేరకు 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976 ప్రకారం యు.యస్.యస్.ఆర్. నుండి గ్రహించి 4(ఎ) అనే భాగంలో 51 (ఎ) నిబంధన నందు 10 ప్రాథమిక విధులను పేర్కొన్నారు. ఈ ప్రాథమిక విధులకు న్యాయ సంరక్షణ లేదు. చట్ట సంరక్షణ లేదు న్యాయస్థానాల ద్వారా అమలు పరచడానికి వీలు కాదు.

ప్రాథమిక విధులు :

1. జాతీయ గీతాన్ని, జాతీయ గేయాన్ని రాజ్యాంగంను గౌరవించాలి.
2. స్వాతంత్ర్య సంగ్రామ పోరాటపు ఉత్తమ ఆదర్శాలను గౌరవించాలి.
3. దేశ సార్వభౌమాధికారం, సమగ్రతకు భారతీయ పౌరులు కృషి చేయాలి.
4. భారతీయ పౌరులు, సేవా దృక్పథం కలిగి ఉండి, జాతీయ సేవలో పాల్గొనాలి.
5. దేశంలో వివిధ కులాలు, మతాలు, జాతులు, ప్రాంతాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పి, స్త్రీలను గౌరవించాలి.
6. ఉమ్మడి సంస్కృతిని గౌరవించి, సంరక్షించాలి.
7. నదులను, సరస్సులను, అడవులను, వన్య జీవులను సంరక్షించాలి.
8. ప్రతి భారతీయ పౌరుడు శాస్త్రీయ పరిజ్ఞానం కలిగి ఉండి సంస్కరణలను ప్రోత్సహించాలి.
9. ప్రతి వ్యక్తి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తూ సామాజిక వికాసానికి తోడ్పాటును అందించాలి.
10. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించి, ప్రైవేటు ఆస్తులకు నష్టం కలిగించకూడదు.
11. 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 ప్రకారం 11వ ప్రాథమిక విధిన నూతనంగా చేర్చారు. దాని ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల బాలమాలికలకు ప్రాథమిక విద్య అందించడం తల్లిదండ్రుల బాధ్యత.

# 4. కేంద్ర ప్రభుత్వం

కేంద్ర కార్యనిర్వాహక శాఖ అనగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, మంత్రిమండలి, అటార్నీ జనరల్.

**రాష్ట్రపతి :**

రాజ్యాంగంలోని ఐదవ భాగం ఒకటవ అధ్యాయం 22 నుండి 62 వరకు గల నిబంధనలు రాష్ట్రపతి గురించి పేర్కొంటున్నారు.

52వ నిబంధన : భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటారు.

53వ నిబంధన : రాష్ట్రపతి దేశ ప్రధాన కార్యనిర్వాహణ అధినేత, రాజ్యాంగ అధినేత, దేశాధినేత, ప్రథమ పౌరుడు మరియు సర్వ సైన్యాధక్షుడు.

నోట్ : 74 (1) ప్రకారం రాష్ట్రపతి తన అధికార బాధ్యత నిర్వహణలో సలహా సహకారం పొందడానికి ప్రధాని నేతృత్వంలోని ఒక మంత్రిమండిల ఉండును. అనగా రాష్ట్రపతి దేశ నామమాత్రపు నిర్వహణ అధికారాలు కలిగి ఉండగా, వాస్తవ కార్యనిర్వహణ అధికారాలు ప్రధాని మరియు మంత్రిమండలి నిర్వహిస్తారు. రాష్ట్రపతి బ్రిటిష్ రాజముకుటం హోదాను కలిగి ఉంటాడు. అయితే ఒకానొక సందర్భంలో విచక్షణ అధికారాలు కలిగి ఉంటారు. ఉదాహరణకు లోక్‌సభలో స్పష్టమైన మెజారిటీ రాని సందర్భంలో ప్రధాని నియామకంలో రాష్ట్రపతి విలక్షణ అధికారాలు కలిగి ఉంటాడు.

**54వ నిబంధన : రాష్ట్రపతి ఎన్నిక**

రాష్ట్రపతి ఎన్నిక ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. రాష్ట్రపతి ఎన్నిక పరోక్ష ఎన్నిక, రాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజి అనగా ఎన్నికల గణం లేదా నియోజక గణం ఎన్నిక చేస్తుంది.

నోట్ : ఎలక్టోరల్ కాలేజ్‌లో కింది సభ్యులు ఉంటారు.

1. పార్లమెంటుకు ఎన్నికైన ఉభయ సభల సభ్యులు.
2. రాష్ట్ర విధాన సభకు ఎన్నికైన సభ్యులు
3. 70వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రకారం కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి, విధాన సభలకు ఎన్నికైన సభ్యులు కూడా రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొంటారు.

రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని శాసన సభ్యులు ఒకరు లోక్‌సభలోని ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లు, రాజ్యసభలోని 12 మంది విశిష్ట వ్యక్తులు, రాష్ట్ర విధాన సభలోని ఒక ఆంగ్లో ఇండియన్, విధాన పరిషత్ సభ్యులందరు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు.

**55వ నిబంధన :** రాష్ట్రపతి ఎన్నిక విధానం. రాష్ట్రపతి ఎన్నిక విధానంను గోపాలస్వామి అయ్యంగార్ రాజ్యాంగ పరిషత్‌లో అభివర్ణించారు. రాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజి నైష్పత్తిక ప్రాతినిధ్య ఒక ఓటు బదిలీ పద్ధతి ద్వారా రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నిక చేస్తుంది. రాష్ట్రపతి ఎన్నికలో MLA ఓటు విలువ సూత్రం. రాష్ట్ర జనాభా పై మొత్తం విధాన సభకు ఎన్నికై సభ్యులు x 100.

$$\text{M.P. ఓటు విలువ} = \frac{\text{రాష్ట్ర ఎం.ఎల్.ఏ.ల మొత్తం ఓట్ల విలువ}}{\text{పార్లమెంటుకు ఎన్నికైన మొత్తం సభ్యుల సంఖ్య}}$$

$$\text{కోటా} = \frac{\text{ఎన్నికల్లో పోలై చెల్లుబాటుకు ఓట్ల విలువ}}{2} + 1$$

ప్రతిభా పాటిల్ ఎన్నికల్లో యం.పి. ఓటు విలువ 700 ఎక్కువ ఓటు విలువ గల రాష్ట్రం ఉత్తర ప్రదేశ్. దాని ఓటు విలువ 208. రెండవ ఎక్కువ ఓటు విలువ గల రాష్ట్రం తమిళనాడు. దాని ఓటు విలువ 175. తక్కువ ఓటు విలువ గల రాష్ట్రం సిక్కిం. దాని ఓటు విలువ 7. రెండవ తక్కువ ఓటు విలువ గల రాష్ట్రం మణిపూర్ మరియు గోవా దాని ఓటు విలువ 8. ఆంధ్రప్రదేశ్ యం.ఎల్.ఓ. ఓటు విలువ 148. ప్రతిభా పాటిల్ ఎన్నికకు ఎలక్షన్ కమీషన్, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌గా పనిచేస్తున్న పి.డి.టి. ఆచారిని రిటర్నింగ్ అధికారిగా నియమించింది. రాష్ట్రపతి ఎన్నికల్లో రెండవ లెక్కింపులో గెలుపొందిన ఒకానొక రాష్ట్రపతి వి.వి. గిరి.

**56వ నిబంధన :** "పదవీ కాలం" రాష్ట్రపతి పదవీ కాలం 5 సంవత్సరాలు. తను తన రాజీనామాను ఉపరాష్ట్రపతికి సమర్పించాలి. ఉప రాష్ట్రపతి ఆ రాజీనామా విషయాన్ని లోక్‌సభ స్పీకర్‌కు తెలియజేయాలి. ఉప రాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతి గరిష్టంగా 6 నెలలకు మించి వ్యవహరించరాదు. రాష్ట్రపతి పదివి కింది 4 సందర్భాలలో ఖాళీ ఏర్పడవచ్చు.

1) మరణించడం.

2) రాజీనామా చేయడం.

3) తొలగించడబడడం

4) దీర్ఘకాలిక అస్వస్థతకు గురి కావడం.

**57వ నిబంధన :** రాష్ట్రపతి తిరిగి ఎన్నిక అగుటకు అవకాశం. రాజ్యాంగ రీత్యా ఎన్నిసార్లయినా పదవిని నిర్వహించవచ్చు.

నోట్ : అయితే 2 సార్లు మాత్రమే రాష్ట్రపతి పదవిని నిర్వహించాలనేది కేవలం సాంప్రదాయం. ఈ సాంప్రదాయాన్ని మొదటి రాష్ట్రపతి నెలకొల్పారు.

**58వ నిబంధన :** అర్హతలు

1) భారతీయ పౌరసత్వం కలిగి ఉండాలి.

2) 35 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.

3) ఎన్నికల్లో పోలై చెల్లుబాటుకు ఓట్లలో 1/6 వంతు రానట్లయితే డిపాజిట్ కోల్పోతారు.

ప్రతిభా పాటిల్ ఎన్నికల్లో యం.పి. ఓటు విలువ 700 ఎక్కువ ఓటు విలువ గల రాష్ట్రం ఉత్తర ప్రదేశ్. దాని ఓటు విలువ 208. రెండవ ఎక్కువ ఓటు విలువ గల రాష్ట్రం తమిళనాడు. దాని ఓటు విలువ 175. తక్కువ ఓటు విలువ గల రాష్ట్రం సిక్కిం. దాని ఓటు విలువ 7. రెండవ తక్కువ ఓటు విలువ గల రాష్ట్రం మణిపూర్ మరియు గోవా దాని ఓటు విలువ 8. ఆంధ్రప్రదేశ్ యం.ఎల్.ఓ. ఓటు విలువ 148. ప్రతిభా పాటిల్ ఎన్నికకు ఎలక్షన్ కమీషన్, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌గా పనిచేస్తున్న పి.డి.టి. ఆచారిని రిటర్నింగ్ అధికారిగా నియమించింది. రాష్ట్రపతి ఎన్నికల్లో రెండవ లెక్కింపులో గెలుపొందిన ఒకానొక రాష్ట్రపతి వి.వి. గిరి.

**56వ నిబంధన :** "పదవీ కాలం" రాష్ట్రపతి పదవీ కాలం 5 సంవత్సరాలు. తను తన రాజీనామాను ఉపరాష్ట్రపతికి సమర్పించాలి. ఉప రాష్ట్రపతి ఆ రాజీనామా విషయాన్ని లోక్‌సభ స్పీకర్‌కు తెలియజేయాలి. ఉప రాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతి గరిష్టంగా 6 నెలలకు మించి వ్యవహరించరాదు. రాష్ట్రపతి పదివి కింది 4 సందర్భాలలో ఖాళీ ఏర్పడవచ్చు.

1) మరణించడం.

2) రాజీనామా చేయడం.

3) తొలగించడబడడం

4) దీర్ఘకాలిక అస్వస్థతకు గురి కావడం.

**57వ నిబంధన :** రాష్ట్రపతి తిరిగి ఎన్నిక అగుటకు అవకాశం. రాజ్యాంగ రీత్యా ఎన్నిసార్లయినా పదవిని నిర్వహించవచ్చు.

నోట్ : అయితే 2 సార్లు మాత్రమే రాష్ట్రపతి పదవిని నిర్వహించాలనేది కేవలం సాంప్రదాయం. ఈ సాంప్రదాయాన్ని మొదటి రాష్ట్రపతి నెలకొల్పారు.

**58వ నిబంధన :** అర్హతలు

1) భారతీయ పౌరసత్వం కలిగి ఉండాలి.

2) 35 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.

3) ఎన్నికల్లో పోలై చెల్లుబాటుకు ఓట్లలో 1/6 వంతు రానట్లయితే డిపాజిట్ కోల్పోతారు.

**59వ నిబంధన :** జీత భత్యాలు

రాష్ట్రపతి నెలసరి వేతనం 50 వేలు. పదవీ విరమణ తరువాత సంవత్సరానికి 3 లక్షల వరకు పెన్షన్ లభిస్తుంది. ఈ జీతభత్యాన్ని అతడు భారత సంఘటిత నిధి నుంచి గ్రహిస్తాడు. రాష్ట్రపతి జీతభత్యాలను సవరించే అధికారం పార్లమెంటుకు కలిగి ఉన్న పదవిలో ఉన్న రాష్ట్రపతికి అది వర్తించదు. అనగా ఆయన జీతభత్యాలకు రాజ్యాంగ భద్రత ఉంటుంది. రాష్ట్రపతి ఆధ్వర్యంలో 267 (1) అతివృష్టి, అనావృష్టి లాంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి భారత ఆగంతక నిధి ఉంటుంది.

**60వ నిబంధన :** పదవీ ప్రమాణ స్వీకారం

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి తరువాత క్రమంలోని ఇతర సీనియర్ న్యాయమూర్తి సమక్షంలో రాష్ట్రపతి పదవీ ప్రమాణం స్వీకారం చేస్తారు.

నేను రాజ్యాంగాన్ని సంరక్షిస్తానని ప్రజల ఆశయాలకు ఆకాంక్షలకు సంకేతంగా నిలుస్తానని పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు.

**61వ నిబంధన :** రాష్ట్రపతి తొలగింపు, మహాభియోగ తీర్మాణం.

రాష్ట్రపతి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడితే పార్లమెంటు ఉభయ సభల మొత్తం సభ్యులలో 2/3 వంతు మెజారిటీతో పదవి నుండి తొలగించవచ్చు. ఈ మహాభియోగ తీర్మాణం పార్లమెంటు ఉభయ సభలలో దేనిలో నైనా ప్రవేశపెట్టవచ్చు. అయితే ప్రవేశపెట్టే సభలో 1/4 వంతు సంతకాలలో 14 రోజుల నోటీసుతో రాష్ట్రపతికి తెలియజేయాలి.

నోట్ : ఇప్పటి వరకు ఏ రాష్ట్రతి పదవి నుండి తొలగించబడలేదు.

**62 వ నిబంధన :** రాష్ట్రపతి పదవీ కాలం ముగియక పూర్వమే నూతన రాష్ట్రపతి ఎన్నిక కావాలి. రాష్ట్రపతి ప్రధాన నివాసమునకు "రాష్ట్రపతి ఆవాస్" అని అంటారు. ఇది న్యూ ఢిల్లీలో కలదు. దీనిని ఇంతకు పూర్వం వైస్ రీగల్ లాడ్జ్ అని పిలిచేవారు. రాష్ట్రపతి ఇతర నివాసాలు సిమ్లా మరియు హైదరాబాద్‌లో కలవు. వీటిని రాష్ట్రపతి నిలయం అని అంటారు.

**ఎన్నికల ఫిర్యాదులు అనగా 71వ నిబంధన :**

రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదును సుప్రీం కోర్టు విచారిస్తుంది. ఎన్నికల ముందు కాకుండా ఎన్నికల తరువాత ఫిర్యాదులను స్వీకరిస్తుంది. నియోజక వర్గాలలో ఖాళీలు ఉన్నాయనీ ఫిర్యాదులు చేయకూడదు. ఎలక్టరోల్ కాలేజీలోని 20 మంది సభ్యులు ఎన్నికల ఫిర్యాదును ఎన్నికలు జరిగిన తేది నుండి 30 రోజుల లోపు సుప్రీం కోర్టులో ఫిర్యాదు చేయాలి.

మినహాయింపులు : 361 ఆర్టికల్, రాష్ట్రపతి తన పదవి విధి నిర్వహణలో నిర్వర్తించిన విధులకు గాను ఏ కోర్టుకు జవాబుదారి కాదు. అతనిని అరెస్ట్ చేయరాదు. అతనిపై క్రిమినల్ కేసులు పెట్టరాదు, సివిల్ దావా వేయాలన్న 2 నెలల ముందు సూచన చేయాలి.

**రాష్ట్రపతుల వరుసక్రమం :**

డా॥ బాబు రాజేంద్రప్రసాద్ 1952 నుండి 1957 వరకు ఉపరాష్ట్రపతిగా ఉన్నారు.

డా॥ బాబు రాజేంద్రప్రసాద్ 1957 నుండి 1962.

నోట్ : ఎక్కువ రోజులు పని చేసిన తొలి రాష్ట్రపతి ఈయనే. రెండుల్లు సార్లు ఎన్నికైన మొదటి రాష్ట్రపతి ఈయనే.

సర్వేపల్లి రాధాకృష్ణ : 1962 నుంచి 1967, 1962లో చైనాతో యుద్ధ విషయంగా తొలిసారిగా నేషన్ ఎమర్జెన్సీ విధించాడు.

జాకీర్ హుస్సేన్ : 1967 నుండి 1969 వరకు. మొదటి రాష్ట్రపతి మరియు పదవీలో మరణించిన మొదటివాడు. తక్కువ కాలం అనగా 2 సం॥ల లోపు పనిచేసిన మొదటివాడు. ఉపరాష్ట్రపతిగా ఉన్న వి.వి. గిరి 1969లో తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసాడు. వి.వి. గిరి తన పదవికి రాజీనామా చేయడంతో ఒకేసారి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఖాళీలు ఏర్పడిన సందర్భంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ హిదయతుల్లా తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసారు.

వి.వి. గిరి : 1969 నుండి 1974 వరకు. 1971 సంవత్సరంలో బంగ్లా విషయంలో పాక్‌తో యుద్ధ సమయంలో నేషనల్ ఎమర్జెన్సీ విధించాడు.

ఫక్రీద్దున్ అలీ మహ్మద్ : 1974 నుండి 1977 వరకు. పదవీ మధ్యలో మరణించిన రెండవ రాష్ట్రపతి ఈయన. 1975లో ఎమర్జెన్సీ విధించాడు. ఉప రాష్ట్రపతి బి.డి. జెట్టి 1977లో తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించారు. ఈయన రెండవ ముస్లిం రాష్ట్రపతి.

నీలం సంజీవరెడ్డి : 1977 నుండి 1982 వరకు

ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన మొదటి రాష్ట్రపతి. భారతదేశంలో రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటివాడు.

జ్ఞాని జైల్‌సింగ్ : 1982 నుండి1987 వరకు. మొదటి సిక్కు రాష్ట్రపతి. పోస్టల్ బిల్ విషయంలో పాకెట్ వీటో చేసిన మొదటి రాష్ట్రపతి.

ఆర్. వెంకట్రామన్ : 1987 నుండి 1992 వరకు

శంకర్ దయాళ్ శర్మ ; 1992 నుండి 1997 వరకు

కె.ఆర్. నారాయణన్ : 1997 నుండి 2002 వరకు. ఈయన మొదటి దళిత రాష్ట్రపతి. రాష్ట్రపతిగా పార్లమెంటులో ఓటు వేసిన మొదటివాడు.

ఎ.పి.జె. అబ్దుల్ కలాం : 2002 నుండి 2007 వరకు. అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రపతిగా ఓటు హక్కును వినియోగించుకున్న తొలివాడు.

ప్రతిభా పాటిల్ : 2007 నుంచి. మొదటి మహిళా రాష్ట్రపతి. ఈమె పదవికి ముందు రాజస్థాన్ గవర్నర్‌గా పనిచేసారు. ఈమె మహారాష్ట్రలోని జెల్‌గావ్ జిల్లాకు చెందిన నందిగామ్ గ్రామానికి చెందనది. ఈమె పై బైరాన్‌సింగ్ షెకావత్ పోటీ చేసి ఓడిపోయారు. ఎక్కువ మంది రాష్ట్రపతులను అందించిన రాష్ట్రం తమిళనాడు.

వరుసక్రమంలో ఉపరాష్ట్రపతులు :

సర్వేపల్లి రాధాకృష్ణన్ : 1952 నుండి 1957 వరకు. ఈయనే 1957 నుండి 1962 వరకు కూడా ఉపరాష్ట్రపతిగా పనిచేసారు. ఉపరాష్ట్రపతి పదవికి రెండుసార్లు ఎన్నికైనవారు. ఎక్కువ రోజులు పనిచేసిన మొదటి ఉప రాష్ట్రపతి.

జాకీర్ హుస్సేన్ : 1962 నుండి 1967 వరకు.

వి.వి. గిరి : 1967 నుండి 1969 వరకు

గోపాల్ స్వరూప్ పాఠక్ :  1969 నుండి 1974 వరకు

బి.డి. జెట్టి : 1974 నుండి 1979 వరకు

జస్టిస్ హిదయతుల్లా : 1979 నుండి 1984 వరకు

ఆర్. వెంకట్రామన్ :  1984 నుండి 1987 వరకు

శంకర్‌దయాళ్ శర్మ : 1987 - 1992

కె.ఆర్. నారాయణన్ : 1992-1997

నోట్ : ఈయన మొదటి దళిత ఉపరాష్ట్రపతి

కృష్ణకాంత్ : 1997-2002 పదవిలో మరణించిన తొలి ఉపరాష్ట్రపతి.

బైరాన్‌సింగ్ షెకావత్ : రాష్ట్రపతికి పోటీ చేసి ఓడిపోయిన తొలి ఉపరాష్ట్రపతి.

యం.డి. హామిద్ అన్సారి : 2007లో ఎన్నికైన ఉపరాష్ట్రపతి. ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతిగా ఎన్నికైనవారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి. గిరి, ఆర్. వెంకట్రామన్, శంకర్‌దయాళ్‌శర్మ, కె.ఆర్. నారాయణన్.

**ప్రధాని మరియు మంత్రిమండలి :**

రాజ్యాంగంలోని 5వ భాగం 1వ అధ్యాయం 74,75 మరియు 78 నిబంధనలు ప్రధాన మంత్రి మరియు మంత్రిమండలి గూర్చి పేర్కొంటాయి. భారత్ పార్లమెంటు వ్యవస్థను అనుసరించి రాష్ట్రపతి నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి కాగా ప్రధాన మంత్రి వాస్తవ కార్యనిర్వాహణ అధికారి. 74(1) ప్రకారం రాష్ట్రపతి తన కార్యనిర్వాహక అధికారాల నిర్వహణను సలహా సహకారం పొందడానికి ప్రధానమంత్రి అధ్యక్షతన ఒక్క మంత్రి మండలి ఉంటుంది.

**74 (2) మంత్రిమండలి తొలగింపు మరియు పదవీ కాలం :**

ప్రధాన మంత్రి మరియు మంత్రిమండలి. రాష్ట్రపతి మరియు లోక్‌సభ విశ్వాసం మేరకు పదవిలో కొనసాగుతారు.

**ప్రధానికి కింది కారణాల ద్వారా రాష్ట్రపతి పదవి నుండి తొలగించవచ్చు :**

1. లోక్ సభ విశ్వాస తీర్మాణం వీగిపోయినప్పుడు
2. లోక్‌సభ అవిశ్వాస తీర్మాణం నెగ్గినపుడు

అవిశ్వాస తీర్మాణంలో ఓడిపోయిన మొదటి ప్రధాన మంత్రి వి.పి. సింగ్., ఒక్క ఓటు తేడాతో ఓడిపోయిన ప్రధాన మంత్రి వాజ్‌పేయి.

3. ప్రభుత్వ బిల్లు వీడిపోయినప్పుడు
4. ప్రైవేటు సభ్యుడు బిల్లును ప్రభుత్వం వ్యతిరేకించగా అది పార్లమెంటు ఆబోదం పొందినప్పుడు
5. లోక్‌సభ బడ్జెట్ ఆర్థిక బిల్లును తిరస్కరించినపుడు
6. బడ్జెట్ పై కోత తీర్మాణాలు నెగ్గినపుడు.

7. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మాణం ప్రవేశపెట్టగా అది వీగిపోయినప్పుడు.

నోట్ : ప్రధాన మంత్రి తొలగించబడిన లేదా రాజీనామా చేసినా లేదా మరణించినా మొత్తం మంత్రిమండలి రద్దు అవుతుంది.

**75వ నిబంధన :**

లోక్‌సభలో మెజారిటీ పార్టీ మెజారిటీ కూటమి నాయకుడుని రాష్ట్రపతి ప్రధాన మంత్రిగా నియామకం చేస్తాడు. ప్రధానమంత్రి సలహా మేరకు మంత్రి మండలిని రాష్ట్రపతియే నియామకం చేస్తారు.

**75 (2)వ నిబంధన :**

మంత్రి మండలి వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత వహించాలి.

**75 (3)వ నిబంధన :**

మంత్రి మండలి సమిష్టిగా లోక్‌సభకు బాధ్యత వహించాలి.

**75 (4)వ నిబంధన :**

ప్రధాన మంత్రి మరియు మంత్రిమండలి చేత రాష్ట్రపతి పదవి స్వీకరణ చేయిస్తారు.

**75 (5)వ నిబంధన :**

మంత్రిమండలిలో ప్రతి సభ్యుడు పార్లమెంటు సభ్యత్వం కలిగి ఉండాలి. సభ్యత్వము లేని ప్రధాన మంత్రి మరియు మంత్రిమండలి 6 నెలల వరకు సభ్యత్వం లేకపోతే తమ పదవిని కోల్పోతారు.

**75 (6)వ నిబంధన :**

మంత్రిమండలి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

**78వ నిబంధన :**

రాష్ట్రపతి ప్రభుత్వ కార్యనిర్వాహణకు సంబంధించిన సమాచారం అందించడం ప్రధాని బాధ్యత.

నోట్ : ప్రధానమంత్రి రాష్ట్రపతికి మరియు మంత్రిమండలికి మధ్య సంధానకర్తగా పనిచేస్తాడు.

అర్హతలు : ప్రధానమంత్రి మరియు మంత్రిమండలిలో సభ్యుడిగా నియమించాలంటే అతడు పార్లమెంటుకు ఎన్నిక కావడానికి కావల్సిన అర్హతలు ఉండాలి.

నోట్ : అనగా కనీస వయస్సు 25 సం॥లు నిండి ఉండాలి. అతడు ఖచ్చితంగా పార్లమెంటు సభ్యత్వం కలిగి ఉండాలి. ఒకవేళ పార్లమెంటు సభ్యత్వం లేకపోతే 6 నెలల లోపు ఏదో ఒక సభా సభ్యత్వం సంపాదించాలి. లేదా పదవికి రాజీనామా చేయాలి.

నోట్ : ఏ సభలో సభ్యత్వం లేకుండా ప్రధామంత్రి అయిన మొదటివాడు పి.వి. నర్సింహారావు, రెండవ వారు హెచ్.డి. దేవేగౌడ.

**మంత్రిమండలి వర్గీకరణ :**

మంత్రిమండలి వర్గీకరణ గురించి రాజ్యాంగంలో పేర్కొనలేదు. 1947లో నెహ్రూ అధ్యక్షతన నియామకం చేయబడిన మంత్రిమండలిని మంత్రి పరిషత్తు అనగా క్యాబినేట్ అని పిలిచారు. మొదటి క్యాబినేట్ సభ్యుల సంఖ్య 14. 1952 సాధారణ ఎన్నికల అనంతరం నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటైన మొదటి మంత్రి మండలి సభ్యుల సంఖ్య 35. అనగా క్యాబినేట్ 15, రాజ్యమంత్రులు 6, ఉప మంత్రులు 14. మంత్రిమండలి వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ గోపాలకృష్ణ స్వామి అయ్యంగార్ కమిటి.

**మంత్రిమండలి వర్గీకరణ :**

1. క్యాబినేట్ మంత్రులు - అధిక హోదా

   రాజ్యమంత్రులు - స్టేట్ మినిస్టర్ రెండవ అధికార హోదా

   ఉప మంత్రులు - డిప్యూటీ మినిస్టర్స్, తక్కువ అధికార హోదా

నోట్ : రాజ్యాంగ రీత్యా మంత్రిమండలిలో అందరూ సమానమే. మంత్రిమండలిలో ఎక్కువ హోదా ఎవరు కలిగి ఉంటారు అనగా క్యాబినేట్ మినిస్టర్స్. క్యాబినేట్ అనే పదాన్ని 4వ రాజ్యాంగ సవరణ చట్టం 1978 ప్రకారం 352 నిబంధనలో క్యాబినేట్ వ్రాతపూర్వక సలహా మేరకు రాష్ట్రపతి నేషన్ ఎమర్జెన్సీ విధించాలి. అనే ఈ సందర్భంలో రాజ్యాంగంలో చేర్చారు.

లోక్సభ సభ్యులలో 10% మంది మంత్రిమండలి సభ్యులుగా ఉంటే మంచిగా ఉంటుందని సిఫార్సు చేసిన కమిటి అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్ కమిటి.

నోట్ : క్యాబినేట్ సభ్యుల సంఖ్య 16 నుండి 20 మధ్య ఉండాలని సూచించినది. ఇటీవల పార్లమెంటు రూపొందించిన 91వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ప్రకారం కేంద్రంలో మంత్రిమండలి గరిష్టంగా లోక్సభ సభ్యుల సంఖ్యలో 15% ఉండాలని నిర్దేషించింది. ప్రధాని క్యాబినేట్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. క్యాబినేట్ సమావేశాలకు ఎప్పుడు, ఎక్కడ ఎందుకు నిర్వహించాలి, ఏ ఏ విషయాలు చర్చించాలి అనేది ప్రధాని నిర్ణయిస్తారు. ప్రధాన మంత్రి సలహామేరకే రాష్ట్రపతి పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తారు. దీర్ఘకాలం వాయిదా వేస్తారు. మరియు లోక్సభను రద్దు చేస్తారు. ప్రధాన మంత్రి అధికార రీత్యా ప్రణాళిక సంఘానికి నేషన్ డిఫెన్స్ కౌన్సిల్కి జాతీయ సమైక్యత మండలికి అంతర్రాష్ట్ర మండలికి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

**ప్రధాన మంత్రి అభివర్ణన :**

డా॥ బి.ఆర్. అంబేడ్కర్ - క్యాబినేట్ సౌదానికి మూలస్తంభం

లార్డ్ మోర్లీ - ప్రధాని సమానులలో ప్రథముడు

పీటర్ జీ రిచర్డ్ - ప్రధాని సమానులలో ప్రథముడు అనుకోవడం అతని స్థానాన్ని తగ్గించడం అవుతుంది.

జె.యస్. దగ్దేల్ - మంత్రులందరూ ప్రధాన మంత్రితో సమానులు అనడం సరికాదు. ప్రధాన మంత్రి తప్ప మిగిలిన మంత్రులందరు సభబు.

అమెరి : ప్రధాన మంత్రి నాయకుడు మరియు ప్రధాన నిర్ణయాధికారి.

రామ్ సేయ్యూర్ : ప్రధాన మంత్రి రాజ్యనౌకకు చుక్కాని. ప్రధానమంత్రి ప్రభుత్వం అనే ఓడ చక్రాన్ని తిప్పే సారంగు లాంటివాడు.

ఐవర్ జెన్నింగ్స్ : ప్రధాని సూర్యుడు మిగతా మంత్రులందరూ అతని చూట్టూ పరిభ్రమించే గ్రహాల లాంటివారు.

సర్ విలియన్ వెర్నార్ : ప్రధాని చుక్కల్లో చంద్రుడు

హెర్లాండ్ లాస్కి - ప్రధాని క్యాబినేట్ జీవన్ మరణ్ నిర్ధారకుడు

గ్రీవ్స్ - ప్రధాని యజమాని

మన్రో - ప్రధాన రాజ్యనౌకకు నావికుడు.

**ప్రధాని మరియు ఉప ప్రధానుల జాబితా :**

- 1947 నుండి 1950 మధ్యకాలంలో ప్రధాన మంత్రి జవహార్‌లాల్ నెహ్రూ మరియు ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయ్ పటేల్.
- 1967 నుండి 1969 మధ్య కాలంలో ప్రధానమంత్రి ఇంధిరాగాంధి మరియు మరియు డిప్యూటి ప్రైమ్ మినిస్టర్ మొరార్జీ దేశాయ్.
- 1977 నుండి 1979 కాలంలో ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్. ఉప ప్రధాని చౌదరీ చరణ్‌సింగ్ మరియు జగ్‌జీవన్ రావు.
- 1979 నుండి 1980 వరకు ప్రధాన మంత్రి చరణ్‌సింగ్, ఉప ప్రధాని వై.వి. చౌహాన్
- 1989 నుండి 1990 వరకు ప్రధాన మంత్రి వి.పి. సింగ్, ఉప ప్రధాని దేవేలాల్.
- 1990 నుండి 1991 వరకు ప్రధాన మంత్రి చంద్రశేఖర్, ఉప ప్రధాని దేవేలాల్.
- 2002 నుండి 2004 వరకు ప్రధాన మంత్రి వాజ్‌పేయ్, ఉప ప్రధాని ఎల్.కె. అద్వాని.

నోట్ : ఉప ప్రధాని అనే పదం రాజ్యాంగంలో ప్రస్తావించలేదు.

**భారతదేశ ప్రధానమంత్రులు :**

జవహార్‌లాల్ నెహ్రూ 1947 నుంచి 1964 వరకు : మొదటి ప్రధాని మరియు పదవిలో ఉండగా మరణించిన మొదటి ప్రధాన మంత్రి. ఎక్కువ రోజులు అనగా 16 సంవత్సరాలు 286 రోజులు పనిచేసిన తొలి ప్రధాన మంత్రి. నాలుగు సార్లు ప్రమాణ స్వీకారం చేసిన తొలి ప్రధాన మంత్రి. గుల్జారిలాల్ నందా తాత్కాలిక ప్రధానిగా పనిచేసారు.

లాల్ బహదూర్ శాస్త్రి 1964 నుండి 1966 వరకు : నోట్ : పదవిలో మరణించిన రెండవ ప్రధాన మంత్రి గుల్జారిలాల్ నందా రెండవ సారి తాత్కాలిక ప్రధానమంత్రిగా పనిచేసారు.

శ్రీమతి ఇందిరాగాంధీ : 1966 నుండి 1977 వరకు; 1980 నుండి 1984 వరకు : మొదటి మహిళా ప్రధాన మంత్రి. పదవిలో ఉండగా మరణంచిన మూడవ ప్రధాన మంత్రి. ప్రధాన మంత్రిగా ఎన్నికల్లో

ఓడిపోయిన తొలివారు. రాజ్యసభ సభ్యత్వంతో ప్రధానమంత్రి అయిన తొలివారు. రాజ్యసభ సభయత్వంతో ప్రధాన మంత్రి అయిన రెండవవారు హెచ్.డి. దేవేగౌడ్. రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాన మంత్రి అయిన మూడవ వారు ఐ.కె. గుజ్రాల్. రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాన మంత్రి అయిన నాల్గవ వారు మన్మోహన్ సింగ్.

మురార్జీ దేశాయ్ 1977 నుండి 1979 వరకు : మొదటి కాంగ్రేస్సేతర ప్రధాని.

చౌదరీ చరణ్ సింగ్ : 1979 నుండి 1980 వరకు : తక్కువ రోజులు అనగా 5నెలలు ప్రధాన మంత్రిగా పనిచేసినవారు.

రాజీవ్‌రత్న ఫిరోజ్ గాంధి, అనగా రాజీవ్ గాంధి 1984 నుండి 1989 వరకు : అతి చిన్న వయస్సు అనగా 42 సంవత్సరాలకే ప్రధాన మంత్రి అయినవారు.

విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ : 1989 నుండి 1990 వరకు : అవిశ్వాసం తీర్మాణంలో ఓడిపోయిన తొలి ప్రధానమంత్రి వి.పి. సింగ్. అవిశ్వాస తీర్మాణంలో ఓడిపోయిన రెండవ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయ్. ఈయన ఒక్క ఓటుతో ఓడిపోయారు.

చంద్రశేఖర్ 1990 నుండి 1991 వరకు : ప్రధాన మంత్రిగా పనిచేసారు.

పి.వి. నరసింహారావు, 1991 నుండి 1996 వరకు : దక్షిణ భారతదేశ మరియు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రధాన మంత్రి అయిన తొలివారు.

అటల్ బిహారి వాజ్‌పేయి : 1996లో 13 రోజులు, 1998, 99లో 13 నెలలు, 1999 నుంచి 2004 వరకు మొత్తం 4 1/2 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా వ్యవహరించారు.

హెచ్.డి. దేవేగౌడ : 1996 నుంచి 1987 వరకు

ఐ.కె. గుజ్రాల్ : 1997 నుండి 1998 వరకు

డా॥ మన్మోహన్ సింగ్ : ప్రస్తుతం ప్రధానమంత్రిగా వ్యవహరిస్తున్నారు. అస్సాం రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాన మంత్రి అయినవాడు డా॥ మన్మోహన్ సింగ్.

**పార్లమెంటు :**

రాజ్యాంగంలోని 5వ భాగంలో 2వ అధ్యాయం 79 నుండి 122 వరకు గల నిబంధనలు పార్లమెంటు గురించి పేర్కొంటున్నాయి.

79వ నిబంధన : భారతదేశానికి ఒక కేంద్ర శాసన సభ నిర్మాణ శాఖ ఉంటుంది. దాని పేరు పార్లమెంటు.

పార్లమెంటు = లోక్‌సభ + రాజ్య సభ + రాష్ట్రపతి

80వ నిబంధన : రాజ్యసభ నిర్మాణం గురించి తెలుపుతుంది.

లోక్ సభ నిర్మాణం : దీనిని దిగువ సభ, ప్రజా ప్రతినిధుల సభగా పేర్కొంటారు. 17 ఏప్రిల్ 1952న ఇది ఏర్పాటు అయింది. లోక్‌సభ అశాశ్వత సభ. పదవీ కాలం 5 సంవత్సరాలు. అయిన అది నేషనల్ ఎమర్జెన్సీ

కాలంలో ఒక్క సంవత్సరం చొప్పు ఎంతకాలం అయినా పొడిగించవచ్చు. మరియు మధ్యలో రాష్ట్రపతిచే రద్దు చేయవచ్చు. కావున లోక్‌సభ పదవీ కాలం అనగా ఒక్కసారి అనిశ్చితం అని అర్ధం 56వ రాజ్యాంగ సవరణ చట్టం 1987 ప్రకారం లోక్ సభ గరిష్ట సభ్యుల సంఖ్య 552. రాష్ట్రాల నుండి 530. కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 20. 331వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి చేత ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లు నామినేట్ చేయబడుతారు. లోక్‌సభ కనీస లేదా ప్రస్తుత సభ్యుల సంఖ్య 545.

నోట్ : 530 మంది రాష్ట్రాల నుంచి 13 కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి, 20 ఆంగ్లో ఇండియన్‌లు ఎన్నిక కాబడతారు.

ప్రతి 750000 ప్రజలకు ఒక యం.పి. ప్రాతినిధ్యం వహిస్తారు. లోక్‌సభలో యస్.సి., యస్.టి. లకు రిజర్వేషన్లు కలవు. యస్.సి.లకు 15% అనగా 79 సీటక్లు, యస్.టి. లకు 7% అనగా 41 సీట్లు కలవు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం 2001 ప్రకారం లోక్‌సభ రాష్ట్ర విధాన సభల నియోజకవర్గాల సంఖ్యను 2026 వరకు పునర్విభజన చేయకూడదు. 87వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 ప్రకారం 2001 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పున్‌విభజన చేయాలి. అందుకోసం కుల్‌దీప్ సింగ్ కమీషన్ ఏర్పాటు చేసారు. లోక్‌సభకు దేశంలో అత్యధికంగా యం.పి.లను పంపుతున్న రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్ లోక్‌సభకు దేశంలో అత్యధికంగా యం.పి. లను పంపుతున్న రెండవ రాష్ట్ర మహారాష్ట్ర. లోక్‌సభకు దేశంలో అతి తక్కువ యం.పి.లను పంపుతున్న రాష్ట్రాలు సినామి అనగా సిక్కిం, నాగాలాండ్, మిజోరామ్. లోక్‌సభకు దేశంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికవుతున్న యం.పి.లు 42 మంది. మొట్టమొదటి లోక్‌సభ సభ్యుల సంఖ్య 489. యం.పి. గా ఎన్నిక కావడానికి 17వ నిబంధన ప్రకారం శిక్ష పడి ఉండకూడదు.

**స్పీకర్, డిప్యూటీ స్పీకర్ :**

లోక్‌సభ సభ్యుల తమలో ఒక్కరిని స్పీకర్‌గా మరొకరిని డిప్యూటీ స్పీకర్‌గా సభా కార్యక్రమాల నిర్వహణకు ఎంపిక చేస్తారు. లోక్‌సభ సభ్యులు మరియు డిప్యూటి స్పీకర్ తమ రాజీనామాలను స్పీకర్‌కు సమర్పిస్తారు. స్పీకర్ తన రాజీనామాను డిప్యూటి స్పీకర్‌కు సమర్పిస్తారు. స్పీకర్ మరియు డిప్యూటి స్పీకర్‌లు లోక్‌సభ్యుల చేత తొలగింపు తీర్మాణంలో మొత్తం సభ్యులలో సాధార మెజారిటీతో తొలగించబడతారు. అయితే 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి. స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను తొలగించే తీర్మాణం పై సభలో చర్చ జరుగుతున్నప్పుడు స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉండరాదు. స్పీకర్ ఓటు హక్కును కలిగి ఉండడు. కాని లోక్‌సభలో సమానమైన ఓట్లు వచ్చినపుడు నిర్ణయాకపు ఓటు హక్కు మాత్రం కలిగి ఉంటాడు. సాంప్రదాయం ప్రకారం డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్షం నుండి ఎన్నుకోబడతాడు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయవలసిన అవసరం లేదు.

నోట్ : కాని కొంత మంది నైతిక విలువలకు లోబడి రాజీనామా చేయవచ్చు. అలా అని నీలం సంజీవరెడ్డి తన పార్టీ పదవికి రాజీనామా చేసారు. స్పీకర్ డిప్యూటీ స్పీకర్‌ల పదవీ కాలం 5 సంవత్సరాలు.

నోట్ : లోక్‌సభ రద్దయినచో కొత్త లోక్‌సభ ఏర్పడే వరకు స్పీకర్ పదవి కొనసాగుతుంది.

పానెల్ స్పీకర్ : 1 నుంచి 6గురు ఉంటారు. స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ గాని సభలో లేనప్పుడు సభా

కార్యక్రమాలు ఈ పానల్ స్పీకర్ నిర్వహిస్తాడు. స్పీకర్ పానల్ స్పీకర్‌ను నామినేట్ చేస్తాడు.

స్పీకర్ ముఖ్యాంశాలు : 1919 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం కేంద్ర శాసనసభ నిర్వహణకు గవర్నర్ జనరల్ 1921లో సర్ ఫెడరిక్ వైట్‌ను అధక్షుడిగాను నియమించారు.

నోట్ : స్వాతంత్ర్యము పూర్వం ఇతనిని మొదటి లోక్‌సభ స్పీకర్‌గా పేర్కొంటారు. రెండవ వ్యక్తి అనగా తొలి భారతీయుడు వి.జె. పటేల్. 1950 భారత రాజ్యాంగ చట్టం సభాధ్యక్షుడు అనే పదవికి స్పీకర్ అని నామకరణం చేసింది.

వేతనం 40,000/- భారత సంఘటిత నిధి నుండి దీనిని గ్రహిస్తారు.

పదవిలో ఉండగా జీతభత్యాలు తగ్గించరు. స్పీకర్ అనుమతి లేకుండా లోక్‌సభ సభ్యుడిని అరెస్ట్ చేయరాదు. ఒకవేళ తప్పని పరిస్థితులల్లో అరెస్ట్ చేసినా వెంటనే ఆ విషయాన్ని స్పీకర్‌కు తెలియజేయాలి. స్పీకర్ మహాసభలకు అధ్యక్షత వహిస్తారు.

నోట్: బ్రిటన్‌లో ఒకసారి స్పీకర్ పదవికి ఎన్నికయితే ఇష్టమైనంత కాలం స్పీకర్‌గా కొనసాగవచ్చు. Once Speaker for ever is a speaker.

1947లో రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక పార్లమెంటుగా వ్యవహరించినపుడు మొదటి స్పీకర్ జి.వి. మొళంకర్, మొదట డిప్యూటీ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్. వారిద్దరే మన లోక్‌సభకు మొదటి స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్.

లోక్‌సభలో మొట్టమొదటి ప్రతిపక్షం నాయకుడు వై.వి. చౌహాన్.

నోట్ : లోక్‌సభ లేదా రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు హోదా గుర్తింపబడాలంటే మొత్తం 10% సీట్లు ఉండాలి.

ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ సోమ్‌నాథ్ చటర్జీ. ఈయన వెస్ట్ బెంగాల్‌లోని బోలాపూర్ నియోజకవర్గం నుండి ఎన్నిక అయినారు. లోక్‌సభ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ చరణ్‌జిత్ సింగ్ అదర్వే. ఈయన పంజాబ్‌లోని అఖిల భారత అకాలిదళ్ పార్టీ నుంచి ఎన్నిక అయినాడు. లోక్‌సభ ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు ఎల్.కె. అద్వానీ. 14వ లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.

**స్పీకర్ విధులు :**

లోక్‌సభ కార్యక్రమాల నిర్వహణ ఇతని ప్రథమ బాధ్యత. లోక్‌సభలో నియమ నిబంధనలను సభా సాంప్రదాయలను గుర్తించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాడు. ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఒక్క బిల్లును ద్రవ్య బిల్లు అని ధృవీకరించుటకు నిర్వచించుట. సభ్యులు లోక్‌సభలో ప్రవేశపెట్టి తీర్మాణాలు, వివిధ ప్రశ్నలు ఏ సమయంలో ప్రవేశపెట్టాలి అనేది నిర్ధారించుట. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారి సభ్యత్వాన్ని రద్దు చేయుట. స్పీకర్ ఆధీనంలో లోక్‌సభ సచివాలయం ఉంటుంది. సచివాలయానికి పాలన అధినేత. సెక్రటరి జనరల్ ఆఫ్ లోక్‌సభ పండిట్ ఆచారి. స్పీకర్ లోక్‌సభకు రాజ్యసభకు సంధానకర్తగా వ్యవహరించాలి. స్పీకర్ హోదారీత్యా సాధారణ అవసరాల కమిటి., సభా కార్యక్రమాల సలహా సంఘం, నిబంధనల కమిటీకి అధ్యక్షుడిగా పనిచేస్తారు.

**స్పీకర్ వరుస క్రమం :**

జి.వి. మౌళంకార్ - 1952 - 1956

అనంతశయనం అయ్యంగార్ - 1957 - 1962

హకూం సింగ్ - 1962-1967

నీలం సంజీవరెడ్డి - 1967 - 1969

డా॥ డి.యస్. తిల్లంగ్ - 1969-1975

ఫిలిరామ్ భగవత్ - 1976 - 77

నీలం సంజీవరెడ్డి - 1977లో మార్చి 26 నుంచి జూలై 18 వరకు

హెగ్డె కె.యస్. - 1977 - 1980 వరకు

భలరాంజక్కర్ - 1980 - 1985, 1985 - 1989, ఎక్కువ కాలం పనిచేసిన తొలి స్పీకర్

రభీరే - 1989 - 1991

శివరాజ్ పాటిల్ - 1991 -1996

పి.ఎ. సంగ్మా - 1996 - 1998

జి.యం.సి. బాలయోగి - 1998 నుండి 2002 వరకు, ఈయన ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. పదవిలో మరణించిన తొలివాడు. జి.యం.సి. బాలయోగి.

మనోహర్ జోషి - 2002 నుంచి 2004 వరకు

సోమనాథ్ చటర్జీ - ప్రస్తుతం లోక్‌సభ స్పీకర్‌గా పనిచేస్తున్నాడు.

**భౌతికంగా అతి పెద్ద (5) లోక్‌సభ నియోజకవర్గాలు :**

1) లడక్ 2) భర్మర్ 3) కట్చ్ 4) పశ్చిమ అరుణాచల్ ప్రదేశ్

5) తూర్పు అరుణాచల్ ప్రదేశ్.

**భౌతికంగా అతి చిన్న (5) లోక్‌సభ నియోజకవర్గాలు :**

1) చాందినీ చౌక్ 2) వాయువేకలకత్తా - వెస్ట్ బెంగాల్ 3) దక్షిణ ముంబై - మహారాష్ట్ర

4) వాయువే ముంబై - మహారాష్ట్ర 5) సదరన్ ఢిల్లీ.

**ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డులు :**

ఈ అవార్డులను ఇండియన్ పార్లమెంటరీ గ్రూప్ అందిస్తుంది. అవార్డులను 1995 శివరాజ్ పాటిల్ ప్రారంభించారు. 1991 నుంచి 1996 నుండి ఎన్నికైన వారికి ఇవి అందిస్తున్నారు.

1) 1995లో చంద్రశేఖర్ 2) 1996లో సోమనాథ్ చటర్జీ

3) 1997లో ప్రణబ్ ముఖర్జి 4) 1998లో యస్. జైపాల్ రెడ్డి

5) 1999లో ఎల్.కె. అద్వాని 6) 2000లో అర్జున్ సింగ్

7) 2001లో జశ్వంత్ సింగ్ 8) 2002లో డా॥ మన్మోహన్ సింగ్

9) 2009లో శరద్‌పవార్ 10) 2004లో సుష్మా స్వరాజ్

11) 2005లో చిదంబరం 12) 2006లో మణిశంకర్ అయ్యర్

**రాజ్య సభ నిర్మాణం :**

దీనిని ఏప్రిల్ 3, 1952లో ఏర్పాటు చేసారు. పార్లమెంటు మొదటి సమావేశం మే 13, 1952 80వ నిబంధన రాజ్య సభ గురించి పేర్కొంటుంది. రాజ్యసభ గరిష్ఠ సభ్యుల సంఖ్య 250.

నోట్ : రాష్ట్రాల నుండి 229, 9 కేంద్ర పాలిత ప్రాంతం, 83 ప్రకారం 12 మంది విశిష్ట వ్యక్తులను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.

రాజ్యసభ ప్రస్తుత సభ్యుల సంఖ్య 245. నోట్ : 229 + 4 + 12 = 245

రాజ్యసభకు అత్యధిక సభ్యులను పంపుతున్న మొదటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్. దీనిని నుండి ఎన్నికైన సభ్యుల సంఖ్య 31. రాజ్య సభకు అత్యధికంగా సభ్యులను పంపుతున్న రెండవ రాష్ట్రం మహారాష్ట్ర. దీని నుండి ఎన్నికయిన సంఖ్య 19.

ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకు ఎన్నికయిన సంఖ్య 18. అతి తక్కువ సభ్యులను పంపుతున్న రాష్ట్రాలు ఈశాన్య రాష్ట్రాలలో అస్సాం తప్ప మిగిలినవి. మరియు గోవా ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయా, మిజోరామ్, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, గోవా, పుదుచ్చేరి. ఈ రాష్ట్రాలన్ని ఒక్కొక్క యం.పి.ని పంపుతాయి. లోక్‌సభ మరియు రాజ్యసభకు ఒక్కరిని పంపే రాష్ట్రాలు సినామి. పదవీ కాలం శాశ్వతం. రాజ్యసభలో మొట్టమొదటి అధ్యక్షుడు సర్వేపల్లి రాధాకృష్ణన్. రాజ్యసభలో మొట్టమొదటి ఉపాధ్యక్షులు యస్.వి. కృష్ణమూర్తి. ఈయన ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికయ్యారు. రాజ్యసభలో ప్రస్తుత అధ్యక్షులు అహ్మద్ హామీద్ హన్సారి. రాజ్యసభలో ప్రస్తుత ఉపాధ్యక్షులు రహ్మాన్ ఖాన్. రాజ్యసభలో మొదటి ప్రతిపక్ష నాయకుడు కమలపతి త్రిపాఠి. రాజ్యసభలో ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు జశ్వంత్‌సింగ్.

1. ప్రభుత్వ ఖాతాల సంఘం (Public Accoutns Committee) సిఫారసు 1919 భారత ప్రభుత్వ చట్టము ఏర్పాటు 1921. ఇది అతి పురాతనమైనది. సభ్యుల సంఖ్య 22. అనగా లోక్‌సభలో 15, రాజ్యసభలో 7, పదవీ కాలం ఒక సంవత్సరం.

ఛైర్మెన్ నియామకం : లోక్‌సభ స్పీకర్ నియమిస్తాడు, 1967 నుండి ప్రతిపక్ష నాయకుడిని పి.ఎ.సి.గా నియమిస్తున్నారు.

ప్రధాన నిధి : సి.ఎ.జి. నివేదికలను పరిశీలించడం.

(Estimate Committee) :

సిఫారసు జాన్ ముతాయుడ్ కమిటి ఏర్పాటు 1950, సంఖ్య 30 అతిపెద్దది. అందరూ లోక్‌సభ

సభ్యులై ఉండాలి. పదవీ కాలం ఒక్క సంవత్సరం, ఛైర్మెన్ నియామకం : లోక్‌సభ స్పీకర్ నియమిస్తాడ. ఇది పొదుపును చాటమని సిఫార్సు చేస్తుంది.

ప్రభుత్వ క్రమాల సంఘం లేదా ప్రభుత్వ రంగ సంస్థలపై సంఘం (Committe on Public Undertaking or Committee on corporation, సిఫారసు కృష్ణమీనన్ కమిటి.

నోట్ : లంక సుందరం ప్రశ్న ఆధారంగా ఈ సిఫారసు చేశారు. ఏర్పాటు 1964లో.

సభ్యులు : ప్రారంభం 15 మంది అనగా లోక్‌సభలో 10, రాజ్యసభలో 5.

1974లో దీని లోని సభ్యుల సంఖ్య 22 అనగా లోక్‌సభలో 15 మంది. రాజ్యసభలో 7గురు. వీరి పదవీ కాలం ఒక్క సంవత్సరం. ఛైర్మెన్ నియామకం : లోక్‌సభ స్పీకర్ నియమిస్తాడు. విధి సి.ఎ.జి. నివేదికలను పరిశీలించడం. ప్రభుత్వ రంగ సంస్థల వార్షిక నివేదికలను పరిశీలించడం.

సభ్యుల సౌకర్యాలకు సంబంధించిన కమిటీలు.

1. సాధారణ అవసరాల కమిటి : దీనిని 1954లో ఏర్పాటు చేసారు. స్పీకర్ దీనికి అధ్యక్షుడు, సభ్యులు : 20 మంది.

2. వసతీ సౌకర్యాల కమిటి : ఇందులోని సంఖ్య 12, ఈ కమిటీ యొక్క ప్రధాన విధి గృహ వసతి కల్పించుట.

3. గ్రంథాలయ కమిటి : గ్రంథాలయ సౌకర్యాలను మెరుగు పరుస్తుంది.

4. వేతనాలు, భత్యాలకు సంబంధించిన కమిటి : సభ్యులు 15 అనగా లోక్‌సభలో 10 మంది రాజ్యసభలో 5 గురు. జీతభత్యాలకు సంబంధించిన సూచనలను ఇది అందిస్తుంది.

1) సభ్యుల గైర్హాజరు పై కమిటి :

దీనిలోని సభ్యులు 15 మంది, 60 రోజులు వరుసగా గైర్హాజరు అయితే అతని స్థానం ఖాళీ అయినట్టు ఈ కమిటీ ప్రకటిస్తుంది.

2) సభా కార్యక్రమాలపై సలహాలు ఇచ్చే కమిటీ : ఈ కమిటీలోని సభ్యులు 15 మంది. దీనికి అధ్యక్షుడు స్పీకర్, సభా కార్యక్రమాలకు కాల నిర్ణయక పట్టాలను ఈ కమిటి తయారు చేస్తుంది.

3) ప్రయివేటు సభ్యుల బిల్లులు, తీర్మాణాలపై కమిటి : దీనిలోని సభ్యులు 15 మంది. వీరి కాలపరిమితి ఒక్క సంవత్సరం, ప్రభుత్వం కాకుండా ఇతర సభ్యులు ప్రతిపాదించిన బిల్లులను తీర్మాణాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది.

4) నిబంధన కమిటి : మొత్తం సభ్యుల సంఖ్య 15, అధ్యక్షులు స్పీకర్.

1) అర్జిలపై కమిటి : దీనిలోని సభ్యుల సంఖ్య 15, మంత్రులు సభ్యులుగా ఉండరాదు. భారతీయ పౌరులు ఎవరైనా వ్యక్తిగతంగా లేదా తమ సంఘం ద్వారా లేదా నియోజకవర్గాల ద్వారా ఫిర్యాదులను అర్జీల రూపంలో చేసుకోవచ్చు.

2) సభా హక్కుల సంఘం : దీనిలో సభ్యుల సంఖ్య 15, సభా కార్యక్రమాలను సభా మర్యాదలను ఈ కమిటీ కాపాడుతుంది.

ఎ) ప్రభుత్వ వాగ్దానాలపై కమిటి : దీనిని 1953లో ఏర్పాటు చేసారు. సభ్యుల సంఖ్య 15. మారిషన్ జీన్స్ ప్రకారం ఇది పూర్తిగా భిన్నమైనది.

బి) దత్తశాసన అధికారాలపై కమిటీ : సభ్యుల సంఖ్య 15, పార్లమెంటు పని ఒత్తిడి వలన తగినంత సాంకేతిన పరిజ్ఞానం లేకపోవడం వలన ఈ కమిటీ శాసనాలను స్థూలంగా రూపొందిస్తుంది.

1) PAC 2) ESTIMATION COMMITTEE 3) CPO లేదా CPC

1) శాసన నిర్మాణ అధికారాలు : పార్లమెంటు యొక్క ప్రధాన విధి, చట్టాలను రూపొందించుట. కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితా, అవశిష్ట అధికారాలపై పార్లమెంటు చట్టాలు రూపొందించే అధికారం కలిగి ఉండటం. కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది.

ఉదా : 49,352,356

2) ఆర్థిక అధికారాలు : భారతదేశ ఆర్థిక విధానంను పార్లమెంటు నిర్ణయిస్తుంది. బడ్జెట్ ఆర్థిక బిల్లులను పార్లమెంటు ఆమోదిస్తుంది. పార్లమెంటు ఆమోదం లేనిది ప్రభుత్వం భారత సంఘటిత నిధి నుండి ఒక్క పైసా కూడా ఆర్థిక వనరులకు ఖర్చు చేయలేదు. పన్నులను విధించాలన్న, రద్దు చేయాలన్నా, సవరించాలన్నా పార్లమెంటుకు అధికారం ఉంటుంది. నోట్ : పన్నులను పెంచే అధికారం పార్లమెంటుకు ఉండదు. మంత్రిమండలికి ఉంటుంది.

పార్లమెంటు మహాభియోగ తీర్మాణంతో రాష్ట్రపతిని తొలగిస్తుంది. పార్లమెంటు తొలగింపు తీర్మాణం ద్వారా ఉపరాష్ట్రపతిని తొలగిస్తుంది. సుప్రీం కోర్టు, హై కోర్టు ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులు, ఎన్నికల ప్రధాన అధికారి, పి.ఎ.జి. పార్లమెంటుచే అభిశంసన తీర్మాణం ద్వారా 2/3 వంతు మెజారిటీతో పదవి నుండి తొలగించబడతారు.

రాజ్యాంగ సవరణలను ప్రతిపాదించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది. రాజ్యాంగ సవరణ చేసే విషయంలో పార్లమెంటు రాజ్యాంగ పరిషత్ వలె వ్యవహరిస్తుంది. రాజ్యాంగాన్ని సవరించే ఎక్కువ అధికారం పార్లమెంటుకే కలదు.

నోట్ : రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో రాష్ట్రపతి, పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశమును ఏర్పాటు చేయలేదు.

రాష్ట్రపతిని ఎన్నిక చేసే Electoral College లో పార్లమెంటు ఒక్క అంతర్భాగం. ఉపరాష్ట్రపతిని ఎన్నిక చేసే Electoral College తో పార్లమెంటు ఎన్నిక చేస్తుంది. లోక్‌సభ స్పీకర్,

డిప్యూటీ స్పీకర్ డిప్యూటీ ఛైర్మెన్‌లను పార్లమెంటు ఎన్నిక చేస్తుంది.

ప్రధాని, మంత్రి మండలి తమ శాఖల పట్ల నిర్వర్తను ప్రశ్నించుటకు, నియంత్రించుటకు పార్లమెంటుకు అధికారం కలదు.

క్వశ్చన్ అవర్ :

పార్లమెంటు ప్రారంభమయ్యే మొదటి గంటను క్వచ్ఛన్ అవర్ అంటారు. ఇది 11 నుంచి 12 గంటల వరకు ఉంటుంది. పార్లమెంటు సభ్యులు సంబంధిత మంత్రులను వారు నిర్వర్తించిన విధులు గాను ప్రశ్నలు అడుగగా మంత్రులు సమాధానం ఇవ్వాలి. క్వశ్చన్ అవర్‌లో 3 రకాల ప్రశ్నలు అడుగవచ్చు.

ఎ) నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు : వీటికి మొకికంగా సమాధానం ఇవ్వాలి. అనుబంధపు ప్రశ్నలు వేయవచ్చు.

బి) నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు : వీటికి రాతపూర్వకంగా సమాధానాలు ఉంటాయి. అనుబంధపు ప్రశ్నలు వేయరాదు.

పై రెండింటిని అడగాలనగా కనీసం 100 రోజుల ముందు సూచన చేయాలి.

సి) స్వల్ప వ్యవధి ప్రశ్నలు : అత్యవసర, ప్రజా ప్రాముఖ్యం గల విషయానికి సంబంధించిన ప్రశ్నలు. ఈ రకమైన ప్రశ్నలకు కనీసం 3 రోజుల ముందు సూచన చేయాలి.

నోట్ : నక్షత్రపు గుర్తు గల ప్రశ్న, నక్షత్రపు గుర్తు లేని ప్రశ్న, స్వల్ప వ్యవధి అనేది స్పీకర్ నిర్ణయిస్తాడు.

జీరో అవర్ :

ఈ ప్రశ్నోత్తరాల సమయం తరువాత ఎజెండా ప్రారంభమగును. ఎజెండా అనగా సభా కార్యక్రమాల పట్టిక. ఒక్కొక్కసారి ఎజెండా గ్యాప్ వస్తుంది. దానిని జీరో అవర్ అంటారు. ఈ శూన్య కాలం 12 నుంచి ఒంటి గంట వరకు ఉంటుంది. శూన్య కాలంలో నోటీసు ఇవ్వకుండా ప్రభుత్వానికి ఏ అంశం పైనైనా ప్రశ్నలు అడగవచ్చు. శూన్య కాలం భారత ప్రజాస్వామ్యం యొక్క సృష్టి.

తీర్మాణాలు :

అవిశ్వాస తీర్మాణం : ఈ తీర్మాణాన్ని లోక్‌సభలోనే ప్రవేశపెట్టాలి. 50 మంది సభ్యుల మద్దతు కావాలి. తీర్మాణానికి కారణం అనవసరం. ముఖ్యంగా దీనిని ప్రతిపక్షం ప్రవేశపెడుతుంది. దీని ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వాన్ని పడగొట్టడం. అవిశ్వాస తీర్మాణానికి అనుమతి ఇవ్వాలా, వద్దా అనేది స్పీకర్ నిర్ణయిస్తాడు. అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టిన తరువాత చర్చ జరుగుతుంది. చర్చ తర్వాత ఓటింగ్ ఉంటుంది. ఓటింగ్‌లో ప్రభుత్వ ఓడిపోతే ఖచ్చితంగా రాజీనామా చేయాలి.

దీనిని కూడా లోక్‌సభలో ప్రవేశపెట్టాలి. 50 మంది సభ్యుల మద్దతు కావాలి. ఈ తీర్మాణాన్ని స్పీకర్ అనుమతించాలి. ఈ తీర్మాణం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వాన్ని విమర్శించడం. దీనికి కారణం

అనవసరం. దీనిని ఒక మంత్రి లేదా ఇద్దరు మంత్రులు లేదా మొత్తం మంత్రిమండలి పై ప్రవేశపెట్టవచ్చు. తర్వాత ఓటింగ్ ఉంటుంది. ఓటింగ్‌లో ప్రభుత్వం ఓడిపోతే రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. అనగా ఇది కేవలం నైతిక బాధ్యత.

ఒక ప్రజా ప్రాముఖ్యత కలిగిన హఠాత్తు సంఘటన లేదా ఆకస్మిక విషయాన్ని గూర్చి చర్చించడానికి స్పీకరు అనుమతితో వాయిదా తీర్మాణాన్ని ప్రవేశపెట్టవచ్చు. ఈ తీర్మాణాన్ని 50 మంది సభ్యుల మద్దతు కావాలి. అయితే ఓటింగ్ ఉండదు.

ప్రజా ప్రాముఖ్య కలిగిన ఒక సమస్యను అత్యవసరంగా చర్చించడానికి ఈ సావధాన తీర్మాణాన్ని ప్రవేశపెడతారు. దీనిని ప్రవేశపెట్టాలి అనగా కనీసం ఇద్దరు సభ్యులు స్పీకరుకు కనీసం ఒక గంట ముందు నోటీసు ఇవ్వాలి. స్పీకరు అనుమతిస్తే 2 1/2 గంటల చర్చ ఉంటుంది. అప్పుడు సంబంధిత మంత్రి ప్రకటన చేయాల్సి ఉంటుంది.

సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇవ్వకున్నా తప్పుడు సమాచారం ఇచ్చిన సభ్యుల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా సభా హక్కుల తీర్మాణం ప్రవేశపెట్టడం జరుగుతుంది.

ఏదైనా ఒక సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి సంబంధించినది. సభ్యులు మూడు రోజుల ముందు స్పీకరుకు నోటీసు ఇవ్వాలి. ఈ చర్చ సోమ, బుధ, శుక్రవారాలలో మాత్రమే ఉంటుంది.

**Point of Order :**

శాసన సభలో సభ్యుల ప్రసంగం సభ నియమాలను ఉల్లంఘించినపుడు ఎవరైనా సభ్యుడు Point of Order ను లేవనెత్తవచ్చును. అయితే దీనిని అనుమతించాలా వద్దా అనేది స్పీకరు నిర్ణయిస్తాడు.

పార్లమెంటు సమావేశాల గడువు సమయం సమీపించగా ఆమోదం పొందాల్సిన బిల్లుల సంఖ్య అధికంగా ఉన్నప్పుడు అన్ని బిల్లులను పరిశీలించి ఆమోదం సాధ్యం కాదు. అటువంటి పరిస్థితులలో సమాపాన తీర్మాణం చేసి బిల్లును మూకుమ్మడిగా ఆమోదిస్తారు. దీనిని బిల్లును గిలిటం చేయటం అంటారు.

ఏ కారణం చేతనైనా మార్చి 31లోపు పూర్తిస్థాయి బడ్జెటును ఆమోదించడానికి వ్యవధి చాలనప్పుడు ప్రభుత్వం తాత్కాలిక బడ్జెటును ప్రవేశపెట్టి పార్లమెంటు ఆమోదం పొందుతుంది. దీని మూలంగా ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే నూతన ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ శాఖలు తాత్కాలికంగా అవసరాలను తీర్చుకొనే నిమిత్తం అడ్వాన్సుగా ఖర్చు చేసే అధికారం ఆ తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్

ఆమోదించే సందర్భంలో వాటిని క్రమబద్ధం చేస్తారు.

ప్రభుత్వం పార్లమెంటు ఆమోదం కోరుతూ సమర్పించిన బడ్జెటు మొత్తంలో తగ్గింపును కోరుతూ చేసే ప్రతిపాదనలు కోత తీర్మాణాలు అంటారు. వీటికి స్పీకరు అనుమతిని ఇవ్వాలి.

ఎ) పొదుపు కోత (Economic Cut Motion ) :
ప్రభుత్వం చేసిన బడ్జెట్ మొత్తాన్ని కొంత మేరకు తగ్గించమని చేసే ఒక కోత తీర్మాణం.

బి) టోకెన్ కోత (Token Cut Motion) :
కోరిన మొత్తాన్ని 100% తగ్గించమని అర్థం.

సి) విధాన కోత (Policy Cut Motion) :
కోరిన మొత్తాన్ని ఒక శాతానికి తగ్గించమని అర్థం.

రాజ్య సభ ప్రత్యేక అధికారాలు : 1) రాజ్య సభ లోక్‌సభతో సమానంగా అధికారాలు కలిగి ఉంటుంది. ఒక ఆర్థిక అధికారాలు మినహాయిస్తే అంతేకాకుండా క్రింది అధికారాలను కూడా చెలాయిస్తుంది. 289 నిబంధన ప్రకారం రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టాలను రూపొందించాలగా ముందుగా రాజ్యసభకు 2/3 వంతు మెజారిటీతో ఒక తీర్మాణాన్ని ఆమోదించాలి.

2) 312వ నిబంధన ప్రకారం నూతన అఖిల భారత సర్వీసులను పార్లమెంటు ఏర్పాటు చేయాలి అనగా ముందుగా రాజ్యసభ 2/3 వంతు మెజారిటీతో ఒక తీర్మాణమును ఆమోదించాలి.

3) 67 (బి) ప్రకారం ఉప రాష్ట్రపతి తొలగింపు తీర్మాణం ముందుగా రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి.

4) 356, 356, 360 ప్రకారం అత్యవసర పరిస్థితులు విధించినపుడు లోక్‌సభ రద్దయితే రాజ్యసభ ఆమోదం మేరకు అవి అమలులోకి వస్తాయి.

లోక్ సభ ప్రత్యేక అధికారాలు మరియు ఆర్థిక అధికారాలు :

40వ ఆర్టికల్ అనుసరించి ద్రవ్యబిల్లును కేవలం లోక్‌సభలోనే ముందుగా ప్రవేశపెట్టాలి. ద్రవ్య బిల్లుకు రాష్ట్రపతికి పూర్వ అనుమతి కావాలి. ఒక బిల్లుకు సాధారణ బిల్లా? ద్రవ్య బిల్లా? అని స్పీకరు నిర్ణయిస్తారు. ద్రవ్య బిల్లును లోక్‌సభ ఆమోదించినపుడు రాజ్యసభ ఆమోదానికి పంపగా రాజ్యసభ 14 రోజుల తర్వాత తన ఆమోద ముద్రను వేయాలి. లేనట్లయితే లోక్‌సభ ఆమోదంతో రాష్ట్రపతి ఆమోదముద్ర పొందుతుంది.

నోట్ : ద్రవ్యబిల్లు లేదా ఆర్థిక విషయంలో రాష్ట్రపతి ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయలేరు.

# సుప్రీమ్ కోర్టు

రాజ్యాంగంలోని 5వ భాగం 4వ అధ్యాయం 124 నుంచి 147 వరకు నిబంధనలు సుప్రీం కోర్టు గురించి పేర్కొంటున్నాయి. భారతదేశంలో సుప్రీంకోర్టు రెగ్యులేటింగ్ చట్టం 1773 ప్రకారం 1774లో కలకత్తా నగరంలో స్థాపించారు. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం ఢిల్లీలో ఒక ఫెడరల్ కోర్టు స్థాపించడింది. ఈ ఫెడరల్ కోర్టు స్థానంలో ప్రస్తుతం సుప్రీం కోర్టు ఏర్పాటైంది. మన సుప్రీం కోర్టు 1950 భారత రాజ్యాంగ చట్టం ప్రకారం ఏర్పాటైంది. న్యాయమూర్తుల సంఖ్య ప్రారంభంలో 7 ప్రధాన న్యాయమూర్తులతో కలిపి 8. ప్రస్తుతం న్యాయమూర్తుల సంఖ్య 25. ప్రధాన న్యాయమూర్తితో కలిపి 26.

నోట్ : ఈ న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంటు ఒక చట్టం ద్వారా పెంచవచ్చు లేదా తగ్గించవుచ్చ.

1. 1950లో 8 నుండి 11కు పెంచారు.
2. 1960లో 11 నుండి 14కు పెంఛారు.
3. 1977లో 14 నుండి 18కు పెంచారు.
4. 1985లో 18 నుండి 26కు పెంచారు.

1. భారతీయ పౌరసత్వం కలిగి ఉండాలి.
2. 5 సంవత్సరాలు హై కోర్టు న్యాయమూర్తిగా లేదా 10 సంవత్సరాలు హై కోర్టు న్యాయవాదిగా పని చేసి ఉండాలి.
3. రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ న్యాయశాస్త్రకోవిదుడై ఉండాలి.

సుప్రీంకోర్టు ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు.

నోట్ : ప్రధాన న్యాయమూర్తి విషయంలో సుప్రీం కోర్టు, ఇతర న్యాయమూర్తులను మరియు హై కోర్టు ప్రధాన న్యాయమూర్తులను రాష్ట్రపతి సంప్రదిస్తారు. ఇతర న్యాయమూర్తుల విషయంలో సుప్రీం కోర్టు ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తుల రాష్ట్రపతి సంప్రదిస్తారు.

సుప్రీం కోర్టులో సీనియర్ వ్యక్తిని ప్రధాన న్యామూర్తిగా నియమించడం ఒక సంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని 1973తో తొలిసారిగా ఉల్లంఘించారు.

ఉదా : జస్టిస్ ఎ.ఎన్. రే సీనియారిటీలో 4వ స్థానంలో ఉంటే అతనిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. 1978లో కూడా సీనియారిటీలో 2వ స్థానంలో ఉన్న యం.హెచ్. బేగ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

పదవీ కాలం : 65 సంవత్సరాల వయస్సు వరకు పదవిలో కొనసాగుతారు.

తొలగింపు : ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులు పార్లమెంటుచే అభిశంసన తీర్మాణంతో 2/3 మెజారిటీతో పదవి నుండి తొలగిస్తారు.

నోట్ : అధికారికంగా పార్లమెంటు సలహా మేరకు రాష్ట్రపతిచే తొలగించబడతారు. ఇప్పటి వరకు ఎవరు తొలగించబడలేదు. వి. రామస్వామి పై అభిశంసన తీర్మాణం ప్రవేశపెట్టినా అది వీగిపోయింది.

వేతనం : ప్రధాన న్యాయమూర్తికి 33 వేలు నెలకి, ఇతర న్యాయమూర్తులకు 30 వేలు నెలకు ఈ జీత భత్యాలను భారత సంఘటిత నిధి నుండి గ్రహిస్తారు. I.T. ఉండదు. జీత భత్యాలకు రాజ్యాంగ భద్రత ఉంటుంది.

ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులు పదవీ విరమణ తరువాత సుప్రీం కోర్టులో గాని, హై కోర్టులో గాని న్యాయవాద వృత్తిని చేపట్టరాదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో అనగా విదేశీ రాయబారులుగా, విశ్వవిద్యాలయాలకు వి.సి. గా కేంద్రంలో మంత్రులుగా, విచారణ సంఘం అధ్యక్షులుగా నియమించబడుతున్నారు. దీనికి గల కారణం రాజ్యాంగం రాసిన మెజారిటీ సభ్యులు న్యాయమూర్తులే. భారత రాజ్యాంగం న్యాయవాదుల స్వర్గం ఐవర్ జెన్నింగ్స్, సంస్కరణకర్త. సుప్రీం కోర్టు రాజ్యాంగం పట్ల నిబద్ధ న్యాయశాఖగా వ్యవహరిస్తూ సంరక్షణకర్తగా పనిచేస్తుంది.

ఒరిజినల్ ప్రారంభ ప్రాథమిక విచారణ అధికారి పరిధి. 131వ ఆర్టికల్ సుప్రీం కోర్టు కింది విషయాలలలో మాత్రమే ప్రాథమిక విచారణ అధికారాన్ని కలిగి ఉంటుంది.

ఎ) కేంద్ర జాబితాలోని అంశాలపై ఏర్పడే వివాదాలు.

బి) కేంద్ర రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలు

సి) రాష్ట్ర జాబితాలోని అంశాలపై ఏర్పడే వివాదాలు.

నోట్ : 262 (2) నిబంధన ప్రకారం నదీ జలాలకు సంబంధించి పార్లమెంటు చట్టాలను రూపొందించి వాటిపై వాఖ్యానించే న్యాయసమీక్ష అధికారం కోర్టులకు ఉండదు.

డి) భారత ప్రపంచ విదేశాలతో కుదుర్చుకున్న అవాదులకు సంబంధించిన వివాదాలు.

1) ప్రాథమిక హక్కు అమలుకు సంబంధించిన వివాదాలు.

2) అప్పీల్ల విచారణ అధికార పరిధి : హై కోర్టు ఇచ్చే తీర్పులపై సుప్రీం కోర్టు అప్పీల్లను స్వీకరించవచ్చు. అయితే వాటికి హై కోర్టు అనుమతి ఉండాలి. ఒకవేళ హై కోర్టు అనుమతి నిరాకరిస్తే సుప్రీం కోర్టు 136 నిబంధన ప్రకారం ప్రత్యేక అనుమతి వివాదాల రూపంలో వాటిని స్వీకరించవచ్చు.

132వ ప్రకారం రాజ్యాంగ పరమైన అనగా నిబంధనలకు అర్థం వచ్చే వివాదాలు.

133 ప్రకారం సివిల్ వివాదాలు

నోట్ : కేవలం ఆస్తికి సంబంధించి తగాదా ఉండాలి, ఆస్తి విలువ ఒక లక్ష పై ఉండాలి.

134 ప్రకారం క్రిమినల్ వివాదాలు

నోట్ : 1) క్రింది స్థాయి న్యాయస్థానంలో ఒక వ్యక్తి నేరస్తుడు కాదని పరిగణించిన సందర్భంలో హై

కోర్టు అతిన్న దోషిగా నిర్ధారన చేసి శిక్ష విధించినప్పుడు 27 క్రింది న్యాయస్థానంలో విచారణ జరుగుతున్నపుడు, ఆ వివాదాన్ని హై కోర్టు తన పరిధిలోనికి తీసుకొని విచారించి మరణ శిక్ష విధించినప్పుడు.

సలహా రూపక విచారణ అధికార పరిధి : 143 ఆర్టికల్

నోట్ : దీని గురించి రాష్ట్రపతితో చెప్పడం జరిగింది.

4) Court of Record : 129వ ఆర్టికల్, సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను రికార్డుల రూపంలో భద్రపరిచి ఉంచుతుంది. వాటిని Court of Record అని అంటారు. ఇవి ఆయా వివాదాలలో మార్గదర్శక సూత్రాల వలె మిగిలిన న్యాయస్థానాలు అనుకరిస్తాయి. కావున వీటిని Court of Record అని అంటారు. ఈ కోర్ట్ ఆఫ్ రికార్డ్ ధిక్కారణ కోర్టు ధిక్కారణ నేరం క్రింద పరిగణిస్తారు.

సుప్రీం కోర్టు ప్రభుత్వం ఏర్పాటు చేసే వివిధ విచార సంఘాలకు అధ్యక్షత వహించి ఆయా వివాదాలకు సంబంధించి ప్రాథమిక సమాచారం సేకరించి ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారు.

ఉదా : ఇందిరాగాంధి హత్య కేసును దక్కర్ కమీషన్, రాజీవ్ గాంధీ హత్యకేసును జైన్ అండ్ వర్మ కమీషన్.

కేంద్ర రాష్ట్ర సంబంధం గల అధ్యయనానికి సంబంధించి సర్కారియా కమీషన్.

ప్రాథమిక హక్కుల సంరక్షణ, 32వ ఆర్టికల్

న్యాయ సమీక్ష అధికార 13వ ఆర్టికల్

పార్లమెంటు, రాష్ట్ర శాఖలు దీనికి విరుద్ధంగా చట్టాలు రూపొందిస్తే అవి రాజ్యాంగానికి వ్యతిరేకమైనవి అని తీర్పు చెప్పే అధికారమే న్యాయ సమీక్ష అధికారం అంటారు. కేంద్ర మరియు రాష్ట్ర కార్యనిర్వాహక శాఖలు రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా ఆయా చర్యలు కలిగి ఉంటే వాటిని చట్ట వ్యతిరేకమైనవి అనే తీర్పు చెప్పే అధికారం న్యాయ సమీక్ష అధికారం.

సుప్రీం కోర్టు దేశంలో అన్ని న్యాయ వ్యవస్థల కన్నా ఉన్నతమైనది. హై కోర్టు ఇతర స్థానాలు పని తీరును నియంత్రిస్తుంది. దేశంలో న్యాయవాద వృత్తికి సంబంధించి నియమ నిబంధనలను రూపొందిస్తుంది. రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి రెండు పదవులు ఖాళీ అయినపుడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛాన్సలర్‌గా పనిచేస్తాడు. సుప్రీం కోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి హరిలాల్ జె. ఖానియా, ఎక్కువ రోజులు పని చేసినవారు వై.వి. చంద్రచూర్.

తక్కువ రోజులు పనిచేసినవారు డా॥ కె. నాగేంద్రసింగ్. ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.జి. బాలకృష్ణన్.

నోట్ : దేశంలో దళిత ప్రధాన న్యాయమూర్తి సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన మహిళ 'మీరాసాహెబ్

ఫతేయా బీబి!' జస్టిస్ పి.ఎన్. భగవతీ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న కాలంలో ప్రజా ప్రయోజనాల వాద్యం ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ భావన అమెరికాలో జనించింది. దీని ద్వారా తమకు తాముగా వారికి జరిగిన అన్యాయం పై న్యాయ స్థానాలకు నివేదించుకోలేని వారు తరుపున వ్యక్తులు, సంస్థలు న్యాయం కోసం కృషిచేస్తాయి.

రాజ్యాంగంలోని 6వ భాగం. 6వ అధ్యయనం నందు 152 నుండి 237 వరకు గల నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం గూర్చి పేర్కొంటాయి. 6వ భాగం 1వ అధ్యాయం 152 నిబంధన రాష్ట్ర ప్రభుత్వ నిర్వచనం గురించి పేర్కొంటుంది.

నోట్ : జమ్మూ కాశ్మీర్ తప్ప మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు 27 గురించి పేర్కొంటుంది.

రాజ్యాంగంలోని 6వ భాగం 2వ అధ్యాయం నందు 153 నుంచి 161 వరకు నిబంధనలు గవర్నర్ గురించి పేర్కొంటాయి.

నోట్ : గవర్నర్ వ్యవస్థకు 1935 భారత ప్రపంచ చట్టం నుండి గ్రహించగా గవర్నర్ నియామకంను కెనడా రాజ్యాంగం నుంచి గ్రహించరు.

153 ప్రకారం ప్రతీ రాష్ట్రానికి ఒక గవర్నర్ ఉంటారు. ఆయనే రాష్ట్రాధినేత, రాష్ట్ర ప్రథమ పౌరుడు.

నోట్ : 75వ రాజ్యాంగ సవరణ చట్టం 1957 ప్రకారం ఒక రాష్ట్ర గవర్నర్ రెండు లేదా ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేస్తారు.

154 ప్రకారం రాష్ట్ర సమస్త కార్యనిర్వాహక అధికారాలు, గవర్నర్‌కు చెందుతాయి. అనగా గవర్నర్ రాష్ట్ర కార్యనిర్వాహక అధికారి.

నోట్ : 163 (1) ప్రకారం గవర్నర్ తన అధికార బాధ్యతల నిర్వహణలు సలహా సహకారం అందించుటకు సి.యం. నేతృత్వంలోని మంత్రి మండలి ఉంటుంది. అనగా గవర్నర్ నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి, వాస్తవ అధికారాల్ని సి.యం. లేదా మంత్రిమండలి చెలాయిస్తుంది.

155 ప్రకారం గవర్నర్ నియామకం : రాష్ట్రపతి నియమిస్తాడు.

156 ప్రకారం పదవీ కాలం 5 సంవత్సరాలు అయినా రాష్ట్రపతి అయినా రాష్ట్రపతి విశ్వాసం మేరకు లేదా అభీష్టం మేరకు పదవిలో కొనసాగుతారు.

157 ప్రకారం అర్హతలు

158 ప్రకారం గవర్నర్ పదవి లేదా షరతులు లేదా జీతభత్యాలు

159 ప్రకారం పదవీ ప్రమాణ స్వీకారం

160 ప్రకారం గవర్నర్ అత్యవసర పరిస్థితులను నిర్వర్తించాల్సిన విధులకు సంబంధించి రాష్ట్రపతి గతిన ఉత్తర్వులను జారీ చేస్తారు.

161 గవర్నర్ క్షమాభిక్ష, అధికారాలు, రాజీనామాలు రాష్ట్రపతికి సమర్పించాలి.

1. కార్యనిర్వాహణ అధికారాలు : గవర్నర్ రాష్ట్ర నిర్వాహణ అధికారి, ఈ అధికారాలను చలాయించ్ఛడానికి గవర్నర్ మంత్రిమండలి నియామకం చేస్తారు. 165 ప్రకారం అడ్వకేట్ జనరల్‌ను నియమిస్తారు. 316 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల కమీషన్ అధ్యక్షులు సభ్యులను నియమిస్తాడు.

నోట్ : దీనినే రాష్ట్రపతి తొలగిస్తారు. బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని యస్.టి. సంక్షేమం కోసం ట్రైబల్ మంత్రిని నియామకం చేయాలి.

105 రాజ్యాంగ సవరణ చట్టం బిల్లు ప్రకారం బీహార్ రాష్ట్రానికి గిరిజన అభివృద్ధికి మంత్రిని నియమించకుండా చత్తీస్‌గడ్ మరియు జార్ఖండ్ రాష్ట్రాలకు గిరిజన అభివృద్ధి మండలిని నియమించాలని పేర్కొంటుంది.

రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థ అధ్యక్షుడు, సభ్యులను నియమిస్తారు. 243 (జె) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘంను నిమిస్తారు.

243 (కె) ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘంను నియమిస్తారు.

రాష్ట్రానికే అధికార భాషా సంఘంను గవర్నర్ నియమిస్తాడు. ప్రస్తుత అధ్యక్షుడు ఎ.బి.కె. ప్రసాద్.

రాష్ట్ర యూనివర్శిటీలకు వి.సి.లను రాష్ట్ర యూనివర్శిటీలకు వి.సి.లను గవర్నర్ స్వతహాగా రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఛాన్స్‌లర్‌గా వ్యవహరిస్తారు.

356 ప్రకారం పి.ఆర్. కాలంలో గవర్నర్ నిజమైన కార్యనిర్వాహణ అధికారిగా వ్యవహరిస్తారు.

168 ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర శాసన సభ నిర్వహణ అనగా గవర్నర్ + విధాన పరిషత్ + విధాన సభతో కలిసి ఉంటుంది. గవర్నర్ రాష్ట్ర శాసన నిర్వహణ శాఖకు సమావేశాలకు ఆహ్వానిస్తారు. వాటిని దీర్ఘకాలం వాయిదా వేసారు. విధాన సభకు మాత్రమే సి.యం. సలహా మేరకు రద్దు చేసారు. గవర్నర్ ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశం ప్రారంభిస్తారు. సాధారణ ఎన్నికల అనంతరం మొదటి సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తారు. రాష్ట్ర శాసన నిర్మాణ సమావేశాలకు తన సందేశాలను పంపవచ్చు. రాష్ట్ర శాసన నిర్మాణ సమావేశాలకు తన సందేశాలను పంపవచ్చు. రాష్ట్ర గవర్నర్ రాష్ట్రంలో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు.

200 ప్రకారం రాష్ట్ర వాసన నిర్వహణ శాఖను ఆమోదించిన బిల్లు గవర్నర్ ఆబోదతంతో చట్టం అవుతుంది. ఒక్కసారి గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపవచ్చు. అప్పుడు 201 నిబంధన ప్రకారం ఆమోదించే లేదంటే తిరస్కరించే అధికారం కలిగి ఉంటాడు. 213 ప్రకారం రాష్ట్ర శాసన నిర్వాహణ సమావేశం లేనప్పుడు సాధారణ పరిపాలనా నిర్వహణకు అన్యాదేశాలకు జారీ చేసే అధికారాన్ని కలిగి ఉంటాడు. వీటిని శాసన సభ సమావేశమైన 6 వారంలో ఆమోదించాలి లేదా అవి రద్దు అవుతాయి.

నోట్ : ఒక్క ఆర్డినెన్స్ యొక్క జీవిత కాలం 1) శాసన నిర్మాణ శాఖ సమావేశం అయిన 6 వారాలు 2) 6 నెలలు 6 వారాలు 3) 7 1/2 నెలలు 4) 222 రోజులు

333 ఆర్టికల్ : విధాన సభకు ఒక ఆంగ్లో ఇండియన్‌ను నామినేట్ చేస్తారు.

నోట్ : ప్రస్తుత ఎ.పి. ఆంగ్లో ఇండియన్ కిష్టియానా మోజెస్.

171 ఆర్టికల్ : గవర్నర్ విధాన పరిషత్‌కు 1/6 వంతు విశిష్ట వ్యక్తులను నామినేట్ చేస్తారు.

ఆర్థిక బిల్లులు బడ్జెట్ విధాన సభలో ప్రవేశపెట్టాలంటే గవర్నర్ పూర్వ అనుమతి కావాలి. పై బిల్లులో గవర్నర్ పునః పరిశీలనకు పంపగా ఆలస్యం చేయక వెంటనే ఆమోద ముద్ర వేయాలి.

243 (1) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘం గవర్నర్ నియమిస్తారు.

సి.ఎ.జి. తన నివేదికను రాష్ట్రానికి సంబంధించి గవర్నర్‌కు సమర్పిస్తారు. గవర్నర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సంగర్పితడ నిధి రాష్ట్ర ఆగంతక నిధి ఉంటాయి.

161 ఆర్టికల్ న్యాయాధికారాలు : రాష్ట్రంలోని హై కోర్టు, దిగువ కోర్టులు ఒక వ్యక్తికి శిక్షను విధించగా వాటిని గవర్నర్, పార్టన్ Communication Remation Rispite Deprive లాంటి అందించి క్షమాభిక్ష పెట్టవచ్చు.

నోట్ : మరణశిక్ష, సైనిక శిక్షలను మాత్రం గవర్నర్ క్షమాభిక్ష ప్రసాదించలేడు. హై కోర్టు ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులచే పదవి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. హై కోర్టు సలహాతో జిల్లా న్యాయమూర్తులను, క్రింది స్థాయి న్యాయమూర్తులను నియమిస్తారు.

1) C.M. నియామకం : విధాన సభలో ఏ పార్టీకి లేదా కూటమికి స్పష్టమైన మెజారిటీ రానప్పుడు C.M. నియామకం గవర్నరు విచక్షణ అధికారం.

2) మంత్రిమండలిని రద్దు చేయుట : మంత్రిమండలి విధాన సభలో మెజారిటి కోల్పోయారని గవర్నరు భావిస్తే వారిని బర్తరఫ్ చేస్తారు.

3) విధాన సభను అర్థతరంగా రద్దు చేసే అధికారం గవర్నరు విచక్షణాధికార. రాష్ట్రంలో P.R. విభజించమని సిఫారసు చేసే అధికారం గవర్నరు సొంతం 201 ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర శాసననిర్మాణశాఖను ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపడం గవర్నరు విచక్షణాదికారం. ప్రతి 15 రోజుల కొకసారి రాష్ట్రపతి భద్రతకు సంబంధించిన నివేదికను రాష్ట్రపతికి పంపుతారు.

నోట్ : ఏదైనా ఒక అంశం గవర్నరు విచక్షణ పరిధిలోకి వస్తుందా? రాదా? అనేది గవర్నరు నిర్ణయిస్తాడు. ఈ అంశం పై న్యాయస్థానాలు ఫిర్యాదు చేయుటకు వీలు లేదు.

6) గవర్నరు కేంద్ర రాష్ట్రాల మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తాడు.

# 6. ముఖ్యమంత్రి - మంత్రిమండలి

రాజ్యాంగంలోని 6వ భాగం 2వ అధ్యాయం 163,164,167 వరకు గల నిబంధనలు రాష్ట్ర ముఖ్యమంత్రిని గూర్చి రాష్ట్ర మంత్రిమండలిని గూర్చి పేర్కొంటున్నాయి. 154వ నిబంధన ప్రకారం రాష్ట్ర గవర్నరు రాష్ట్ర ప్రధాన కార్యనిర్వాహణాధికారి 163 (1) ప్రకారం గవర్నరు అధికార బాధ్యతల నిర్వహణలో సలహా సహకారాలను అందించడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక మంత్రిమండలిని ఏర్పాటు చేశారు. 163 (2) ప్రకారం ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి పదవీ కాలం మరియు తొలగింపు ముఖ్యమంత్రి, మంత్రి మండలి పదవీకాలం గవర్నరు విశ్వాసం మేరకు లేదా విధాన సభ విశ్వాసం మేరకు పదవిలో కొనసాగుతారు.

తొలగింపు : ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలిని క్రింది కారణాలకు గాను పదవి నుండి తొలగించవచ్చు.

ఎ) విశ్వాస తీర్మాణం తొలగించవచ్చు.

బి) అవిశ్వాస తీర్మాణం వీగిపోయినపుడు.

సి) ఆర్థిక బిల్లును విధానసభ తిరస్కరించినపుడు

డి) బడ్జెటును విధాన సభ తిరస్కరించినపుడు

ఇ) ప్రభుత్వ బిల్లును శాసనసభ తిరస్కరించినపుడు

ఎఫ్) కోత తీర్మాణాలు నెగ్గినపుడు

జి) ఒక ప్రైవేటు సభ్యుడు ఒక బిల్లును ప్రవేశపెట్టగా ప్రభుత్వం వ్యతిరేకించగా శాసన నిర్మాణ శాఖ దానిని తిరస్కరించినపుడు.

ఎచ్) గవర్నరు ప్రసంగం పై దన్యవాద తీర్మానం ఓడిపోయినపుడు 164 (1) ప్రకారం విధాన సభలో మెజారిటీ పార్టీ లేదా కూటమి నాయకున్ని గవర్నరు ముఖ్యమంత్రిగా నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహామేరకు మంత్రిమండలిని కూడా గవర్నరు నియమిస్తారు.

164 (2) ప్రకారం మంత్రిమండలి వ్యక్తిగతంగా గవర్నరుకు బాధ్యత వహిస్తుంది. 164 (3) ప్రకారం మంత్రిమండలి సమిష్టిగా విధానసభకు బాధ్యత వహిస్తుంది. 164 (4) ప్రకారం మంత్రిమండలిచే గవర్నరు ప్రమాణ స్వీకారం చేయిస్తాడు. 164 (5) ప్రకారం మంత్రిమండలిలోని సభ్యుడు విధానసభలో లేదా విధాన పరిషత్తులో సభ్యత్వం కలిగి ఉండాలి. లేదా 6 నెలల లోపు సభ్యత్వాన్ని సంపాదించాలి. లేదా తన పదవికీ రాజీనామా చేయాలి. 164 (6) ప్రకారం మంత్రిమండలి జీతభత్యాలను రాష్ట్ర శాసనసభ నిర్మాణ శాఖ నిర్ణయిస్తుంది. 165 ప్రకారం అడ్వకేట్ జనరల్ గూర్చి తెలుపుతుంది. 166 ప్రకారం రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ అధికార పరిధిని విస్తృత పరుస్తుంది. 167 ముఖ్యమంత్రి గవర్నరుకు మరియు మంత్రిమండలికి సంధానకర్తగా వ్యవహరిస్తాడు.

మంత్రిమండలిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

1) క్యాబినేట్ మినిస్టర్స్ అనగా అధికార హోదా

2) స్టేట్ మినిస్టర్స్ అనగా రెండవ అధికారం హోదా

3) డిప్యూటీ మినిస్టర్స్ అనగా మూడవ అధికార హోదా

రాజ్యాంగరీత్యా రాష్ట్రమండలి అందరూ సమానులుగా భావించబడతారు. రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినేట్‌కు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడు. క్యాబినేట్ సమావేశాలు ఎప్పుడు ఎక్కడ నిర్వహించాలి. ఏ విషయాలు చర్చించాలి అనేది ముఖ్యమ,త్రి నిర్ణయిస్తారు. 91వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ప్రకారం రాష్ట్ర మంత్రిమండలి గరిష్ట సభ్యుల సంఖ్య రాష్ట్ర విధానసభలో 15%నికి మించకూడదు.

నోట్: చిన్న రాష్ట్రాలలో 12 శాతం లోపు ఉండాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ ఖాళీ ఏర్పడితే రాష్ట్రమంత్రిమండలి రద్దు అగును. ముఖ్యమంత్రి సలహా మేరకు గవర్నరు విదాన సభను రద్దు చేయుదురు. ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు. ఈయన 1953 అక్టోబరు 1 నుండి 1954 నవంబరు 15 వరకు ఆంధ్రదేశానికి మొదట ముఖ్యమంత్రిగా పనిచేసాడు. ఆంధ్రరాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి బెజవాడ గోపాల్‌రెడ్డి 1955 మే 28 నుంచి 1956 అక్టోబర్ 31 వరకు హైదరాబాద్ రాష్ట్ర మొదటి మరియు చివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, హైదరాబాద్ రాష్ట్రా రాజ ప్రముఖ్ మోర్ ఉస్మాన్ అలీఖాన్ 1949 నుంచి 1956 వరకు ఆంధ్రప్రదేశ్‌లో వరుసక్రమంలో ముఖ్యమంత్రులు

1) నీలం సంజీవరెడ్డి - 1956 నుండి 60 & 1960 - 64

2) దామోదర్ సంజీవయ్య - 1962 నుండి 1962

నోట్ : భారతదేశము మరియు ఆంధ్రప్రదేశ్‌లో మొదటి దళిత సి.యం. దామోదర్ సంజీవయ్య

3) కాసు బ్రహ్మానందరెడ్డి - 1964 నుండి 1971

4) పి.వి. నరసింహారావు - 1971 నుండి 1973

5) జలగం వెంగళరావు - 1973 నుండి 1978

6) మర్రి చెన్నారెడ్డి - 1978 నుండి 1980 & 1989 నుండి 90

7) టంగుటూరి అంజయ్య - 1982 నుండి 1982

8) భవనం వెంకట్రామరెడ్డి - 1982

నోట్ : విధాన మండలి సభ్యత్వంతో ముఖ్యమంత్రి అయిన తొలివాడు భవనం వెంకట్రామరెడ్డి. ఈయన కాలంలో ఉప ముఖ్యమంత్రిగా నియమించబడిన పి. జగన్నాథ్‌రావు కూడా విధానమండలి సభ్యుడే.

9) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి - 1982 నుండి 1983 & 1992 నుండి 1994

10) ఎన్టీ రామారావు - 1983 నుండి 84 & 1985 నుండి 89

1994 నుండి 1995

11) నాదెండ్ల భాస్కరరావు, 1984లో ఆగస్టులో ఆంధ్రప్రదేశ్‌కు సి.యం. గా ఉన్నారు.

నోట్ : తక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు.

12) యన్. జనార్ధన్‌రెడ్డి - 1990 నుండి 1992

13) నారా చంద్రబాబునాయుడు - 1995 నుండి 2004

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రి అనగా 8 సంవత్సరముల 8 నెలల 18 రోజులు.

14) వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు

భారతదేశంలో తొలి మహిళా ముఖ్యమంత్రి మాయావతి. ఈమె ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాలుగు సార్లు మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహిళ మయావతి. దేశంలో మొదటి మహిళా ముఖ్యమంత్రి సుచేత కృపలాని. ఈమె ఉత్తరప్రదేష్ రాష్ట్రానికి 1963 నుండి 1967 వరకు సి.యం.గా ఉన్నారు. దేశంలో రెండవ మహిళా ముఖ్యమంత్రి నందిని శతపతి. మూడవ మహిళా శశికళ గురుదత్ ఖక్కోక్తర్ నాల్గవ మహిళ రాజేందర్‌కౌర్ బిట్టాల్.

5వ మహిళ మాయావతి

6వ మహిళ జయలలిత

7వ మహిళ జానకిరాంచంద్రన్

8వ మహిళ షీలా దీక్షిత్

9వ మహిళా సుష్మాస్వరాజ్

10వ మహిళా వసుంధర రాజె

11వ మహిళ ఉమా భారతి

12వ మహిళ రబ్రీ దేవి

దేశంలో ప్రస్తుత మహిళా ముఖ్యమంత్రులు 1) షీలా దీక్షిత్, 2) వసుంధర రాజే 3) మాయావతి

దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రి జ్యోతిబసు, 22 రేళ్ల పైన వెస్ట్ బెంగాల్‌కి సి.యం.గా పనిచేసారు.

రాజ్యాంగంలోని 6వ భాగం 3వ అధ్యాయం 168 నుంచి 212 వరకు గల నిబంధనలు రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ గురించి పేర్కొంటాయి. రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ అనగా గవర్నర్, రెండు సభలు ఉన్నప్పుడు విధాన సభ మరియు విధాన పరిషత్, ఒకే సభ ఉన్నప్పుడు విధాన సభ కలిగి

ఉంటుంది.

169 ప్రకారం రాష్ట్ర విదాన పరిషత్‌ను ఏర్పాటు చేసే అధికారం, రద్దు చేసే అదికారం పార్లమెంటుకు సాధారణ మెజారిటీతో ఉంటుంది.

నోట్ : ముందుగా ఆ రాష్ట్రం విధాన సభలో 2/3 మెజారిటీతో ఒక తీర్మాణాన్ని ఆమోదించాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1958లో విధాన పరిషత్‌ను ఏర్పాటు చేసారు.

నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో డా॥ బాబు రాజేంద్రప్రసాద్ దీన్ని ప్రారంభించారు. 1985లో రామారావు కాలంలో ఇది రద్దయింది. తిరిగి 2007లో ఏర్పాటు చేసారు. రామేశ్వర్ ఠాకూర్ దీనిని ప్రారంభించారు. భారతదేశంలో క్రింది రాష్ట్రాలలో విధాన పరిషత్‌లు కలవు. అవి :

1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్ 3) మహారాష్ట్ర 4) కర్ణాటక

5) ఆంధ్రప్రదేశ్ 6) జమ్మూ & కాశ్మీర్

ఉత్తర్ ప్రదేశ్ విధాన పరిషత్‌లోని సభ్యుల సంఖ్య 108, బీహార్‌లో 96, మహారాష్ట్ర 78, కర్ణాటక 75, ఆంధ్రప్రదేశ్‌లో 90, జమ్మూ కాశ్మీర్‌లో అతి తక్కువగా 36 మంది సభ్యులు.

దీనిని దిగువ సభ, అశాశ్వత సభ, ప్రజా ప్రతినిధుల సభ అని అంటారు. దీని పదవీ కాలం 5 సంవత్సరాలు. మధ్యలో రద్దు చేసే అదికారం గవర్నర్‌కు ఉంది. జాతీయ అత్యవసర కాలంలో దీనిని పదవీ కాలం ఒక్క సంవత్సరం చొప్పున ఎంతకాలం అయినా పొడిగించవచ్చు. అనగా పదవీ కాలం అనిశ్చితం అని కూడా చెప్పవచ్చును. విధాన సభ కనీస సభ్యుల సంఖ్య 60కి తక్కువ కారాదు. ఉదా : మిజోరామ్‌లో 40 మంది సభ్యులు సిక్కింలో 32 మంది సభ్యులు, పుదుచ్చేరిలో 30 మంది సభ్యులు మరియు ఢిల్లీలో 70 మంది సభ్యులు.

విధాన సభ గరిష్ట సభ్యుల సంఖ్య 500 లకుమించరాదు.

నోట్ : ఎక్కువ మంది సభ్యులు కలిగిన రాష్ట్రం ఉత్తరప్రదేశ్. దీనిలో సభ్యుల సంఖ్య 403. ఆంధ్రప్రదేశ్‌లోని సభ్యుల సంఖ్య 294. ముఖ్యమంత్రితో కలిపి 295.

333 నింబంధన ప్రకారం గవర్నర్ ఒక ఆంగ్లో ఇండియన్‌ను నామినేట్ చేస్తారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఆంగ్లో ఇండియన్ క్రిష్టియన్ లాజేస్. ఆంధ్రప్రదేశ్‌లో యస్.సి.లకు 39 సీట్లు రిజర్వ్ చేసారు.

నోట్ : నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సిఫార్సు మేరకు 39 నుండి 48కి పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో యస్.టి.లకు రిజర్వ్ చేయబడిన నియోజకవర్గాల సంఖ్య 15.

నోట్ : నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ సిఫార్సు మేరకు 15 నుండి 19కి పెంచారు.

ఎం.ఎల్.ఏ. ఎన్నికలలో ఖర్చు పెట్టాల్సిన గరిష్ట వ్యయం 10 లక్షలు. ఢిల్లీ ఎం.ఎల్.ఎ. గరిష్ట పరిధి 9 లక్షలు. మిజోరామ్ ఎం.ఎల్.ఎ. గరిష్ట పరిధి 5 లక్షలు.

విధాన సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గాను మరొకరిని డిప్యూటీ స్పీకర్ గాను సభా కార్యక్రమాల నిర్వహణకు ఎన్నిక చేస్తారు. ఎం.ఎల్.ఎ. మరియు డిప్యూటీ స్పీకర్ తమ రాజీనామాలను స్పీకర్‌కు సమర్పిస్తారు. స్పీకర్ తన రాజీనామాను డిప్యూటీ స్పీకర్‌కు సమర్పిస్తారు. స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్‌లు విధాన సభ సభ్యుల చేత సాధారణ మెజారిటీతో 14 రోజుల నోటీసుతో (ముందు) తీర్మాణం ద్వారా తొలగించబడతారు.

స్పీకర్ గాని డిప్యూటీ స్పీకర్ గాని లేనప్పుడు సభా కార్యక్రమాల నిర్వహణకు ప్యానల్ స్పీకర్ ఆరుగురిని స్పీకర్‌గా నామినేట్ చేస్తారు.

ఆంధ్రరాష్ట్ర మొదటి స్పీకర్ యస్. వెంకట్రామయ్య. ఆంధ్రరాష్ట్ర తుది స్పీకర్ లక్ష్మి నరసింహ దొర. హైదరాబాద్ తొలి మరియు తుది స్పీకర్ కాశీనాథ్‌రావ్ వైద్య. ఆంధ్రప్రదేశ్ మొదటి స్పీకర్ అయ్యదేవర కాలేశ్వర్‌రావు. ఆంధ్రప్రదేశ్ తొలి మహిళా స్పీకర్ ప్రతిభా భారతి. భారతదేశంలో తొలి మహిళా స్పీకర్ షానోదేవి. దేశంలో అధికసార్లు అనగా 5 సార్లు ఎక్కువ రోజులు పనిచేసిన స్పీకర్ అబ్దుల్ హాష్మి అలీన్. 1985 నుంచి ఇప్పటి వరకు పశ్చిమ బెంగాల్ స్పీకర్‌గా పనిచేస్తున్నారు.
ఆంధ్రప్రదేశ్‌కు విధాన పరిషత్‌కు ఛైర్మెన్‌గా పనిచేసిన పిడతల రంగారెడ్డి శాసనసభకు కూడా స్పీకర్‌గా పనిచేశారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలోని మొత్తం ఎం.ఎల్.ఎ. సంఖ్య 4120.

171వ నిబంధన దీని గురించి పేర్కొంటున్నది. దీనిని ఎగువ సభ, పెద్దల సభ, విధాన మండలి, శాసన మండలి, శాశ్వత సభ అని పిలుస్తారు.

విధాన పరిషత్ పదవీ కాలం శాశ్వతం. విధాన పరిషత్‌లో సభ్యుడి పదవీకాలం 6 సం॥లు.

నోట్ : ప్రతి రెండు సంవత్సరాలకొకసారి 1/3 వంతు సభ్యుల పదవి విరమణ చేయగా సంబంధిత వర్గాలు వారిని ఎన్నిక చేస్తారు.

విధాన పరిషత్‌లో కనీస సభ్యుల సంఖ్య 40కి తక్కువ కారాదు.

నోట్ : 370వ నిబంధన ప్రకారం జె & కె స్వతంత్ర ప్రతిపత్తి ఉండటంతో ఆ విధాన పరిషత్‌లోని సభ్యుల సంఖ్య 36.

విధాన పరిషత్‌లో గరిష్ట సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర విధాన సభలో 1/3 వంతు మించకూడదు. నోట్ : 7వ రాజ్యాంగ సవరణ చట్టం 1956 ప్రకారం ఈ గరిష్ట సభ్యుల సంఖ్యను నిర్ధారించారు.

ఎన్నిక :

1) 1/3 వంతు సభ్యులను రాష్ట్ర విధాన సభ సభ్యులు ఎన్నిక చేస్తారు.

2) 1/3 వంతు సభ్యులను స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు ఎన్నిక చేస్తారు.

3) 1/2 వంతు సభ్యులను రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎన్నిక చేస్తారు.

4) 1/12 వంతు సభ్యులను రాష్ట్రంలోని పట్టభద్రులు ఎన్నిక చేస్తారు.

5) 1/6 వంతు సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తారు.

విధాన పరిషత్ ఏర్పడిన తొలిసారి సభ్యుల చేత పదవీ ప్రమాణాల కొరకు గవర్నర్ చేత నామినేట్ చేయబడతాడు.

Imp. Points : ఆంధ్రప్రదేశ్‌లో విధాన పరిషత్ మొదటి ఛైర్మెన్ మాడపాటి హనుమంతరావు. విధాన పరిషత్ 1985లో రద్దయినప్పుడు ఛైర్మెన్ యస్.కె. మిశ్రా. ప్రస్తుత విధాన పరిషత్ ఛైర్మెన్ ఎ. చక్రపాణి యాదవ్.

రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ సంవత్సరానికి సాధారణంగా 2 సార్లు సమావేశం అగును. సాంప్రదాయకంగా సంవత్సరానికి 2 సార్లు సమావేశం కావాలి. శాసన నిర్మాణ శాఖ సంవత్సరానికి ఎన్నిసార్లయినా సమావేశాలు ఏర్పాటు చేయవచ్చు.

ఒక రాష్ట్ర నిర్మాణ శాఖ సభ్యుడు అనర్హత కలిగి ఉన్నాడా లేదా అని ఎన్నికల సంఘం సలహా మేరకు గవర్నర్ కలిగి ఉంటాడు. పార్టీ ఫిరాయింపుల విషయంగా అనర్హతలను విధాన సభలో స్పీకర్ విధాన పరిషత్‌లో ఛైర్మెన్ నిర్ణయాలు తీసుకుంటారు.

రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ యందు ఒక వ్యక్తి ఏదో ఒక సభ సభ్యత్వం కలిగి ఉండాలి లేదా రాజీనామా చేయాలి. లేదా గవర్నర్ ఒక కాలపరిధి నిర్ణయిస్తారు. ఆ తరువాత అతడే విధాన సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తాడు.

1. శాసన నిర్మాణ అధికారాలు : శాసన నిర్మాణ శాఖ యొక్క ప్రధాన విధి చట్టాలను రూపొందించడం. రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాలను రూపొందిస్తుంది. ఉమ్మడి జాబితాలోని అంశాలపై పార్లమెంటుతో సమానంగా చట్టాలను రూపొందిస్తుంది. 213 ప్రకారం గవర్నర్ జారీ చేసే ఆర్డినెన్స్‌లను చట్టబద్ధం చేస్తుంది.

2. కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రణ చేయడం : శాసన నిర్మాణ శాఖ యొక్క రెండవ విధి కార్యనిర్వాహక శాఖ అయిన ముఖ్యమంత్రి మంత్రి మండలిని వారి శాఖల పట్ల విధులకు గాను తీర్మానాలు అవిశ్వాస, అభిశంసన తీర్మానాలతో అజమాయిషి చేస్తుంది.

3. ఆర్థిక అధికారాలు : రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ రాష్ట్ర ఆర్థిక విధానాన్ని నిర్ణయిస్తుంది. బడ్జెట్ ఆర్థిక బిల్లులను ఆమోదిస్తుంధి. పన్నులను విధించడం, రద్దు చేయడం, సవరింపు చేయడం లాంటి అధికారాలను కలిగి ఉంటుంది.

నోట్ : పన్నులు పెంచే అధికారం శాసన నిర్మాణ శాఖకు ఉండదు. శాసన నిర్మాణ శాఖ ఆమోదం లేనిదే రాష్ట్ర కార్యనిర్వాహణ శాఖ, రాష్ట్ర సంఘటిత నుండి ఆర్థిక వనరులను డ్రా చేయలేదు.

4) రాజ్యాంగ సవరణ అధికారాలు : రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలను సవరించాలనగా పార్లమెంటులో 2/3 వంతు మెజారిటీతో పాటు సగాని కన్నా ఎక్కువ రాష్ట్రాలలో ప్రతి రాష్ట్ర శాసన నిర్మాణ శాఖలో సాధారణ మెజారిటీ అవసరం.

విధాన సభ ప్రత్యేక అధికారాలు : రాష్ట్రపతి ఎన్నికలలో విధాన సభ పాల్గొంటుంది. రాజ్యసభ సభ్యులను విధాన సభయే ఎన్నిక చేస్తుంది. విధాన సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను విధాన సభనే ఎన్నిక చేస్తుంది. విధాన సభ స్పీకర్ ఒక బిల్లు సాధారణ బిల్లా? లేదా ద్రవ్య బిల్లా అనేది నిర్ణయిస్తాడు. ద్రవ్య బిల్లును గవర్నర్ పూర్వ అనుమతితో ముందుగా విధాన సభలోనే ప్రవేశపెట్టాలి. విధాన సభ ఆమోదంతో విధాన పరిషత్ ఆమోద ముద్రకు పంపగా 14 రోజుల లోపు ఆమోద ముద్ర వేయాలి.

విధాన సభతో పోల్చినపుడు విధాన పరిషత్ అధికారాలు చాలా తక్కువ. ఒక సాధారణ బిల్లును రెండు సభలలోను ప్రవేశపెట్టవచ్చు. అయితే విధాన సభ ఒక్క బిల్లును ఆమోదించి విధాన పరిషత్ ఆమోద ముద్రకు పంపినపుడు అది 3 నెలల లోపు ఆమోదించి లేదా సవరణలు చేసి విధాన సభకు పంపాలి. ఒకవేళ విధాన సభ విధాన పరిషత్ సవరణలను తిరస్కరిస్తే తిరిగి ఆ బిల్లును రెండవ సారి విధాన పరిషత్‌కు పంపగా ఒక నెలలోపే ఆమోద ముద్ర వేయాలి. లేదా విధాన సభకు తిరిగి పంపాలి. ఆ తరువాత విధాన సభ ఆమోదంతో గవర్నర్ ఆ బిల్లును ఆమోదిస్తాడు.

నోట్ : ఒక సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఆమోదించాల్సిన రోజులు సంఖ్య అనగా 4 నెలలు అని అర్థం.

# 7. హైకోర్టు

రాజ్యాంగంలోని 6వ భాగం 5వ అధ్యాయం 214 నుంచి 232 గల నిబంధనల రాష్ట్ర హై కోర్టు గురించి పేర్కొంటున్నారు. భారతదేశంలో 1861 భారత కౌన్సిల్ చట్టం ప్రకారం కలకత్తాలో 1862లో తొలి హై కోర్టు ఏర్పాటైంది. ఈ 1862 లోనే మద్రాస్ బొంబాయిలలో హై కోర్టులు స్థాపించబడ్డాయి. ఈ మూడు హై కోర్టుల తరువాత పురాణత హై కోర్టు అలహాబాద్ హై కోర్టు.

యు.పి. 1866 : ప్రతి రాష్ట్రానికి ఒకే హై కోర్టు ఉంటుంది. అయితే రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఒక హై కోర్టును ఏర్పాటు చేసే అధికారం పార్లమెంటుకే ఉంటుంది. ఉదాహరణకు : పంజాబ్, హర్యానా హై కోర్టు చండీగఢ్‌లో కలదు.

2) ఏడు రాష్ట్రాలకు సిక్కిం తప్ప హై కోర్టు అస్సాంలోని గౌహతిలో కలదు.

3) గోవా, రాష్ట్రా హై కోర్టును ముంబాయి హై కోర్టు పరిధిలోకి తెచ్చారు.

4) కేంద్ర పాలిత ప్రాంతమయిన ఢిల్లికి, 1966లో ఒక హై కోర్టును ఏర్పాటు చేసారు.

నోట్ : దేశంలో 28 రాష్ట్రాలకు గాను 20 రాష్ట్రాలలో ఒక కేంద్రపాలిత ప్రాంతాన్ని కలిపి మొత్తం హై కోర్టుల సంఖ్య 21.

అర్హతలు : భారతీయ పౌరసత్వం కలిగి ఉండాలి.

2) హై కోర్టు న్యాయవాదిగా 10 సం॥ పాలన అనుభవం ఉండాలి లేదా 10 సం॥ల జిల్లా న్యాయమూర్తిగా పాలనానుభవం ఉండాలి.

రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తుల సంఖ్య ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి చాలా తేడాలు ఉంటాయి. గరిష్ట సంఖ్య పై పరిమితి లేదు. న్యాయ మూర్తుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభంలో హై కోర్టు న్యాయమూర్తుల సంఖ్య 11. ప్రధాన న్యాయమూర్తితో కలిపి 12. ప్రస్తుతం హై కోర్టు న్యాయమూర్తుల సంఖ్య 33. ప్రధాన న్యాయమూర్తితో కలిపి 34.

హై కోర్టు ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్ర గవర్నర్, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి రాష్ట్రపతిని నియమిస్తారు. ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమించేటప్పుడు ఆ రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులను సంప్రదిస్తారు.

ఎప్పుడైనా హై కోర్టులో పని ఒత్తిడి పెరిగినప్పుడు అదనపు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తాడు.

నోట్ : వీరి గరిష్ట కాలపరిమతి 2 సం॥లు

ఒక హై కోర్టు న్యాయమూర్తి సెలవు పెట్టడం, అనారోగ్య కారణాల వల్ల విధులను నిర్వహించలేకపోవడం న్యాయమూర్తి, ప్రధాన న్యాయమూర్తిగా ఇతర రాష్ట్రాలలో నియమించడం వంటి సందర్భాలలో ఆ వ్యక్తి స్థానంలో అర్హుడైన వ్యక్తిని తాత్కాలిక న్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమిస్తాడు. 62 సంవత్సరాల వయస్సు వరకు కొనసాగుతారు. గవర్నర్ సమక్షంలో ప్రధాన ఇతర న్యాయమూర్తులు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు. హై కోర్టు ప్రధాన ఇతర న్యాయమూర్తులు తమ రాజీనామాలను రాష్ట్రపతికి సమర్పించాలి.

ప్రధాన ఇతర న్యాయమూర్తులపై అసమర్థత, అవినీతి, అక్రమ ప్రవర్తన బంధుప్రీతి, కారణాలకు పార్లమెంటులో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టి 2/3 మెజారిటీ పదవి నుండి తొలగించవచ్చు.

నోట్ : లాంఛనప్రాయముగా అధికారముగా పార్లమెంటు సలహా మేరకు రాష్ట్రపతి వీరిని తొలగిస్తారు.

2) ఇప్పటి వరకు ఎవరకి తొలగించబడలేదు.

ప్రధాన న్యాయమూర్తి నెలసరి వేతనం 30 వేలు, ఇతర న్యాయమూర్తుల నెలసరి వేతనం 26 వేలు. ఈ జీత భత్యాలను వారు భారత సంఘటిత నిధి నుండి గ్రహిస్తారు. ఆదాయపు పన్ను ఉండదు. రాజ్యాంగ భద్రత ఉంటుంది. అనగా పదవిలో ఉండగా వీరి జీతభత్యాలకు నష్టం కలిగించరాదు. వీరి జీతభత్యాలను సవరించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.

ఒక్క హై కోర్టు న్యాయమూర్తిని మరో రాష్ట్ర హై కోర్టుకు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంబంధించిన పిమ్మట బదిలీ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.

హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తుల పదవీ విరమణ తరువాత వారు పనిచేసిన హై కోర్టులలో తప్ప ఇతర హై కోర్టులలో సుప్రీం కోర్టులో న్యాయవాది వృత్తిని అవలంభించవచ్చు.

1) ఒరిజినల్ అధికారాలు : రాజ్యాంగంలో హై కోర్టు ప్రాథమిక అధికారాలు లేవని స్పష్టం చేయలేదు.

నోట్ : సుప్రీం కోర్టు విచారణ పరిధి కన్నా హై కోర్టు విచారణ పరిధి ఎక్కువ.

వ్యక్తులు, సంస్థలు, వారి హక్కులను సంరక్షించేందుకు హై కోర్టు నిలుపుదల ఉత్తర్వులను ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేయవచ్చు. వివాహం, విడాకులు, వీలునామా ఒప్పందాలు మొదలగు విషయాలలో హై కోర్టు తీర్పులే అత్యున్నతమైనవి.

హై కోర్టు ఏ జిల్లాలో ఉంటుందో ఆ జిల్లాలో 20 వేల పైన గల కేసులలో హై కోర్టు జిల్లా న్యాస్థానంగా పనిచేస్తుంది.

కింది కోర్టులు ఇచ్చిన తీర్పులపై హై కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. అవి 3 రకాలు ఒకటి రాజ్యాంగ పరమైన వివాధాలు, రెండు సివిల్ వివాదాలు, మూడు క్రిమినల్ వివాదాలు.

హై కోర్టు తాను ఇదివరకు ఇచ్చిన తీర్పులను రికార్డుల రూపంలో భద్రపరుస్తుంది. వీటిని కోర్ట్ ఆఫ్ రికార్డు అని అంటారు. క్రింది కోర్టులు అటువంటి వివాదాలను విచారించే సందర్భంలో కోర్ట్ ఆఫ్ రికార్డ్ని మార్గదర్శి సూత్రాల వలె భావిస్తాయి. కావున వాటిని అనుపూర్వికాలు అని అంటారు.

దిగువ కోర్టులు పనిచేస్తున్న తీరును తెన్నులను పరిశీలించి వాటిని అజమాయిషి, చేసే అధికారం హై కోర్టుకు ఉంటుంది.

హై కోర్టు దిగువ కోర్టులకు ప్రజా ప్రయోజన విషయాలను సందర్భించి న్యాయ వ్యవహారాలకు సంబంధించి తగిన సలహాలను అందిస్తుంది. ప్రాథమిక హక్కుల సంరక్షణ 226 ఆర్టికల్, హై కోర్టు ప్రాథమిక హక్కులను సంరక్షించేందుకు 226 నిబంధన ప్రకారం 5 రిట్‌లను జారీ చేస్తుంది.

రాష్ట్రంలో న్యాయవాద వృత్తికి సంబంధించి న్యాయ నిబంధనలను హై కోర్టు రూపొందిస్తుంది. రాష్ట్రంలో గవర్నర్ పదవి ఖాళీ ఏర్పడిన సందర్భంలో అవసరమైతే హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక గవర్నర్‌గా పనిచేస్తారు. 1954లో గుంటూరులో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి, 31వ వాడీ అనిల్ రమేష్ దావి. భారతదేశంలో మొట్టమొదటి మహిళ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీలాసేత్, హిమాచల్ ప్రదేశ్.

పాట్నా హై కోర్టులో ఒకే రోజు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసింది బి.పి. జోవా.

1) జస్టిస్ అమరేశ్వరి

2) జస్టిస్ యస్.వి. మాలతి 3) జస్టిస్ టి. మీనాకుమారి 4) జి. రోహిణి

నోట్ : టి. మీనాకుమారి, జి. రోహిణిలతో కలిసి ఆంధ్రప్రదేశ్ తొలిసారి ఒక మహిళా దర్మాసనం ప్రస్తుత హై కోర్టు తాత్కాలిక న్యాయమూర్తి బులాల్‌నబ్‌కి ఏర్పాటు చేసారు.

1985 సంవత్సరం నుంచి సొంత రాష్ట్రంలో హై కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయరాదు.

# 8. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు

రాజ్యాంగంలోని 11వ భాగం 245 నుంచి 253 వరకు గల నిబంధనలు కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన మరియు పరిపాలనా సంబంధాలను గురించి పేర్కొంటాయి. రాజ్యాంగంలోని 12వ భాగం 264 నుంచి 300 (ఎ) నిబంధనలు కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాల గూర్చి పేర్కొంటాయి. కేవలం సమాఖ్య రాజ్యాలలో మాత్రమే కేంద్ర, రాష్ట్రా సంబంధాలు చోటు చేసుకుంటాయి. కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార జాబితాలు 1935 భారత ప్రపంచ చట్టం నుంచి గ్రహించారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు క్రింది 3 శీర్షికల ద్వారా అధ్యయనం చేయవచ్చు.

1) శాసన సంబంధాలు 2) పరిపాలనా సంబంధాలు 3) ఆర్థిక సంబంధాలు

1) 245 నుంచి 255, 246 నిబంధన ప్రకారం 7వ షెడ్యూలు నందు అధికార జాబితాలు పేర్కొన్నారు. అవి 3 రకాలు. కేంద్ర జాబితా ప్రారంభంలో 97 ప్రస్తుతం 99 అంశాలు కలవు.

1) రాష్ట్ర జాబితాలో ప్రారంభంలో 66 ప్రస్తుతం 61 అంశాలు కలవు.

2) ఉమ్మడి జాబితాలో ప్రారంభంలో 47 ప్రస్తుతం 52 అంశాలు కలవు. ఉమ్మడి జాబితాకు సంధ్యా సమయ మండలం అని అంటారు.

కేంద్ర జాబితాలో జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలు ఉంటాయి. ఈ అంశాలపై పార్లమెంటు చట్టాలను రూపొందించే అధికారం కలిగి ఉంటుంది. కేంద్ర జాబితాలోని ముఖ్య అంశాలు రక్షణ, దేశ రక్షణ, త్రివిధ దళాలు, విదేశీ వ్యవహారాలు, రైల్వేలు, తంతితపాల, బ్యాంకింగ్, ఆకాశవాణి, దూరదర్శన్, ద్రవ్య ముద్రణ, భీమా, సెంట్రల్ ఎక్షైజ్ టాక్స్, ఐ.టి. కార్పోరేషన్ టాక్స్, విదేశీ వాణిజ్యం, కేంద్ర నేర పరిశోధన శాఖ, జాతీయ రహదారులు, రిజర్వ్ బ్యాంక్, స్టాక్ ఎక్చేంజ్, పేటెంట్ హక్కులు, వాణిజ్య హక్కులు, జనాభా లెక్కలు, నూనె బావులు, ఖనిజ వనరులు, పెట్రోల్ ఉత్పత్తులు.

2) రాష్ట్ర జాబితాలోని అంశాలపై రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ చట్టాలను రూపొందిస్తుంది. ఈ క్రింది ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెటు చట్టాలను రూపొందిస్తుంది. ఉదాహరణకు 249 ఆర్టికల్, జాతీయ ప్రయోజనాల సాధన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది.

నోట్ : ఆ చట్టాల గరిష్ట కాల పరిమితి 18 నెలలు.

ఆర్టికల్ 250 : అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు నేషనల్ ఎమర్జెన్సి విధించినప్పుడు రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది.

ఆర్టికల్ 251 : నేషనల్ ఎమర్జెన్సీలో పార్లమెంటు చట్టాల చెల్లుబాటు నేషనల్ ఎమర్జెన్సీ విధించినప్పుడు పార్లమెంటు రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాలను రూపొందిస్తే అవి రాష్ట్ర చాట్టాలతో వ్యతిరేకమయితే ఆ వ్యతిరేకం మేరకు పార్లమెంటు చట్టాలే చెల్లుబాటు అవుతాయి.

నోట్ : ఈ చట్టాల గరిష్ట కాలపరిమతి, National Emergency రద్దయిన తరువాత 6 నెలలు.

ఆర్టికల్ 252 : శాసన సభల అంగీకారం, రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలు సమిష్టి ప్రయోజనం కోసం రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాలను రూపొందించమని పార్లమెంటు కోరవచ్చును. ఉదా: 1953లో ఎస్టేట్ చట్టం, 1954 జల కాలుష్య నివారణ చట్టం, 1976లో పట్టణ భూ పరిమితి చట్టం.

ఆర్టికల్ 253 : విదేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు భారత ప్రభుత్వం రాష్ట్ర జాబితాలోని అంశాలపై ఒకవేళ విదేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే పార్లమెంటు చట్టాలను రూపొందించవచ్చు.

ఆర్టికల్ 356 : రాష్ట్రపతి పరిపాలనా కాలంలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది.

ఆర్టికల్ 201: రాష్ట్ర శాసన సభ అధికారంపై రాష్ట్రపతి అధికారం కలిగి ఉన్నారు.

రాష్ట్ర జాబితాలోని ముఖ్య అంశాలు 61. శాంతి భద్రతలు, పోలీస్ కారాగారాలు, స్థానిక ప్రభుత్వాలు, ఆరోగ్యం, గ్రంథాలయాలు, వ్యవసాయం, పశుపోషణ, భూమిశిస్తు, వృత్తి పన్ను, అమ్మకపు పన్ను, జలవనరులు, పందెముల జూదం, మత్తు పానీయాలు, చేపల పెంపకం, ప్రవేశపన్ను, వ్యాపారుల విలాసాలపై పన్ను.

ఆర్టికల్ 269 : కేంద్రం విధించి ఆయా రాష్ట్రాలలో వసూలు చేసి రాష్ట్రాలకు ఇచ్చే పన్ను

ఉదా : వాయువు, జల, రైల్వే ఛార్జీల పై విధించే పన్నులు.

ESTATES DUTY : అంతర్‌రాష్ట్ర వాణిజ్యం పై పన్నులు, వార్తా పత్రికల అమ్మకం, ప్రకటనల పై పన్ను. వ్యవసాయ భూమి కాకుండా వారసత్వ ఆస్థి పై విధించే పన్ను కేంద్రం విధించి వసూలు చేసి వీలైతే కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ చేయబడే పున్న. ఉదాహరణకు : సెంట్రల్ ఎక్షైజ్ కస్టమ్ః

కేంద్ర రాష్ట్ర సంబంధాల సమీక్ష పై నియమింపబడిన కమిటీలు.

సెటల్‌హడ్ కమిటీ : 1966 పరిపాలనా సవరణల సంఘం కేంద్ర రాష్ట్ర సంబంధాలను మెరుగు పరచుటకు ఈ క్రింది కమిటిని నియమించింది. రాజ్యాంగ పరిధిలో రాష్ట్రాలకు మరింత స్వతంత్ర్య ప్రతిపత్తి ఉండాలని సిఫారసు చేసింది.

2) రాజమన్నార్ కమిటి : 1969 సభ్యులు

ఎ) పి.వి. రాజమన్నార్ - అధ్యక్షులు

బి) లక్ష్మణస్వామి - మడలియార్

సి) పి.సి. చందారెడ్డి ఈ కమిటిని తమిళనాడు ప్రభుత్వం నియామకం చేసింది.

1971లో ఈ కమిటి తన నివేదికను సమర్పించింది.

సిఫారసులు :

1) రాష్ట్రాలకు అవశిష్టాధికారాలు ఉండాలి.

2) అంతర్‌రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలి.

3) అఖిల భారత సర్వీసులను రద్దు చేయాలి.

3) ఆనందపూర్ సాహిబ్ తీర్మాణం : 1973 పంజాబ్‌లో అనందపూర్ సాహిబ్ పట్టణంలో అఖిల భారత అకాళీదల్ ఒక సమావేశమును ఏర్పాటు చేసి ఈ తీర్మాణమును ఆమోదించింది.

సిఫారసులు :

1) నిజమైన సమాఖ్య గా భారతదేశం ఉండాలి.

2) కేంద్రానికి కేవలం రక్షణ, విదేశీ వ్యవహారాలు, తంతి తపాలా, కరెన్సీ, రైల్వేలు మొదలగునవి ఉండి మిగిలినవన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి.

4) సర్కారియా కమీషన్ 1983 :

కేంద్ర రాష్ట్ర సంబంధాల పరిశీలనకై 1983 జూన్ 9న శ్రీమతి ఇంధిరాగాంధీని ప్రభుత్వ జస్టిస్ రంజిత్‌సింగ్ సర్కారియా అధ్యక్షతన వి. శ్రీనివాసన్, యస్.ఆర్. సేన్ సభుల్యతో ఈ కమీషన్ వేశారు. ఈ కమీషన్ 1987లో కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది.

సిఫారుసులు :

1) అధికారాలను పునః పరిశీలించాల్సిన అవసరం లేదు.

2) గవర్నరు నియామకం విషయంలో సి.యం.ను సంప్రదించాలి.

3) బలమైన కేంద్రం ఉండాలి.

4) రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన పార్లమెంటు ఆమోదం లేనిదే విధించకూడదు.

5) 263 నిబంధన ప్రకారం అంతర్‌రాష్ట్రమండలిని ఏర్పాటు చేయాలి.

5) పోంచి కమీషన్ : యు.పి.ఎ. ప్రభుత్వం, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మదన్‌మోహన్ పోంచి నాయకత్వంలో 2007లో ఏర్పాటైంది.

సభ్యులు : 1) వి.కె. దుగ్గల్, 2) వీరేంద్రసింగ్ 3) ఎన్.ఆర్. మాధవన్ మీనన్

# 9. స్థానిక సంస్థలు

ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేవి, ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించేవి, స్థానిక స్వపరిపాలన సంస్థలు. ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజలకు ఈ స్థానిక ప్రభుత్వాలు భాగస్వామ్యాన్ని కల్పిస్తాయి. స్థానిక అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించి, వాటిని సమర్ధవంతంగా అమలు చేయాలంటే అధికార వికేంద్రీకరణ అవసరం. ప్రాచీన కాలం నుంచి గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయితీలు, పట్టణాలలో నగర పాలక సంస్థలు సమర్ధవంతంగా పనిచేసేవి అని చరిత్ర పేర్కొంటుంది.

ప్రాచీన భరతదేశంలో ప్రతి గ్రామంలో స్వయం పాలిత, స్వయం పోషక స్థానిక ప్రభుత్వాలు, గ్రామ సభ ఆధ్వర్యంలో ఉండేవి. గ్రామంలోని వయోజనులు, పెద్దలు, గ్రామ సభలో సభ్యులు గ్రామ విధులైన విద్యా,

వైద్యం, గ్రామ రక్షణ, న్యాయ నిర్వహణ, రోడ్లు వేయటం, కాలువలు, చెరువులు తవ్వటం మొదలగు పనులను నిర్వర్తించేందుకు గ్రామ సభ ఎన్నిక ద్వారా సమితిని ఏర్పాటు చేసేది. ప్రాచీన భారతదేశంలో ప్రతీ గ్రామం చిన్న చిన్న రిపబ్లిక్‌లాగా ఉండేవి.

నోట్ : తమిళనాడులోని ఉత్తర మేరూరులోని లభించిన చోళుల శిలా శాసనం ప్రకారం ప్రాచీన భారతీయులు తాటి ఆకులను ఓట్లుగా రంధ్రం చేసిన కుండలను బ్యాలట్ బాక్స్‌లుగా ఉపయోగించేవి అని పేర్కొంటుంది.

ప్రాచీన భారతంలో గ్రామీన స్థానిక ప్రభుత్వాలను అభివృద్ధి చేసిన రాజవంశం చోళులు, పట్టణ ప్రభుత్వాలను అభివృద్ధి చేసిన రాజవంశం మోర్యులు.

ఢిల్లీ సుల్తాన్‌లు మొగల్ సామ్రాజ్యంలో ప్రభుత్వ ఉద్యోగులైన కోత్వాల్ అనే అధికారుల మూలంగా స్థానిక ప్రభుత్వాలు స్వయం పోషక, స్వయం పాలిత లక్షణాలను కోల్పోయాయి.

'లార్డ్ మాయో" ఇతన అధికార వికేంద్రీకరణలో భాగంగా 1970లో స్థానిక ప్రభుత్వాలను భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టాడు.

లార్డ్ రిప్పన్ : 1882 స్థానిక ప్రభుత్వ చట్టం ప్రకారం భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలను అభివృద్ధి చేసాడు. కావున 1882 స్థానిక ప్రభుత్వ చట్టాన్ని మాగ్నా కార్టా స్థానిక ప్రభుత్వ చట్టం అని పిలుస్తారు. ఈ చట్టం ప్రకారం భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు ఒక మౌళిక స్వరూపాన్ని అందించారు. అనగా

1) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితి

2) తాలుకా స్థాయిలో తాలుకా బోర్డులు

3) జిల్లా స్థాయిలో జిల్లా బోర్డులు ఏర్పాటు చేసారు. అందుకే లార్డ్ రిప్పన్‌ను భారతీయులు స్థానిక ప్రభుత్వాల పితామహుడు అని వర్ణించారు.

స్థానిక ప్రభుత్వాల పనితీరును సమీక్షించేందుకై చార్లెస్ హాబ్‌హౌస్ నాయకత్వంలో 1907 ఏర్పాటు చేసారు.

సిఫార్సులు : ఈ 3 స్థాయిలలో ప్రజా ప్రతినిధుల ప్రాధాన్యం ఎక్కువ ఉండాలని పేర్కొంది. అనగా ప్రత్యక్ష ఎన్నిక విధానములను సిఫారసు చేసింది.

1909 భారత కౌన్సిల్ చట్టం : ఈ చట్టం స్థానిక ప్రభుత్వాలలో ప్రత్యక్ష ఎన్నికను ప్రవేశపెట్టింది.

1909 భారత ప్రభుత్వ చట్టం : ఈ చట్టం స్థానిక ప్రభుత్వాలనే అనే అంశం తొలిసారిగా రాష్ట్ర జాబితాలో చేర్చింది. 1919 నాటికి భారతదేశంలోని జిల్లాల సంఖ్య 207. 1919 నాటికి భారత్‌లో తాలుకా సంఖ్య 584.

నోట్ : ఈ తాలుకా బోర్డులు 1934 రద్దు కాబడి జిల్లా బోర్డులుగా కొనసాగాయి.

ఈ చట్టం స్థానిక ప్రభుత్వాలకు పూర్తి స్వాతంత్ర్యాన్ని అందించంది. 1959లో ప్రవేశపెట్టిన మూడు అంచెల పంచాయితీ రాజ్ విధానానికి ఈ చట్టమే మూలాధారం.

రాజ్యాంగంలోని 4వ భాగం నిర్దేశక నియమాలలోని 40వ నిబంధన గ్రామ పంచాయితి వ్యవస్థ గూర్చి పేర్కొంటుంది. 7వ షెడ్యూలులోని రాష్ట్ర జాబితా నందు స్థానిక ప్రభుత్వాలు అనే అంశాన్ని పేర్కొన్నారు. అనగా స్థానిక ప్రభుత్వాలు కార్యనిర్వాహణ బాధ్యత రాష్ట్రాలదే. 73వ రాజాయంగ సవరణ చట్టం 1992 ప్రకారం 9వ భాగమందు 243, 243(ఎ), 243 (ఒ) నుంచి మొత్తం 16 నిబంధనలలో పంచాయితి రాజ్ వ్యవస్థ గూర్చే పేర్కొన్నారు. పై సవరణ చట్టం ద్వారానే 11వ షెడ్యూలు ఏర్పాటు చేసి 29 అంశాలతో కూడిన పంచాయితీ రాజ్ అధికార విధులను పేర్కొన్నారు. 74వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రకారం 9(ఎ) అనే భాగాన్ని ఏర్పాటు చేసి 243 (పి) నుంచి 243 (Z) వరకు మొత్తం 18 నిబంధనలలో పట్టణ ప్రభుత్వాల గురించే పేర్కొన్నారు. 74వ రాజ్యాంగ సవరణ చట్టం 12వ షెడ్యూలును ఏర్పాటు చేసి 18 అంశాలతో కూడిన పట్టణ ప్రభుత్వాలు అధికార విధులను గూర్చి పేర్కొన్నారు.

**C.D.P. (Community Development Programme) :**

ప్రణాళికా సంఘం మొదటి పంచవర్ష ముసాయిదాను రూపకల్పన చేస్తూ బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చర్చలు తీసుకోమని కేంద్ర ప్రభుత్వానికి సూచించినది. ఆ సూచన మేరకు 1952లో ప్రయోగాత్మకంగా 52 ప్రాంతాలలో సి.డి.పి. ని ప్రారంభించారు. సి.డి.పి. 1952 అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, రవాణా, నీటి పారుదల, గృహ నిర్మాణ సాంఘీక సంక్షేమ రంబిలలో ప్రగతిని సాధించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. సి.డి.పి. ద్వారాన్ని దేశాన్ని బ్లాకులు అనే విభాగాలుగా విభజించారు. ఈ బ్లాకు స్థాయిలో బి.డి.ఓ. అనగా బ్లాకు అధికారిగా వ్యవహరిస్తారు. ఒక్కొక్క బ్లాకు నందు 100 గ్రామాలు చేర్చబడినవి. ప్రారంభంలో 55 బ్లాకులలో దీనిని ప్రారంభించి 5వేల 11 బ్లాకులలో దీన్ని అమలు చేసారు. ఈ సి.డి.పి.కి అమెరికా ఫోర్డ్ ఫౌండేషన్ సంస్థ సహాయ సహకారాలు అందించింది.

**N.E.S.S. (National Extential Service Scerre) :**

**N.E.S.S.** 1953 అక్టోబరు 2న సి.డి.పి. అనుబంధంగా ప్రవేశపెట్టారు. ఎన్.ఇ.ఎస్.ఎస్ః ద్వారా దేశంలోని బ్లాకులలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం మొదలగు కార్యక్రమాలలో విస్తరణ సేవా సౌకర్యాలను అందించారు.

C.D.P., N.E.S.S. పథకాలు ఆశించిన లక్ష్యాలను సాధిస్తున్నాయా? లేదా? ఈ లక్ష్య సాధనకు ఏమైన మార్పులు అవసరమా? అనే అంశాలను పరిశీలించేందుకు ఎన్.డి.సి. 1957 జనవరి 16న బలవంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక అధ్యయన కమిటిని ఏర్పాటు చేసింది. ఈ కమిటి తన సిఫారసులను నవంబరు 24, 1957న ఎన్.డి.సి. కి సమర్పించింది. ఎన్.డి.సి. ఈ నివేదికను 1958లో ఆమోదించినది. ఈ కమిటీ ప్రధాన సిఫారసు మూడు అంచెలు పంచాయితి వ్యవస్థ అనగా

1) క్రిందిస్థాయిలో అనగా గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితి.

2) మధ్య స్థాయిలో అనగా బ్లాకు సముదాయలంలో పంచాయితి సమితి

3) పై స్థాయిలో అనగా జిల్లా సముదాయంలో జిల్లా పరిషత్తును ఏర్పాటు చేయాలని పేర్కొంది.

నోట్ : ఈ కమిటి సిఫారసు మేరకు మూడంచెల పంచాయితి రాజ్ వ్యవస్థను అక్టోబర్ 2న 1959న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో మొదటి ప్రధాన మంత్రి నెహ్రూ ప్రారంభించారు. ఈ వ్యవస్థ ప్రవేశపెట్టిన రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దీనిని 1959 నవంబరు 1న ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్ జిల్లాలోని షంషాబాద్ పట్టణంలో నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు. రెండవ జిల్లా శ్రీకాకుళం, అశోక్ మెహతా కమిటి జనతా ప్రభుత్వం 1977 డిసెంబరులో ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగంగా అశోక్‌మెహతా అధ్యక్షతన 18 మంది సభ్యులతో కూడిన కమిటి ఏర్పాటు చేసింది. ఈ కమిటీ యొక్క సిఫారసులు ఈ కమిటి 132 అంశాలతో కూడిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. మూడంచెల పంచాయితి రాజ్ స్థానంలో రెండంచెల పంచాయితి రాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టమని ప్రధానంగా సిఫారసు చేసింది. అనగా క్రింది స్థాయిలో మండల స్థాయిలో మండల పరిషత్ స్థాయిలో అనగా జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లను ప్రవేశపెట్టమని పేర్కొంది.

నోట్ : మూడు అంచెలలో ముఖ్యమైన అంచె మండల పరిషత్, మండల పరిషత్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. తొలిసారిగా కర్ణాటక రాష్ట్రం. 1985 అక్టోబరు 2న రామకృష్ణ హెక్‌డే దీనిని ప్రారంభించారు. దీనిని ప్రారంభించిన రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

నోట్ : ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ మండలాలను 1985లో ప్రవేశపెట్టారు. 'దంత్‌వాలా కమిటీ' 1978 బ్లాకు స్థాయి ప్రణాళికరణ పై అధ్యయనం చేయడానికి ఈ కమిటిని ఏర్పాటు చేసారు. సిఫారసు : జిల్లా ప్రణాళికా వికేంద్రీకరణలో జిల్లా కలెక్టరు ప్రధాన పాత్ర పోషించాలని ఈ కమిటి పేర్కొంది.

జిల్లా ప్రణాళికరణ పై 1984లో ఈ కమిటీ ఏర్పాటైంది.

సిఫారసు : జిల్లా ప్రణాళికా సంఘాన్ని జిల్లా కలెక్టరు లేదా మంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయాలి. బి.డి.ఓ. అధికారి అనే పదవిని రద్దు చేయాలి.

జి.వి.కె. రావు కమిటి 1985 : దీనిని గ్రామీణ అభివృద్ధి పై పాలనా ఏర్పాట్లను పరిశీలించేందుకు ఏర్పాటు చేసారు.

సిఫారసులు :

1) జిల్లా ప్రణాళికా విధాన రూపకల్పన అమలుకు జిల్లా ప్రధాన యూనిట్‌గా ఉండాలని పేర్కొంది.

2) డి.డి.ఓ. అనగా జిల్లా అభివృద్ధి అధికారి అనే పదవిని ఏర్పాటు చేయాలి. బి.డి.ఓ. పదవిని రద్దు చేయమని పేర్కొంది.

3) గడువు కాలంలోనే పంచాయితీరాజ్ ఎన్నికలు నిర్వహించాలి.

**L.M.**

రాజీవ్ గాంధి ప్రభుత్వం పంచాయితిరాజ్ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించేందుకు 1986లో ఈ కమిటిని నియమించారు.

సిఫారసులు : పంచాయితిరాజ్ వ్యవస్థను రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలని పేర్కొంది.

గ్రామ సభకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ కమిటి పేర్కొంది.

రాజీవ్ గాంధి ప్రభుత్వం పంచాయితిరాజ్ వ్యవస్థ రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలనే ఉద్దేశ్యంతో 64వ రాజ్యాంగ సవరణ బిల్లును 15 మార్చి 1989వ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 1989లో రాజీవ్ గాంధి ఎన్నికలలో ఓటమి చెందడంతో పార్లమెంటు ఈ బిల్లును పరిశీలించలేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. పార్లమెంటు దీనిని తిరస్కరించింది. పి.వి. నరసింహారావు ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ బిల్లును 1991 సెప్టెంబర్ 16న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. బిల్లును పార్లమెంటు 1992 డిసెంబర్ 22న ఆమోదించింది. రాష్ట్ర శాసన సభలు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో ఈ సవరణ చట్టం 24 ఏప్రిల్ 1993న అమలులోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ చట్టం రాజ్యాంగంలో దాని స్థానం.

రాజ్యాంగంలో దాని స్థానం : 9వ భాగంలో 243, 243 (A) నుంచి 243 (O) వరకు పంచాయితి రాజ్ వ్యవస్థను గూర్చి పేర్కొన్నారు.

243వ నిబంధన : పంచాయితిరాజ్ వ్యవస్థ నిర్వచనం జిల్లా పంచాయితి సమితి, గ్రామ పంచాయితి గ్రామం అనే వాటికి సరైన నిర్వచనం గవర్నర్ ఇస్తారు.

243 (A) నిబంధన : గ్రామ సభ, పంచాయితిరాజ్ వ్యవస్థకు గ్రామ సభ మూలాధారం. గ్రామ సభలో ఆ గ్రామ పంచాయితీలోని వయోజనులందరు సభ్యులుగా ఉంటారు. ఈ గ్రామ సభ సంవత్సరానికి రెండు సార్లు సమావేశమవుతుంది. సర్పంచ్ గ్రామ సభల సమావేశములు ఏర్పాటు చేసి అధ్యక్షతన వహిస్తారు.

నోట్ : గ్రామ సభను సంవత్సరానికి 2 సార్లు సమావేశపరచనిచో సర్పంచ్ పదవి రద్దు అవుతుంది.

గ్రామ సభ ప్రధానవిధి గ్రామ పంచాయితీ అకౌంట్ల, ఆడిట్ల నివేదికను పరిశీలించడం మరియు లబ్దిదారుల ఎంపిక. ఈ గ్రామ సభ శాసన విభాగంగా పనిచేసే గ్రామ పంచాయితి కార్యనిర్వాహక విభాగంగా పనిచేస్తుంది. ఈ గ్రామ సభ సమావేశానికి కోరిన మొత్తం సభ్యులలో 1/10 వంతు

నోట్ : మన గ్రామ సభను పోలిన స్థానిక ప్రభుత్వ వ్యవస్థ స్విట్జర్లాండ్ దేశంలో కలదు. దానిని ల్యాండ్ గేమాండ్ అంటారు.

బల్వంతరాయ్ కమిటి గ్రామ సభను ప్రస్తావించలేదు.

243 (B) ఆర్టికల్ : పంచాయితిరాజ్ స్వరూపం, 73వ రాజ్యాంగ సవరణ చట్టం మూడు అంచెల పంచాయితిరాజ్ స్వరూపాన్ని అందిస్తున్నది. అనగా గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, మధ్య స్థాయిలో పంచాయితీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్.

నోట్ : ఈ చట్టం ప్రకారం దేశమంతటా ఒకే విధమైన పంచాయితిరాజ్ స్వరూపం ఉండాలి. అయితే ఒక రాష్ట్రా జనాభా 20 లక్షలకు మించి ఉంటే మధ్య స్థాయి అయిన పంచాయితీ సమితిలను ఏర్పాటు చేసే అధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుంది.

243 (C) ఆర్టికల్ : పంచాయితీల నిర్మాణం లేదా సభ్యులు అధ్యక్షుల ఎన్నిక విధానం గ్రామ పంచాయితీ, పంచాయతీ సమితి జిల్లా పరిషత్‌లోని సభ్యులు అందరూ పౌరుల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. ప్రెసిడెంట్ అనగా మధ్య

స్థాయి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ పరోక్ష పద్ధతిన మాత్రమే ఎన్నుకోబడాలి. గ్రామ సర్పంచ్ ఎన్నిక ఆ రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ నిర్ణయించిన మేరకు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ఉంటుంది.

243 (D) ఆర్టికల్ : పంచాయితిరాజ్ వ్యవస్థలో సీట్ల రిజర్వేషన్, పంచాయితిరాజ్ వ్యవస్థలోని అన్ని స్థాయిలలో జనాభా ప్రాతిపదికన యస్.సి., యస్.టి.లకు రిజర్వేషన్లు కల్పించబడుతాయి. యస్.సి., యస్.టి. మహిళలకు వారికి అందించిన రిజర్వేషన్లలో 1/3 సీట్లను కేటాయించాలి. మహిళలకు పంచాయితిరాజ్ మొత్తం అన్ని స్థాయిలలో 1/3 వంతు సీట్లను రొటేషన్ పద్ధతి ప్రకారం కల్పించాలి. యస్.సి., యస్.టి. మహిళలతో కలిపి వెనుకబడిన తరగతుల వారికి అనగా బి.సి. వారికి రిజర్వేషన్లు కేటాయించడం ఆ రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ చట్టం రూపొందించాల్సి ఉంటుంది.

243 (E) ఆర్టికల్ : పంచాయితీరాజ్ వ్యవస్థల పదవీ కాలం అన్ని స్థాయిలలలో అందరి పదవీ కాలం 5 సంవత్సరాలు. ఒకవేళ ఒక వ్యవస్థ మధ్యలో రద్దు చేయబడితే 6 నెలల లోపు ఎన్నికలు నిర్వహించబడాలి. ఒకవేళ 6 నెలలు పదవీ కాలం ఉన్నచో ఆ సమయానికి ప్రత్యేకించి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదు.

243 (F) ఆర్టికల్ : రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ అర్హతలను అనర్హతలను నిర్ణయిస్తుంది. రాష్ట్ర ఎం.ఎల్.ఎ. ఎన్నిక కావడానికి కావల్సిన అర్హతలు, అనర్హతలే వీరికి వర్తిస్తాయి. అయితే వయస్సు మాత్రం 21 సంవత్సరాలు.
243 (G) ఆర్టికల్ : 11వ షెడ్యూల్ గురించి ఈ ఆర్టికల్ పేర్కొంటుంది. ఇందులో పంచాయితిరాజ్ 29 అధికార విధులను పేర్కొన్నారు. అవి 1) వ్యవసాయం - వ్యవసాయ విస్తరణ.

2) భూ అభివృద్ధి మరియు భూ సంస్కరణలు మరియు వృత్తిక సంరక్షణ.
3) చిన్న తరహా, నీటి పారుదల, నీటి వనరుల నిర్వహణ.
4) పశుపోషణ, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ
5) చేపల పెంపకం.
6) సామాజిక అడవుల పెంపకం.
7) గౌణ అటవి ఉత్పత్తులు
8) చిన్న తరహా పరిశ్రమ
9) ఖాదీ గ్రామీణ కుటీర పరిశ్రమ
10) గ్రామీణ గృహవసతి
11) త్రాగునీరు
12) ఇంధనం మరయు పశుగ్రాసం
13) రోడ్లు, వంతెనలు, జలమార్గాలు, పడవలు వంటి రవాణా సౌకర్యాలు
14) గ్రామీణ విద్యుద్దీకరణ, విద్యుత్ పంపిణీ
15) సాంప్రదాయేతర శక్తి వనరులు
16) పేదరిక నిర్మూలన పథకాలు
17) విద్య - ప్రైమరీ మరియు సెకండరీ లెవల్.
18) సాంకేతిక శిక్షణ విద్య, మరియు వృత్తి విద్య.

19) వయోజన విద్య

20) గ్రంథాలయాలు

21) సాంస్కృతిక కార్యక్రమాలు

22) మార్కెట్ ధరలు

23) ఆరోగ్యం, పారిశుద్ధ్యం, వైద్య శాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

24) కుటుంబ నియంత్రణ

25) స్త్రీ, శిశు సంక్షేమ

26) శారీరక, మానసిక, వికలాంగుల సంక్షేమం

27) బలహీన వర్గాల వారి సంక్షేమం అనగా యస్.సి., యస్.టి. వర్గాల వారికి

28) ప్రజా పంపిణీ వ్యవస్థ.

29) సామాజిక సంపద మరియు సంరక్షణ.

నోట్ : ప్రస్తుతం పై 29 అంశాలలో 12 అంశాలను స్థానిక ప్రభుత్వాలకు బదలాయించింది.

243 (H) ఆర్టికల్ : పంచాయితీల ఆదాయాలు.

రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ మేరకు పన్నుల విధింపు మరియు వసూలు, రాష్ట్ర ప్రభుత్వం విధించి వసూలు చేయు అవి పన్నులతో వాటి ఉదాహరణ రహదారి పన్నులు.

రాష్ట్ర ప్రభుత్వం అందించే గ్రాంట్‌లు : పంచాయితిలకి లభించిన నిధులను జమ చేయడానికి ఆ సొమ్మును ఖర్చు చేయుటకు రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయవచ్చును.

పంచాయితి ఆర్థిక వనరులు :

1) పన్నుల ద్వారా వచ్చే ఆదాయం

2) ఇంటి పన్ను, ఆస్తుల బదిలీ పై పన్ను, వాహనపు పన్ను, ప్రకటనల పై పన్ను, వృత్తి పన్ను, భూమి శిస్తు, జంతువులపై పన్ను, దుకాణాల పై పన్ను.

3) ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం

4) మూలధనం పై వచ్చే ఆదాయం/

5) విశ్రాంతి భవానలు, ఖాళీ స్థలాలు, మార్కెట్ పై వచ్చే ఆదాయం.

6) ప్రభుత్వం అందించే గ్రాంట్‌లు

7) సమాజ అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్ర రాష్ట్రాలు ఇచ్చే గ్రాంట్‌లు

8) దాతల ద్వారా వచ్చే విరాళాలు

9) ఆక్ట్రాయ్

243 (I) ఆర్టికల్ : రాష్ట్ర ఆర్థిక సంఘం, ప్రతి 5 సంవత్సరాలకి ఒక సారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. ఆర్థిక సంఘం యొక్క నిర్మాణం సభ్యుల నియామకం, వారి అర్హతలు మొదలగు వాటికి సంబంధించి రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ చట్టాలను రూపొందిస్తుంది.

విధులు : రాష్ట్ర ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి పంచాయితీరాజ్ వ్యవస్థలకు మధ్య ఆర్థిక వనరులను పంపిణీ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్‌కు సహాయ గ్రాంట్‌లను సకాలంలో అందేట్లు చర్యలు తీసుకుంటుంది.

నిర్మాణం : ఒక అధ్యక్షుడు, 4 సభ్యులు

నివేదిక : రాష్ట్ర ఆర్థిక సంఘం తన నివేదికను గవర్నర్‌కు సమర్పిస్తే గవర్నర్ దానిని రాష్ట్ర శాసన నిర్మాణ శాఖకు సమర్పిస్తారు.

నోట్ : ఎ.పి. పంచాయితి రాజ్ చట్టం 1994 మొదటి ఆర్థిక సంఘం 1994 జూన్ 24లో ఏర్పడింది. దీనికి మొదటి అధ్యక్షుడు లక్ష్మణస్వామి, ప్రస్తుత అధ్యక్షుడు సత్యనారాయణరావు.

243 (J) ఆర్టికల్ : ఆడిటింగ్, పంచాయితీల ఖర్చులను రికార్డు చేయుట, వాటి ఆడిటింగ్ సంబంధించి తగిన శాసనాలను రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ రూపొందిస్తుంది.

243 (K) ఆర్టికల్ : రాష్ట్ర ఎన్నికల సంఘం, పంచాయితీలకు సంబంధించి ఓటర్ జాబితాను తయారు చేయుట, ఎన్నికల నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ మొదలగు అధికారాలను స్టేట్ ఎలక్షన్ కమీషన్ కలిగి ఉంటుంది. స్టేట్ ఎలక్షన్ కమీషనకి కమీషనర్‌ను గవర్నర్ నియమిస్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ యొక్క పదవీ కాలం ఉద్యోగుల నిబంధనలను గవర్నర్ నిర్ధారిస్తారు. రాష్ట్ర శాసన నిర్మణ శాఖ చట్టం ద్వారా రూపకల్పన చేస్తుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ పదవీ కాలం 5 సంవత్సరాలు. కమీషనర్ హై కోర్టు న్యాయమూర్తి తొలగింపబడే విధంగా తొలగించబడతారు.

నోట్ : అనగా ఈన గవర్నర్‌చే నియమించబడి రాష్ట్రపతిచే తొలగించబడతారు.

ఆంధ్రప్రదేశ్‌లో 1994 జూన్ 18న మొదటి రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసారు. మొదటి ఎన్నికల సంఘం కమీషనర్ యస్. ఖాళీ పాండ్యిన్.

243 (L) ఆర్టికల్ : కేంద్ర పాలిత ప్రాంతాలకు అన్వయించుట, రాష్ట్రపతి ఆదేశానుసరించి కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ చట్టం అమలులోకి వస్తుంది.

243 (M) ఆర్టికల్ : ఈ విభాగం వర్తించని ప్రాంతాలు 1) నాగాలాండ్ 2) మేఘాలయా

3) మిజోరామ్

4) జమ్మూకాశ్మీర్

ఈ రాష్ట్రాలకు 73వ రాజ్యాంగ సవరణ చట్టం వర్తించదు. వెస్ట్ బెంగాల్‌లోని డార్జిలింగ్ గూర్ఖాహిల్ కౌన్సిల్ ప్రాంతాలలో కూడా ఈ విభాగం వర్తించదు.

244 (I) ఆర్టికల్ : ప్రకారం షెడ్యూల్డు ప్రాంతాలకు, ఆర్టికల్ 244 (2) ప్రకారం ఆదివాసి ప్రాంతాలకు 73వ రాజ్యాంగ సవరణ చట్టం వర్తించదు. మణిపూర్‌లోని జిల్లా కౌన్సిల్ అమలులో ఉన్న ప్రాంతాలలో కూడా ఈ చట్టం వర్తించదు.

243 (N) ఆర్టికల్ : పూర్వ శాసనముల కొనసాగింపు, 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన అనగా 24 ఏప్రిల్ 1993 తేది నుంచి ఒక్క సంవత్సరం వరకు అన్ని రాష్ట్రాలలో పూర్వపు పంచాయితీరాజ్ చట్టాలు

అమలులో ఉంటాయి. ఈ చట్టంలోని అంశాలను రాష్ట్ర శాసన సభ 2/3 వంతు మెజారిటీతో ఒక చట్టంను రూపొందించి ఆయా రాష్ట్రాలకు సంబంధించిన పంచాయితీరాజ్ చట్టాలను అమలులోకి తేవాల్సి ఉంటుంది.

నోట్ : అందుకనే ఎ.పి. ప్రభుత్వం 73 రాజ్యాంగ సవరణ చట్టానికి లోబడి పంచాయితిరాజ్ చట్టాన్ని రూపొందించేందుకు ఒక అనుభవజ్ఞుల కమిటి బి.పి.ఆర్. విఠల్ అధ్యక్షతన ఏర్పాటు చేసింది. ఈ కమిటి 1994 ఆంధ్రప్రదేశ్ పంఛాయితీరాజ్ బిల్లును రూపొందించి, రాష్ట్రానికి ఒక నివేదిక ద్వారా సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వం బి.పి.ఆర్. విఠల్ నివేదికను మరొక్కసారి పరిశీలించేందుకు అప్పటి పంచాయితిరాజ్ శాఖ మంత్రి డి.కె. సమరసింహారెడ్డి అధ్యక్షతన ఒక మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసింది. ఈ సంఘం చిన్న, చిన్న మార్పులు చేసి విఠల్ కమిటిని ఆమోదించింది. ఆ తరువాత ఎ.పి. పంచాయితిరాజ్ బిల్లును విధాన సభలో ప్రవేశపెట్టి దాని ఆమోద ముద్రలో గవర్నర్ ఆమోదానికి పంపారు. కాని గవర్నర్ ఆమోదించక రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేసారు. రాష్ట్రపతి ఎ.పి. పంచాయితిరాజ్ బిల్లును 20 ఏప్రిల్, 1994 ఆమోదించారు. ఎ.పి. పంచాయితిరాజ్ చట్టం 1994 మే, 30న అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసారు.

1) గ్రామ పంచాయితీ 2) మండల పరిషత్తు 3) జిల్లా పరిషత్తు.

243 (O) ఆర్టికల్ : పంచాయితీ ఎన్నికల వ్యవహారంలో కోర్టులు జోక్యం చేసుకోరాదు. పంచాయితిరాజ్ వ్యవస్థలోని నియోజకవర్గాల ఏర్పాట్ల సీట్ల కేటాయింపులకు సంబంధించి న్యాయస్థానాలలో ప్రశ్నించరాదు.

పంచాయితిరాజ్ ఎన్నికలను ప్రశిస్తూ ఎటువంటి దావాను న్యాయస్థానంలో దాఖలు చేయరాదు. అయితే ఎన్నికల వివాదాల విచారణ నిమిత్తం శాసనసభచే ఏర్పాటు చేయబడిన అధారిటీ ముందు పిటీషన్ దాఖలు చేసుకోవచ్చు.

నోట్ : రాష్ట్ర ప్రభుత్వం తెలివిగా మున్సిఫ్ కోర్టులను ప్రత్యేక అథారిటీగా ప్రకటించింది. అందువల్ల ఎ.పి.కి సంబంధించి మున్సిఫ్ కోర్టులే పంచాయితిరాజ్ ఎన్నికల విధానాలను విచారిస్తాయి. కాని మున్సిఫ్ కోర్టు హోదాలో కాకుండా ప్రత్యేక ట్రిబినల్ హోదాలో వీటిని విచారిస్తారు.

పట్టణ ప్రభుత్వాల పరిణామక్రమం మరియు దాని అర్థం :

పట్టణ పాలనకు పునాది అయిన వ్యవస్థ మున్సిపాలిటీ, మున్సిపాలిటి 'మున్సిపిమ్' అనే రోమన్ పదం నుంచి వచ్చింది. అనగా సంఘటితత్వం అని అర్దం. పట్టణంలోని, నగరంలోని గాని నివసించే పౌరులు ఆమోదించి ఎన్నుకొన్న వ్యక్తులతో కూడి స్థానిక పరిపాలనా ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకొన్న సంస్థను పురపాలక సంస్థ లేదా నగర పాలక సంస్థ అని పేర్కొంటారు. క్రీస్తు పూర్వం 500 సం॥ల నాడే భారతదేశంలో 16 నగర రాజ్యాలు ఉన్నట్టు చరిత్ర ద్వారా తెలుస్తుంది. మెగస్తనీస్ తన ఇండికా గ్రంథం నందు మోర్యుల రాజధాని పాటలీపుత్ర నగరం ప్రభుత్వం గురించి వివరించారు. ఆనాటి స్థానిక వ్యవస్థలును సభలు, సమితి, బోర్డులు అని పిలిచేవారు. 30 మంది సభ్యులు గల ఈ నగర పాలక వ్యవస్థ ప్రజలకు కావల్సిన అవసరాలను తీర్చేది. పరిపాలనకు సంబంధించి కార్యనిర్వాహణాధికారి "నాగరికుడు". ఇతడి విధులలో సహాయం అందించేందుకు "గోపక స్థానిక" అనే అధికారులు

నియమించబడ్డారు. కౌటిల్యుడి అర్ధశాస్త్రం కూడా నగర ప్రభుత్వ స్వరూపాన్ని వివరిస్తుంది. 1687 మొదటిసారిగా మద్రాస్ పట్టణానికి మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటైంది. 1726వ సంవత్సరంలో బొంబాయి, కలకత్తా నగరాలలో కూడా కార్పోరేషన్‌లు ఏర్పడ్డాయి. 1793 చార్టర్ చట్టం ప్రకారం నగర పాలక సంస్థలకు చట్టబద్ధత కల్పించారు. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం స్థానిక ప్రభుత్వాలకు స్వతంత్ర్య ప్రతిపత్తి కల్పించింది. దేశంలో వివిధ ప్రాంతాలలో సాయుధ జలగాల స్థావరాలు ఉన్నాయి. వాటిని కంటోన్మెంట్ అంటారు. సాయుధ బలగాలకు పౌర సదుపాయం కల్పించేందుకు కంటోన్మెంట్ బోర్డులను ఏర్పాటు చేస్తారు.

కంటోన్మెంట్ బోర్డు చట్టం 1924 ప్రకారం ప్రస్తుతం దేశంలో 63 కంటోన్మెంటు బోర్డులు ఉన్నాయి. క్రింది స్థాయిలో పట్టణ ప్రభుత్వాలను క్రింది మంత్రిత్వ శాఖ నియంత్రిస్తున్నాయి.

1) Ministry of Urban Development, 1985
2) Ministry of Defence Contonment Boards కి నియంత్రిస్తుంది.
3) Ministry of Home Affairs Union Territories లోని పట్టణ ప్రభుత్వాన్ని నియంత్రిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నగర పాలక సంస్థ కార్పోరేషన్‌లు 14.

1) హైద్రాబాద్, 1950 హైదరాబాద్ కార్పోరేషన్ చట్టం ప్రకారం : హైదరాబాద్, సికింద్రాబాద్‌లు రెండు కార్పోరేషన్‌లుగా ఉండేవి. 1960 ఆగష్టు 3న హైద్రాబాద్, సికింద్రాబాద్ రెండు కార్పోరేషన్‌లు ఒకటిగా విలీనం అయినాయి. 1971లో అది రద్దు అయినది. 1986లో తిరిగి ఏర్పాటైంది. హైదరాబాద్ కార్పోరేషన్ మొదటి మేయర్ మాడపాటి హనుమంతరావు. పూర్వకాలంలో కొత్వల్ ఈ బల్దియా నగర ప్రధాన మెజిస్ట్రేట్ గాను మున్సిపల్ కమీషనర్‌గాను పోలీస్ కమీషనర్‌గా వ్యవహరించేవాడు. ప్రస్తుతం హైదరాబాద్ కార్పోరేషన్‌లో 100 డివిజన్‌లు ఉన్నాయి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) హైదరాబాద్ | 2) వైజాగ్ | 3) విజయవాడ | 4) గుంటూరు | 5) రాజమండ్రి |
| 6) వరంగల్ | 7) కర్నూల్ | 8) కరీంనగర్ | 9) కాకినాడ | 10) ఏలూరు |
| 11) నెల్లూరు | 12) కడప | 13) అనంతపురం | 14) నిజామాబాద్ | |

74వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 :

రాజీవ్ గాంధి ప్రభుత్వం పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించే నగర పాలక బిల్లును 1989 ఆగష్టు నందు 65 సవరణ బిల్లుగా ప్రవేశపెట్టారు. లోక్‌సభ పై బిల్లును ఆమోదించగా రాజ్యసభ తిరిస్కరించింది. 1990 వి.పి. సింగ్ ఆధ్వర్యంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించిన నగర పాలక బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టగా అది తిరస్కరించబడినది. పి.వి. నరసింహారావు ప్రభుత్వం ఆ బిల్లును 16 సెప్టెంమర్ 1991న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 22 డిసెంబరు 1992 పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించింది. దేశంలోని సగాని కన్నా ఎక్కువ రాష్ట్రాల ఆమోదంతో 1993 జూన్ 1న ఈ చట్టం అమలులోకి వచ్చింది.

243 (P) ఆర్టికల్ :

నిర్వచనములు, జిల్లా మెట్రోపాలిత ప్రాంతం, మున్సిపాలిటీ ప్రాంతం, పంచాయితి అనే వాటికి సరియైన అర్థ వివరణ లేదా నిర్వచనం గవర్నర్ ఇచ్చారు.

243 (Q) ఆర్టికల్ :

మున్సిపాలిటీల ఏర్పాటు లేదా మూడు అంచెల స్వరూపం, ఈ చట్టం మూడు రకాల పుర సంఘాలకు వీలు కల్పిస్తుంది.

1) గ్రామీణ ప్రాంతం మంచి పట్టణ ప్రాంతంగా పరివర్తన చెందుతున్న ప్రాంతాన్ని నగర పంచాయితీగా గుర్తిస్తారు. జనాభా 5000లకు తక్కువగా 20000లకు మించకూడదు.

2) చిన్న చిన్న పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీలు అనగా 20000 జనాభా పైన 3 లక్షల లోపు.

3) పెద్ద, పెద్ద పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కార్పోరేషన్‌లలో జనాభా 3 లక్షలకు మించి

ఏదైనా ఒక ప్రదేశం నగరంగా గుర్తింపబడాలంటే

1) ఆ ప్రాంత జనాభా 5 వేలకు తగ్గకుండా ఉండాలి.

2) జన సంద్రత చ.కీ. 400 కాని అంతకన్నా ఎక్కువగానే ఉండాలి.

3) 75% పురుషులు వ్యవసాయేతర వృత్తులలో ఉండాలి.

4) ఆ ప్రదేశం పారిశ్రామిక ప్రాంతం కంటోన్మెంట్ ప్రాంతం అయి ఉండాలి.

నోట్ : 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలోని నగర జనాభా 28.83 కోట్లు అనగా 27.78%, 1991 జనాభా లెక్కల ప్రకారం జనాభా 23.1 కోట్లు అది మొత్తం జనాభాలో 27.4%

243 (R) నిబంధన :

మున్సిపలాలిటీల నిర్మాణం లేదా అధ్యక్షులు, సభ్యుల ఎన్నిక విధానం, ఈ 3 స్థాయిలలో సభ్యులందరు పౌరులచే ఎన్నుకోబడతారు. అధ్యక్ష ఎన్నిక విధానం, రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ నిర్ణయించిన మేరకు ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా పద్ధతిలో ఉండవచ్చు. మున్సిపాలిటీల పరిపాలనా నిర్వహణలో ప్రాతినిధ్యం వహించే యం.పి., ఎం.ఎల్.ఎ. లు సభ్యులుగా కొనసాగుతారు. రాజ్యసభ, శాసన మండలి సభ్యులు కూడా సభ్యులుగా కొనసాగుతారు.

నోట్ : అయితే వారు సంబంధిత మున్సిపాలిటి ఏరియాలో ఓటరుగా ఉండాలి. ప్రస్తుతం ఎ.పి.లో మున్సిపలాలిటీల అధ్యక్షులందరు పరోక్ష పద్ధతిలో ఎన్నుకోబడుతున్నారు.

243 (S) ఆర్టికల్ :

వార్డు కమిటీల ఏర్పాటు, 3 లక్షలు లేదా అంతకన్నా ఎక్కువ జనాభా గల మున్సిపాలిటీలు ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ వార్డులను కలిపి వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలి. వార్డు కమిటీలకు సంబంధించి చట్టాలను రూపొందించే అధికారం, రాష్ట్ర శాసన నిర్మాణ శాఖకు ఉంటుంది. వార్డు కమిటీ పరిధి యొక్క కమిటీ సభ్యుడు ఆ వార్డు కమిటీలో సభ్యుడుగా ఉండాలి. ఒకే వార్డుకు వార్డు కమిటి ఏర్పడినప్పుడు

ఆ వార్డు ప్రతినిధే అధ్యక్షుడిగా నియమించబడతాడు. రెండు లేదా అంతకన్నా ఎక్కువ వార్డులకు వార్డు కమిటి ఏర్పాటు చేసినపుడు ఆ వార్డు కమిటి ప్రతినిధులు తమలో ఒక్కరిని వార్డు కమిటి అధ్యక్షుడిగా ఎన్నిక చేస్తారు.

గ్రేడు మరియు వార్షిక ఆదాయ పరిధుల జాబితా :

ఆర్డ్ గ్రేడ్ మున్సిపాలిటి వార్షిక ఆదాయ పరిధి 150000 లోపు. సెకండ్ గ్రేడ్ మున్సిపలాలీటి వార్షిక ఆదాయ పరిధి 150000 నుంచి 30 లక్షల లోపు. ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ వార్షిక ఆదాయ పరిధి 30 లక్షల నుండి 50 లక్షల లోపు. స్పెషల్ గ్రేడ్ మున్సిపలాలీటీ వార్షిక ఆదాయ పరిధి 50 లక్షలు అంతకన్నా ఎక్కువ మరియు 80 లక్షల కన్నా తక్కువ. సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటి వార్షిక ఆదాయ పరిధి 50 లక్షల నుంచి 80 లక్షల కన్నా ఎక్కువ. ప్రస్తుతం ఎ.పి.లో మున్సిపాలిటీలోని వార్డు సంఖ్య 23 తక్కువ కారాదు. గరిష్టం 50కి మించరాదు. థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీలో 40 వేల జనాభా దాటకుండా ఉంటే కనీస వార్డుల సంఖ్య 23 గాను, అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే ప్రతి 4 వేల మందికి ఒక వార్డును పెంచుతూ గరిష్ట వార్డుల సంఖ్య 40కి ఉండాలి. సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీలో 40 వేల జనాభా దాటకుండా ఉంటే కనీస వార్డుల సంఖ్య 29 గాను అంతకంటే ఎక్కువ జనాబా ఉండే ప్రతి 4 వేల మందికి ఒక వార్డును పెంచుతూ గరిష్ట వార్డుల సంఖ్య 40కి ఉండాలి. ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటిలో 40 వేల జనాభా దాటకుండా ఉంటే కనీస వార్డుల సంఖ్య 29 గాను అంతకంటే ఎక్కువ జనాభా ఉండి 10 వేల మందికి ఒక వార్డును పెంచుతూ గరిష్ట వార్డుల సంఖ్య 42 కు ఉండాలి.

243 (T) ఆర్టికల్ :

మున్సిపాలిటీలలో సీట్ల రిజర్వేషన్, యస్.సి., యస్.టి.లకు జనాభాను బట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కేటాయించారు. యస్.సి., యస్.టి. రిజర్వు కాబడే స్థానాలలో 1/3 వంతు సీట్లు యస్.సి., యస్.టి. మహిళలకు కేటాయించారు. మొత్తం స్థానాలలో కనీసం 1/3 వంతు మహిళలకు కేటాయించారు. యస్.సి., యస్.టి. ఇతరులకు కేటాయించిన సీట్లను కలుపుకొని మున్సిపాలిటి అధ్యక్ష పదవిలో కొన్నింటిని యస్.సి., యస్.టి. మహిళలకు కేటాయించే విధంగా శాసన సభ చట్టాలను రూపొందించవచ్చు. పైన పేర్కొన్న రిజర్వేషన్ రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలి.

243 (V) ఆర్టికల్ :

మున్సిపాలిటీల పదవీ కాలం, మున్సిపాలిటీల సభ్యులు మరియు అధ్యక్షుల పదవీ కాలం 5 సంవత్సరాలు. ఒకవేళ మధ్య వ్యవస్థ రద్దు అయితే 6 నెలల లోపు ఎన్నికలు నిర్వహించబడతాయి. ఒకవేళ 6 నెలలు మాత్రమే పదవీ కాలం ఉన్నట్లయితే ఆ వ్యవధికి ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదు.

243 (V) ఆర్టికల్ :

నోట్ : మున్సిపాలిటీలోని సభ్యుల అర్హతలను విచారించు అధికారం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మున్సిఫ్ కోర్టులకు ఉంటుంది.

243 (W) ఆర్టికల్ :

12వ షెడ్యూలు గురించి పేర్కొంటుంది. అనగా మున్సిపాలిటీల 18 అధికారాలను గురించి పేర్కొంటుంది.

అవి :

1) పట్టణ ప్రణాళికా

2) భూ వాడకం నియంత్రణ మరియు భవన నిర్మాణం

3) సామాజిక, ఆర్థిక ప్రణాళికలు

4) రోడ్లు, వంతెనలు

5) నీటి సరఫరా

6) ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం

7) అగ్ని మాపక సేవలు

8) పట్టణ అడవులు, పర్యావరణ సంరక్షణ

9) బలహీన వర్గాల సంక్షేమం అనగా శారీరక, మానసిక వికలాంగులు

10) మురికివాడల అభివృద్ధి

11) పట్టణ పేదరిక నిర్మూలన

12) పార్కులు, ఆట స్థలాల వంటి పట్టణ సౌకర్యాల కల్పన

13) విద్యాభివృద్ధి మరియు సాంస్కృతికాభివృద్ధి

14) స్మశాన వాటికలు

15) జనన, మరణాల రిజిస్ట్రేషన్

16) భంగళ దొడ్లు

17) ప్రజా సౌకర్యాలు అనగా వీధి దీపాలు, పార్కులు, బస్టాండ్లు.

18) గోవదశల అనగా కాబేళకాల

ఆర్టికల్ (X) పన్నులు - నిధులు :

కొన్ని అంశాలకు సంబందించి పన్నులు విధించి వసూలు చేయు అధికారాలను మున్సిపాలిటీలకు ఆ రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన కొన్ని పన్నులలో వాటా : రాష్ట్ర ప్రభుత్వం అందించే కొన్ని సహాయక గ్రాంటులు మున్సిపాలిటీలకు సంబంధించి నిధులు జమ చేయడానికి సొమ్మును ఖర్చు చేయటానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయవచ్చు.

మున్సిపాలిటీల ఆదాయ మార్గాలు :

మున్సిపల్ సంస్థలు తమ మొత్తం ఆదాయంలో 2/3 వంతు స్థానిక పన్నుల ద్వారా పొందుతారు.

ఉదా : ఆక్ట్రాయ్ పన్ను, వినోదపు పన్ను, వ్యక్తి పన్ను, మార్కెట్ పన్ను, నీటి పన్ను, ప్రకటనలపై పన్ను, టోల్ టాక్స్.

ఆర్టికల్ 243 (Y) :

మున్సిపాలిటీల ఆర్థిక స్థితిగతుల పై కమీషన్ ఏర్పాటు :

243 (I) ప్రకారం ఏర్పాటు చేయబడిన ఆర్థిక సంఘం మున్సిపాలిటీల ఆర్థిక స్థితిని కూడా సమీక్షించాలి.

ఈ కమీషన్ రాష్ట్రానికి మున్సిపలాలీటీకి మధ్య ఆర్థిక వనరుల పంపిణి చేస్తుంది. రాష్ట్ర ప్రజలకు అందాల్సిన సహాయక గ్రాంటులను సకాలంలో అందునట్లు చూస్తుంది.

ఆర్టికల్ 243 (Z) : అకౌంటింగ్ మరియు ఆడిటింగ్ :

మున్సిపాలిటీలు చేయు ఖర్చు రికార్డు చేయుట వాటి ఆడిటింగ్‌కు సంబంధించి రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ చట్టాలను రూపొందిస్తుంది.

ఆర్టికల్ 243 (Z (a) ) : మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ, నియంత్రణకు సంబంధించిన అధికారాలను రాష్ట్ర ఎన్నికల సంఘం కలిగి ఉంటుంది. మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించిన శాసనములను రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ చట్టాలను రూపొందిస్తుంది.

ఆర్టికల్ 243 (Z(b)) : ఈ భాగంలోని అంశాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తిస్తాయి. అయితే రాష్ట్రపతి వాటికి వర్తింపజేస్తూ నోటిఫికేషన్ జారీ చేయాలి.

ఆర్టికల్ 243 (Z(c)) : 244 (1) ప్రకారం షెడ్యూలు ప్రాంతాలకు 244 (2) ప్రకారం ఆదివాసులకు ఈ విభాగం వర్తించదు. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లోని గుర్ఖాహిల్ కౌన్సిల్ ప్రాంతానికి ఈ విభాగం వర్తించదు.

ఆర్టికల్ 243 (Z (d) ) : జిల్లా ప్రణాళిక సంఘం : ప్రతి జిల్లాకు ఒక జిల్లా ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయాలి.

నోట్ : ఇది పంచాయితి మరియు మున్సిపాలిటీల పథకాలను క్రోడీకరించి మొత్తం జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన జిల్లా ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను ఏర్పాటు తయారు చేస్తుంది. రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ జిల్లా ప్రణాళికా సంఘానికి సంబంధించి ట్టాలను రూపొందిస్తుంది. ఈ సంఘంలో 4/5 వంతు సభ్యులు జిల్లా పంచాయితి మరియు మున్సిపాలిటి సభ్యులై ఉండాలి. జిల్లా పంచాయితి సభ్యులు, మున్సిపాలిటి సభ్యులు ఈ సభ్యులను ఎన్నుకుంటారు. అలా ఎన్నుకోబడే వారిలో మున్సిపాలిటిలకు జిల్లా పంచాయితీలకు చెందినవారు ఎంతమంది ఉండాలనేది, ఆ జిల్లాలోని గ్రామీణ ప్రాంథ జనాభా, పట్టణ ప్రాంత జనాభ నిష్పత్తి పై ఆధారపడి ఉంటుంది. జిల్లా ప్రణాళికా సంఘం చే రూపొందించబడిన ముసాయిదా అభివృద్ధి పథకాన్ని రాష్ట్ర గవర్నరుకు పంపాలి.

ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘం నిర్మాణం :

ఇంఛార్జి మంత్రి జిల్లా ప్రణాళికా సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. Z.D.P. ఛైర్మెన్ం వైస్ ఛైర్మెన్‌గా వ్యవహరిస్తారు. కలెక్టరు సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఈ కమిటీలో 25 మంది సభ్యులుంటారు. ప్రభుత్వం 3 సభ్యులను నామినేట్ చేస్తుంది. మిగిలిన 20 మంది జిల్లా పరిషత్ మరియు మున్సిపాలిటీలకు ఎన్నికైన సభ్యులు ఎన్నుకుంటారు. లోక్ సభ మరియు రాజ్యసభ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. రాజ్యసభ సభ్యులు ఏ జిల్లాలో ఉండాలనేది వారి ఇష్టానికి వదిలివేశారు. జిల్లాలోని మేయర్లు మున్సిపల్ కమీషనర్లు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు.

ఆర్టికల్ 243 (Z (e) ) : మెట్రోపాలిటన్ ప్రణాళికా సంఘం :

మెట్రో పాలిటన్ సిటిస్‌ను మహనగారాలు అంటారు. బాగా అభివృద్ధి చెంది ఒక ప్రాంతంలో గల కొన్ని మున్సిపాలిటీలు పంచాయితిలతో కలిపి మహా నగరాలు ఏర్పడుతుతాయి. 10 లక్షలు దాటిన ప్రాంతాన్ని

మెట్రోపాలిటన్ ప్రాంతంగా గుర్తిసారు. ప్రతి మెట్రోపాలిటన్ ప్రాంతానికి ఒక మైట్రోపాలిటన్ ప్రణాళికా సంఘం ఏర్పటు చేయాలి.

నోట్ : మెట్రోపాలిటన్ ఏరియా సమగ్రాభివృద్ధికీ అవసరమైన ముసాయిదా ప్రణాళికను ఆ సంఘం రూపొందిస్తుంది. రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ మెట్రోపాలిటన్ ప్రణాళికా సంఘానికి సంబంధించిన అంశాలపై రూపొందించవచ్చు. ఈ ప్రణాళికా సంఘంలోని మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని మున్సిపాలిటి సభ్యులు, పంచాయితి సభ్యులు అయి ఉండాలి. వారిని మున్సిపాలిటి సభ్యులు, పంచాయితి అధ్యక్షులు కలిసి ఎన్నుకుంటారు. వారిలో పంచాయితిలకు చెందినవారు మున్సిపాలిటీలకు చెందినవారు ఎంతమంది ఉండాలనేది వాటి జనాభా నిష్పత్తి పై ఆధారపడి ఉంటుంది.

మెట్రో పాలిటన్ ప్రణాళికా సంఘం రూపొందించిన ముసాయిదా అభివృద్ధి పథకాన్ని దాని అధ్యక్షుడు గవర్నరుకు సమర్పిస్తాడు.

ఆర్టికల్ 243 (f ) : పాతశాసనముల కొనసాగింపు :

74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తేదీ నుండి అనగా 1 జూన్ 1993 నుంచి 1 సంవత్సరం వరకు పాత శాసనాలు అమలులో ఉంటాయి. అయితే ఆ రాష్ట్ర నిర్మాణ శాఖ, ఒక సం॥లోపు ఈ చట్టానికి లోబడి చిన్న చిన్న మార్పులతో ఒక నూతన మున్సిపాలిటి చట్టాన్ని రూపొందిచాల్సి ఉంటుంది.

ఆర్టికల్ 243 (Z (g) ) : మున్సిపల్ ఎన్నికల పై న్యాయస్థానం జోక్యం

74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తేదీ నుండి అనగా 1 జూన్ 1993 నుంచి 1 సంవత్సరం వరకు పాత శాసనాలు అమలులో ఉంటాయి. అయితే ఆ రాష్ట్ర నిర్మాణ శాఖ ఒక సం॥ లోపు ఈ చట్టానికి లోబడి చిన్న చిన్న మార్పులతో ఒక నూతన మున్సిపాలిటి చట్టాన్ని రూపొందించాల్సి ఉంటుంది.

ఆర్టికల్ 243 (Z (g) ) ఆర్టికల్ :

మున్సిపల్ ఎన్నికలపై న్యాయస్థానం జోక్యం చేసుకోరాదు. మున్సిపాలిటి నియోజకవర్గాల పునః విభజన, సీట్ల కేటాయింపును ఏ న్యాయస్థానంలో ప్రశ్నించరావు. రాష్ట్ర శాసన నిర్మాణశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక అథారిటి ముందు మాత్రమే ఎన్నికల ఫిర్యాదులను దాఖలు చేయాలి.

నోట్ : ఎ.పి.లో మున్సిఫ్ కోర్టు మున్సిపల్ వాయిదాలను విచారిస్తుంది.

# 10. కమీషన్స్

అటార్ని జనరల్ : రాజ్యాంగంలోని 5వ భాగం 1వ అధ్యాయం 76వ నిబంధన అటార్ణి జనరల్ గురించి పేర్కొంటుంది.

అర్హతలు : రాష్ట్రపతి నిర్ణయిస్తారు అనగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి అర్హతలు.

నియామకం : రాష్ట్రపతి నియామకం చేస్తారు.

పదవీ కాలం : రాష్ట్రపతి అభీష్టం మేరకు లేదా విశ్వాసం మేరకు కొనసాగుతాయి.

తొలగింపు : రాష్ట్రపతి తొలగిస్తారు.

రాజీనామా : తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించాలి.

వేతనం : రాష్ట్రపతి నిర్ణయిస్తారు అనగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి వేతనం లభిస్తుంది. 30000 రూపాయలు భారత సంఘటిత నిధి నుండి గ్రహిస్తారు. ఐ.టి. ఉండదు.

విధులు : రాష్ట్రపతి మరియు ప్రభుత్వానికి న్యాయ సలహాదారులు భారత ప్రభుత్వ ప్రథమ ప్రధాన న్యాయాధికారి. పార్లమెంటు సమావేశాలలో పాల్గొంటాడు, ప్రసంగిస్తారు. సభ్యుల సౌకర్యాలు కలిగి ఉంటారు. కాని ఓటు హక్కు కలిగి ఉండదు. అటార్నీ జనరల్‌కి విధులతో సహాయం అందించడానికి ఒక సొలిసిటర్ జనరల్ ఉంటారు.

నోట్ : ప్రస్తుత సొలిసిటర్ జనరల్ జి. వాహనపతి, మొదటి అటార్నీ జనరల్ యం.సి. సెటల్వడ్ ప్రస్తుత అటార్నీ జనరల్ మిలన్ కుమార్.

కంట్రోలర్ ఆడిటర్ జనరల్ :

రాజ్యాంగంలో 5వ భాగం 5వ అధ్యాయం 148 నుంచి 151 వరకు గల నిబంధనలు సి.ఎ.జి. గురించి పేర్కొంటాయి. ప్రారంభంలో 148 యాక్ట్ ప్రకారం భారతదేశానికి ఒక సి.ఎ.జి. ఉండేవారు.

నోట్ : సి.ఎ.జి. నుంచి ఎకౌంట్స్ విభాగాన్ని 1976లో వేరు చేసారు.

అర్హతలు : పార్లమెంటు నిర్ణయిస్తుంది. అనగా 10 సంవత్సరాలు పాలనా అనుభవం ఉండాలి.

నియామకం : రాష్ట్రపతి నియమిస్తాడు.

పదవి ప్రమాణ స్వీకారం: రాష్ట్రపతిచే ప్రమాణ స్వీకారం చేయబడుతారు.

పదవీ కాలం : 6 సం॥లు లేదా 65 సం॥ల వయస్సు ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.

రాజీనామా : రాష్ట్రపతికి సమర్పించాలి.

తొలగింపు : పార్లమెంటు అభిశంసన తీర్మాణం ద్వారా 2/3 వంతు మెజారిటీతో తొలగించబడుతారు.

విధులు : సి.ఎ.జి. కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌ను తనిఖి చేస్తారు.

నోట్ : ప్రభుత్వ ఖాతాల సంఘానికి ప్యాక్ ఇతని స్నేహితుడని, తత్త్వవేత్త అని మార్గదర్శకుడు అని అభివర్ణిస్తారు. ఇంకా పాక్‌కి సి.ఎ.జి. ను అదనపు కళ్లు, అధనపు చేతులు, అదనపు చెవులుగా భావిస్తారు.

నివేదిక : సి.ఎ.జి. తన నివేదికను కేంద్రంలో రాష్ట్రపతికి, రాష్ట్రాలలో గవర్నర్‌కు సమర్పిస్తారు.

జీతభత్యాలు : సుప్రీం కోర్టు న్యాయమూర్తి వేతనం 30,000 లభిస్తుంది. భారత సంఘటిత నిధి నుండి గ్రహిస్తారు. ఐ.టి. ఉండదు.

డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారి ఉద్దేశ్యంలో రాజ్యాంగ ఉన్నత పదవులలో కంట్రోలర్ ఆడిటర్ జనరల్ అతి ముఖ్యులు. భారత సంఘటిత నిధికి లేదా భారత ప్రభుత్వానికి సి.ఎ.జి. కావలి కుక్కవలె పనిచేస్తాడు.

నోట్ : పదవీ విరమణ తరువాత ఇతను ఏ ప్రభుత్వ ఉద్యోగం చేపట్టరాదు.

మొదటి సి.ఎ.జి. జనరల్ నరహరిరావు. ప్రస్తుతం వినోద్ రాయ్.

UPSC -

రాజ్యాంగంలోని 14వ భాగం 315 నుంచి 323 వరకు గల నిబంధనలు యు.పి.యస్.సి. గురించి పేర్కొంటున్నాయి.

315 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఒక యు.పి.యస్.సి. ఉంటుంది.

అర్హతలు : UPSC అధ్యక్షులు, సభ్యుల అర్హతలను రాష్ట్రపతి నిర్ణయిస్తాడు. 10 సంవత్సరాల పరిపాలనా అనుభవం ఉండాలి.

నియామకం : ఆర్టికల్ 316 ప్రకారం UPSC చైర్మెన్ మరియు 8 మంది సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడు.

పదవీ కాలం : 6 సం॥లు లేదా 65 సం॥ల వయస్సు. ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.

తొలగింపు : అవినీతి, అక్రమ ప్రవర్తన, బంధుప్రీతి, అసమర్థత కారణాలకు సుప్రీం కోర్టులో నేర విచారణ జరిపి సుప్రీం కోర్టు సలహా మేరకు రాష్ట్రపతి తొలగిస్తారు. సుప్రీం కోర్టు సలహాను రాష్ట్రపతి తప్పక పాటించాలి. రాష్ట్రపతి క్రింది విషయాలలో తనకు తానుగా వీరిని తొలగించే అధికారం కలిగి ఉంటారు.

1) దివాలా తీయడం
2) ఇతర ఉద్యోగం చేయడం
3) దీర్ఘకాలిక అస్వస్థతకు గురి కావడం
4) జైలు శిక్ష పడడం

రాజీనామా : చైర్మెన్ మరియు సభ్యులు తమ రాజీనామా రాష్ట్రపతికి సమర్పించాలి.

జీతభత్యాలు : చైర్మెన్‌కు 30వేలు, ఇతర సభ్యులకు 26 వేలు. భారత సంఘటిత నిధి నుండి వీటిని గ్రహిస్తారు. ఐ.టి. ఉండదు.

విధులు : సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలను భర్తీ చేయడం, నివేదికలను రాష్ట్రపతికి సమర్పించాలి.

పరిమితులు : పదవి విరమణ తరువాత ఏ ప్రభుత్వ ఉద్యోగాన్ని చేపట్టరాదు. అయితే సభ్యులు చైర్మెన్ పదవి చేపట్టవచ్చు.

1919 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం పబ్లిక్ సర్వీస్ కమీషన్ 1926లో ఏర్పాటు కాగా మొదటి చైర్మెన్ సర్రాస్ భార్కర్. భారత తొలి యు.పి.యస్.సి. చైర్మెన్ హెచ్.కె. కృష్ణలాణి. భారత ప్రస్తుత చైర్మెన్ సుభీర్ దత్తా.

## ఎలక్షన్ కమీషన్

రాజ్యాంగంలో 15వ భాగం 324 నుంచి 329 వరకు గల నిబంధనలు ఎలక్షన్ కమీషన్ గురించి పేర్కొంటున్నాయి. ఆర్టికల్ 324 ప్రకారం భారతదేశానికి ఒక ఎన్నికల సంఘం ఉంటుంది. 1989 వరకు కేంద్రంలో ఏక సభ్య ఎన్నికల సంఘం అమలులో ఉంది. 16 అక్టోబర్ 1989న రాజీవ్‌గాంధి ప్రభుత్వం ఏక సభ్య ఎన్నికల సంఘంను రద్దు చేసి త్రిసభ్య ఎన్నికల సంఘంను ఏర్పాటు చేసింది. జనవరి 1990లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం త్రిసభ్య ఎన్నికల సంఘాన్ని రద్దు చేసి తిరిగి ఏక సభ్య ఎన్నికల సంఘంను ఏర్పాటు చేసింది. అక్టోబర్ 1993లో పి.వి. ప్రభుత్వం ఏకసభ్య ఎన్నికల సంఘంను రద్దు చేసి త్రిసభ్య ఎన్నికల సంఘంను ఏర్పాటు చేసింది. దాని ప్రకారం ఒక్క ఎన్నికల ప్రధాన అధికారి, అద్దరు అదనపు ఎన్నికల అధికారులు ఉంటారు. వీరు నిర్ణయాలు తీసుకోవడంలో మెజారిటీ ప్రతిపాదన వ్యవహారించాలి.

సభ్యుల సంఖ్య : రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

నియామకం : ఈ ముగ్గురిని రాష్ట్రపతి నియమిస్తాడు.

పదవీ కాలం : 6 సం॥లు లేదా 65 సం॥లు ఏది ముందు అయితే అది.

తొలగింపు : ఛీఫ్ ఎలక్షన్ కమీషనరును పార్లమెంటు 2/3 వంతు మెజారిటీతో తొలగిస్తుంది. ఇతర ఎన్నకల అధికారులను చీఫ్ ఎలక్షన్ కమీషన్ సలహా మేరకు రాష్ట్రపతి తొలగిస్తారు.

రాజీనామా : వీరు తమ రాజీనామాలను రాష్ట్రపతికి సమర్పిస్తా.

విధులు : రాష్ట్రపతి, రాష్ట్ర శాసన సభలు పార్లమెంటు ఉప రాష్ట్రపతి ఎన్నికలను నిర్వహిస్తుంధి.

నోట్ : స్థానిక ప్రభుత్వ ఎన్నికలు తప్ప మిగిలినవి.

నివేదికలు : ఎన్నికల సంఘం తన నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

జీతభత్యాలు : సుప్రీం కోర్టు న్యాయమూర్తి వేతనం 30 వేలు, భారత సంఘటిత నిధి నుండి గ్రహిస్తారు. ఐ.టి. ఉండదు.

మొదటి సార్వత్రిక ఎన్నికలు 1952 నిర్వహిస్తారు. ప్రస్తుత లోక్‌సభ 14వది. ఫస్ట్ చీఫ్ ఎలక్షన్ కమీషనర్ సుకుమార్‌సింగ్. ఎక్కువ రోజులు అనగా 8 సంవత్సరాల 9 నెలలు 11 రోజులు చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గా కె.వి.కె. సుందరం, తక్కువ రోజులు అనగా 4 నెలల 6 రోజులు చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గా డా॥ కె. నాగేంద్ర వర్మ. ఎన్నికల ప్రధాన అధికారిగా పనిచేసిన మహిళ వి.యస్. రమాదేవి. వివాదాస్పద మరియు ఎన్నికల సంస్కరణలు ప్రవేశపెట్టింది టి.ఎన్. శేషన్. రామన్ మెగాసెస్సే అవార్డు పొందినవారు టి.ఎన్. శేషన్ మరియు జె.ఎన్. లింగ్డో ప్రస్తుత కమీషనర్.

1) యం.ఎన్. గోపాలస్వామి అయ్యంగార్  2) నవీన్ చావ్లా  3) యస్.వి. ఖురేషి

## ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమీషన్)

రాజ్యాంగంలోని 280వ నిబంధన భారతదేశానికి 2 సం॥ లోపు ఒక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొంటుండగా 1951 నవంబరులో మొదటి ఆర్థిక సంఘం ఏర్పాటు చేయబడగా దానికి కె.సి. నియోగి ఛైర్మెన్‌గా వ్యవహరించాడు. ఇది రాజ్యాంగబద్ధమైన సంస్థ.

అర్హతలు : ఛైర్మెన్ మరియు సభ్యుల అర్హతలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

నియామకం : ఛైర్మెన్ మరియు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడు.

నిర్మాణం : ఒక ఛైర్మెన్ నలుగురు సభ్యులుంటారు.

పదవీ కాలం : రాష్ట్రపతి నిర్ణయిస్తారు. అనగా 5 సంవత్సరాలు

విధులు : కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరులను పంపిణీ చేస్తుంది. రాష్ట్రాలకు అందాల్సిన సహాయ గ్రాంటులను సకాలంలో అందేటట్లు చూస్తుంధి.

నివేదికలు : రాష్ట్రపతికి సమర్పిస్తుంది. రాజీనామా రాష్ట్రపతికి సమర్పిస్తారు. ఎఫ్.సి. సిఫారసులు సలహా రూపకమైనవి. ప్రస్తుత ఫైనాన్స్ కమీషన్ పదమూడవది. ఛైర్మెన్ విజయ్‌కేల్‌కర్ ప్రస్తుతం 12వ ఫైనాన్స్ కమీషన్ సిఫారుసులు అములో ఉన్నాయి. 2009 అక్టోబర్ నాటికి 13వ సిఫరాసు ఫైనాన్స్ కమీషన్ నివేదికను

సమర్పించాలి. 2010 ఏప్రిల్ 1 నుంచి 2015 మార్చి 31 మధ్య ఈ కమిటీ సిఫారసులు అమలులో ఉన్నాయి.

## ప్రణాళికా సంఘం :

రాజ్యాంగ బద్ధమైన సంస్థ కాదు. అనగా రాజ్యాంగేతర సంస్థ ఇది. చట్టబద్ధమైన సంస్థ కాదు. అనగా శాసనేతర సంస్థ. రాజ్యాంగంలోని 7వ షెడ్యూలు నందు ఉమ్మడి జాబితాలో ఆర్థిక, సామాజిక ప్రయాళికలు అనే అంశం ఆధారంగా దీనిని కేంద్ర క్యాబినెట్ మార్చి 15, 1950లో ఏర్పాటు చేసింది.

విధులు : దేశంలో ఆర్థిక, సామాజిక ప్రణాళికను రూపొందించటం ఇది కేవలం సలహా రూపక సంస్థ.

నిర్మాణం : 1) ప్రధాన మంత్రి అధికార రీత్యా అధ్యక్షుడు.

2) ఒక డిప్యూటీ చైర్మెన్ ఉంటాడు. ఇతన్ని సెంట్రల్ క్యాబినేట్ నియమిస్తుంది. ఇతనికి కేంద్ర క్యాబినేట్ హోదా ఉంటుంది.

3) ప్రారంభంలో గుల్జారీలాల్ నందా మొదటి డిప్యూటీ కమీషనర్.

4) పూర్తికాల ఉపాధ్యక్ష పదవి ఏర్పాటు చేసిన తర్వాత వి.టి. కృష్ణమాచారి డిప్యూటీ ఛైర్మెన్ అయ్యారు.

5) ప్లానింగ్ కమీషన్ నందు ఆర్థిక ప్రణాళికల మంత్రులు అధికార రీత్యా సభ్యులు.

6) ప్లానింగ్ కమీషన్ నందు 4 నుండి 7 మంది దాకా సభ్యులు ఉంటారు.

నోట్ : వీరికి కేంద్ర రాజ్యమంత్రి హోదా ఉంటుంది. I.A.S. లో సీనియర్ అయిన వ్యక్తి కార్యదర్శిగా వ్యవహరిస్తాడు.

నోట్ : రాష్ట్ర ప్రభుత్వాలకు P.C. లో ప్రాతినిధ్యం ఉండదు. న్యూ ఢిల్లీలో యోజన భవన్ ప్రణాళికా సంఘ అధికార భవనం ప్రణాళికా సంఘ అధికార పత్రిక యోజన P.C. ని సూపర్ క్యాబినేట్ అని పిలుస్తారు. P.C. కి ప్రస్తుత డిప్యూటీ ఛైర్మెన్ మాంటెక్సింగ్ అహ్లువలియా.

## NATIONAL DEVELOPMENT COUNCIL - (N.D.C)

N.D.C. కూడా రాజ్యాంగేతర, శాసనేతర సంస్థ, N.D.C. 1952 ఆగష్టు 6న ప్రణాళికా సంఘానికి అనుబంధంగా ఏర్పాటు చేసారు. దీనిని సెంట్రల్ క్యాబినేట్ ఏర్పాటు చేసింది.

విధులు : దేశంలో అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడం.

నిర్మాణం :

1. Primeminister is president.
2. All cabinet ministers are members.
3. All Chiefministers are members.
4. UT Chiefministers and Letnent Governers.
5. Planning Commission Secretary.
   N.D.C. Secretary గా వ్యవహరిస్తాడు.
6. N.D.C. ఎజెండాను P.C. తయారు చేస్తుంది.

7. దీనిని కూడా సూపర్ క్యాబినేట్ అని పేర్కొంటారు.

National Integration Council (జాతీయ సమైక్యతా మండలి) :

ఇది కూడా రాజ్యాంగేతర శాసనేతర వ్యవస్థ. 1961 జాతీయ సమైక్యతా సమస్యను చర్చించి పరిశీలించుటకు ప్రథమ జాతీయ సమైక్యతా సదస్సు జరిగింది. ఫలితంగా N.I.C. ని ఏర్పాటు చేసింది.

నిర్మాణం :

1) P.M. అధికారరీత్యా అధ్యక్షుడు.

2) కేంద్ర మంత్రిమండలి సభ్యులందర

3) జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీ నాయకులు.

4) కార్మిక సంఘాల ప్రతినిధులు

5) మహిళా సంఘ ప్రతినిధులు, సంఘ సంస్కర్తలు

6) పత్రికా రంగానికి చెందిన ప్రతినిధులు.

## అంతరాష్ట్రమండలి

ఆర్టికల్ 263 ప్రకారం రాష్ట్రపతి 1990లో అంతరాష్ట్ర మండలిని ఏర్పాటు చేసాడు. సర్కారియా కమీషన్ సిఫారసుల మేరకు

విధులు : 1) వ్యవసాయం, అడవులు, అల్పసంఖ్యాక వర్గాల వారు ఆరోగ్యం వంటి ఉమ్మడి ప్రయోజనాలను రాష్ట్రం, రాష్ట్రాల మధ్య కేంద్రం, రాష్ట్రాల మధ్య చర్చించడం.

నిర్మాణం : 1) P.M. అధికార రీత్యా అధ్యక్షుడు.

2) అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు

3) P.M. చే నియమించబడి కేంద్ర హోం మంత్రితో సహా 6 మంది కేంద్ర క్యాబినేట్ మంత్రులు.

నోట్ : ఇది సం॥నికి 3 సార్లు సమావేశమవ్వాలి.

ఇది కేవలం సలహారూపక సంస్థ మాత్రమే.

**అడ్వకేట్ జనరల్ :**

ప్రస్తుత అడ్వకేట్ జనరల్ సి.వి. మోహన్‌రెడ్డి ఆర్టికల్ 165 పేర్కొంటుంది.

అర్హతలు : హై కోర్టు న్యాయమూర్తి అర్హతలు కలిగి ఉండాలి.

నియామకం : గవర్నరు నియమిస్తాడు.

పదవీ కాలం : గవర్నరు విశ్వాసం మేరకు.

తొలగింపు : గవర్నరు తొలగిస్తాడు. రాజీనామాను గవర్నకు సమర్పించాలి.

జీతభత్యాలు : గవర్నరు నిర్ణయిస్తాడు. హై కోర్టు న్యాయమూర్తి వేతనం 26 వేలు లభిస్తుంది. రాష్ట్ర సంఘటిత నిధి నుండి గ్రహిస్తారు. ఐ.టి. ఉండదు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ప్రధాన న్యాయాధికారి. రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నరుకు న్యాయ సలహాదరుడు. రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ సమావేశాలలో పాల్గొని ప్రసంగిస్తారు. వారి సౌకర్యాలు కలిగి ఉంటాడు. కాని

ఓటు హక్కు కలిగి ఉండదు.

**స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్** (S.P.S.C) :

S.P.S.C. 315వ నిబంధన ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక S.P.S.C. ఉంటుంది.

నియామకం : ఛైర్మెన్ మరియు సభ్యులను గవర్నరు నియమిస్తాడు.

పదవీ కాలం : 6 సం॥లు లేదా 62 సం॥ల వయస్సు ఏది ముందు అయితే అది.

రాజీనామా : గవర్నరుకు సమర్పించాలి.

తొలగింపు : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహా మేరకు రాష్ట్రపతి తొలగిస్తాడు.

నోట్ : సస్పెండ్ చేసే అధికారం మాత్రమే గవర్నరుకు కలదు.

విధులు : రాష్ట్రంలో గ్రూపు సర్వీసులను భర్తీ చేయడం.

నివేదికలు : గవర్నరకు సమర్పించాలి.

నోట్ : ఇది స్వతంత్ర వ్యవస్థ.

ప్రస్తుత ఛైర్మెన్ వై. వెంకట్రామిరెడ్డి.

**జాతీయ షెడ్యూల్డు కులాల జాతుల కమీషన్ :**

338 నిబంధన ప్రకారం, యస్.సి., యస్.టి. ల సంక్షేమానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని పేర్కొంటుంది. మొదట యస్.సి., యస్.టి. లకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు యస్.సి., యస్.టి. కమషన్ 1978లో ఏర్పాటు చేసారు.

నోట్ : కేంద్ర హోంశాఖ తీర్మాణంలో దీనిని ఏర్పాటు చేసారు. మొదట అధ్యక్షులు 'బోలా పాశ్వాన్ శాస్త్రి' 1978 సంవత్సరం.

1987లో National Commission for SC, S.T. ని ఏర్పాటు చేసారు.

65వ రాజ్యాంగ సవరణ చట్టం 1990 ప్రకారం జాతీయ యస్.సి., యస్.టి. కమీషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించారు. ఈ చట్టం ప్రకారం 6 గురు సభ్యులతో రామ్‌దాన్ ఛైర్మెన్ మొదటి కమీషన్‌ను ఏర్పాటు చేసారు. రెండవ కమీషన్ 1995లో ఏర్పాటు చేయగా ఛైర్మెన్ హెచ్. హనుమంతప్ప నియమించబడ్డాడు. మూడవ కమీషన్ 1998 ఛైర్మెన్ 'దిలీప్ సింగ్ గురియా' 89వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ప్రకారం National SC, ST కమీషన్‌ను రెండుగా విభజించారు.

1. National S.C. Commission
2. National S.T. Commission

Note : ఈ కమీషన్‌ను ఛైర్మెన్ కేంద్ర క్యాబినేట్ మంత్రి హోదా కలిగి ఉండాలి. వైస్ ఛైర్మెన్‌లు కేంద్ర రాజ్య మంత్రి హోదా కలిగి ఉండాలి. సభ్యులకు భారత కార్యదర్శి హోదా ఉంటుంది.

National S.C. Commission : 338 నిబంధన ప్రకారం ఒక జాతీయ S.C. Commission ఏర్పాటు చేయబడాలి.

అర్హతలు : వీరి అర్హతలను రాష్ట్రపతి నిర్ణయిస్తాడు. S.C. Commission ను కూడా.

నిర్మాణం : ఈ కమీషన్‌ను ఒక ఉపాధ్యక్షుడు, అధ్యక్షుడు, మహిళా సభ్యులతో సహా ముగ్గురు సభ్యులు.

నియామకం : రాష్ట్రపతి నియామకం చేస్తారు.

పదవీ కాలం : 3 సం॥లు

రాజీనామా : రాష్ట్రపతి సమర్పించాలి

విధులు : యస్.సి. వారికి కల్పించబడిన ప్రత్యేక విధులను సంరక్షించుట వాటి పై పరిశీలన జరుపుట, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన కేంద్ర రాష్ట్ర కార్యక్రమాలలో పాల్గొనుట, సలహాలు ఇవ్వడం.

నివేదికలు : కమీషన్ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా రాష్ట్రపతి పార్లమెంటుకు సమర్పిస్తాడు. ఒకవేళ కమీషన్ నివేదికలో ఏదైనా కొంత భాగం రాష్ట్ర ప్రభుత్వానికి చెందినది అయి ఉంటే దానిని రాష్ట్రపతి గవర్నర్‌కు పంపాలి. గవర్నర్ ఆ నివేదికను శాసన నిర్మాణ శాఖకు సమర్పిస్తారు.

కమీషన్ హోదా : ఈ కమీషన్ సివిల్ కోర్టు హోదాను కలిగి ఉంటుంది. ఈ కమీషన్ తన పని విధానాన్ని తానే నియంత్రించుకుంటుంది. 2004లో లో తొలి జాతీయ యస్.సి. సంఘం ఏర్పడగా దాని అధ్యక్షుడు సూరజ్ ఖాన్ అయితే ఆయన మరణంతో భూటా సింగ్ ప్రస్తుత ఛైర్మెన్‌గా నియమించబడ్డాడు.

**నేషనల్** S.T. **కమీషన్ :**

ఆర్టికల్ 338 (A) ప్రకారం జాతీయ ST కమీషన్ ఏర్పాటు చేయబడాలి.

ఆశయం : రాజ్యాంగం ద్వారా ST లకు సంక్రమించే వివిధ రక్షణలను పరిశీలించి వాటిని అమలు చేయడం.

నిర్మాణం : ఈ కమీషన్ నందు ఒక అధ్యక్షుడు, ఒక ఉపాధ్యక్షుడు, ఒక స్త్రీ సభ్యురాలితో కలిపి ముగ్గురు సభ్యులు ఉంటారు.

నియామకం : రాష్ట్రపతిచే నియమించబడుతుంది.

పదవీకాలం : 3 సం॥లు

విధులు : ST ప్రత్యేక హక్కును సంరక్షించుట, వాటిపై పరిశీలన జరుపుట, ST వారికి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనుట సలహాలను అందించుట.

నివేదికలు : ఈ కమీషన్ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా రాష్ట్రపతి దానిని పార్లమెంటుకు సమర్పిస్తారు.

కమీషన్ హోదా : సివిల్ కోర్టు హోదాను కలిగి ఉంటుంది. తన పని విధానాన్ని తానే నియంత్రించుకుంటుంది.

నోట్ : 2004 నేషనల్ యస్.టి. కమీషన్ ఏర్పాటు కాగా దాని తొలి ఛైర్మెన్ కున్వర్ సింగ్.

**నేషనల్** B.C. **కమీషన్ :**

340 నిబంధన ప్రకారం రాష్ట్రపతి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారి పరిస్థితులపై ఒక నివేదికను సమర్పించేందుకు ఒక బి.సి. కమీషన్‌ను ఏర్పాటు చేయాలి.

సుప్రీం కోర్టు మండల కేసు తీర్పును అనుసరించి జాతీయ బి.సి. కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి జాతీయ బి.సి. కమీషన్ చట్టం 1992 న విడుదల చేసింది. ఈ చట్టం ఏప్రిల్ 2, 1993లో అమలులోకి వచ్చింది.

నిర్మాణం : కమీషన్ నందు ఒక ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, నలుగురు సభ్యులుంటారు.

1) సుప్రీం కోర్టు, హై కోర్టు న్యాయమూర్తి, ఛైర్మెన్‌గా ఉండాలి.

2) ఒక సామాజికవేత్త సభ్యునిగా వెనుకబడిన తరగతుల విషయాలలో విజ్ఞానం ఉన్న వ్యక్తులు ఇతర సభ్యులుగా ఉండాలి.

1995లో దీనిని ఒక ఉపాధ్యక్ష పదవిని ఏర్పాటు చేసారు.

నియామకం : కేంద్ర ప్రభుత్వ నియామకం చేస్తుంది.

పదవీ కాలం : 3 సం॥లు

రాజీనామా : కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

తొలగింపు : కేంద్రం వీరిని తొలగిస్తుంది.

1) దివాళా తీసినపుడు

2) శిక్ష పడడం

3) కోర్టు ధిక్కారణకు పాల్పడటం

4) 3 సమావేశాలకు హాజరు కానప్పుడు

విధులు : B.C. ల యొక్క ఫిర్యాదులను పరిశీలిస్తుంది. కేంద్రానికి సలహాలు అందిస్తుంది. కేంద్రం OBC జాబితాలోకి కొత్తవారిని చేర్చుకోవడం లేదా ఫిర్యాదులను స్వీకరించడానికి మార్గదర్శకాలను రూపొందించడం. ప్రస్తుత B.C. కమీషన్ ఛైర్మెన్ S. రత్నవేల్ పాండ్యన్.

**నేషనల్ కమీషన్ ఫర్ మినిస్టీస్ :**

దీనికి రాజ్యాంగ హోదా కల్పించాలనే 103వ రాజ్యాంగ సవరణ బిల్లును 2004 డిసెంబర్ 23న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ మినిస్టీ కమీషన్ ప్రస్తుత ఛైర్మెన్ షఫి ఖురేషి.

**జాతీయ మహిళా సంఘం :**

National Commission for Women, జాతీయ మహిళా సంఘం చట్టం 1990 ప్రకారం 1992లో నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్‌ను పార్లమెంటు ఒక చట్టం ప్రకారం ఏర్పాటు చేసింది. ఇది చట్టబద్ధమైన సంస్థ.

నిర్మాణం : ఒక ఛైర్మెన్, 5 గురు సభ్యులు, 1 మెంబర్, సెక్రటరి ఉంటారు.

నియామకం : వీరిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.

పదవీ కాల, : 3 సం॥లు

ప్రధాన విధి : మహిళల సమస్యలను పరిష్కరించడం, వారికి సంబంధించి చట్టాలను రూపొందించమని కేంద్రానికి సలహాలు ఇవ్వడం.

నివేదిక : నివేదికలను కేంద్రానికి సమర్పించాలి.

సివిల్ కోర్టు హోదా కలిగి ఉండాలి.

నోట్ : 1) చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడానికి 85వ రాజ్యాంగ సవరణ బిల్లును 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం దేవేగౌడ్ పార్లమెంటులో ప్రవేశపెట్టింది.

2) మహిళలకు గృహహింసను రక్షణ కల్పించే బిల్లు 2005ను 2006 అక్టోబర్ 26 నుంచి అమలులోకి తెచ్చారు. మహిళలపై జరిగే శారీరక మానసిక, లైంగిక, ఉద్వేగ భరిత ఆర్థికపర వేధింపులన్ని గృహహింస కిందకి వస్తాయని ఈ చట్టం పేర్కొంటుంది.

గృహ హింస చట్టం క్రింద తమిళనాడులో తొలి కేసు నమోదు అయ్యింది. గృహ హింస చట్టం అమలులో రాజస్థాన్ దేశంలో అగ్రస్థానంలో ఉంది. 3440 కేసులు, రెండవ స్థానం కేరళ 1048, మూడవ స్థానం ఆంధ్రప్రదేశ్ 738 కేసులు.

**మహిళా కమీషన్‌లు :**

1) జయంతి పట్నాయక్, 1992-1995 వరకు నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్ మొదటి ఛైర్మెన్
2) డా॥ వి. మోహినిగిరి 1995 నుండి 1998 వరకు
3) విభాపార్థసారథి 1998 నుంచి 2002 వరకు
4) డా॥ పూర్ణి అద్వాని 2002 నుంచి 2005 వరకు
5) డా॥ గిరిజావ్యాద్ 2005

ప్రస్తుతం మెంబర్ సెక్రటరి సుమరేంద్ర చటర్జి.

**జాతీయ మానవ హక్కుల కమీషన్ :**

ఏర్పాటు : రాష్ట్రపతిచే జారీ చేయబడిన ఆర్డినెన్స్ ద్వారా 28 సెప్టెంబర్ 1993లో ఏర్పాటు చేసారు. పార్లమెంటు 1994లో ఈ ఆర్డినెన్స్‌ను చట్టబద్ధం చేసింది. ఈ చట్టం అనుసరించి జాతీయ మానవ హక్కుల కమీషన్, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఏర్పాటు చేయబడినాయి.

నిర్మాణం : ఒక ఛైర్మెన్, 4గురు సభ్యులు ఉంటారు.

నోట్ : సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఛైర్మెన్‌గా

2) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మెంబర్‌గా

3) హై కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సభ్యునిగా

4) మానవ హక్కులకు సంబంధించి పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు ఇద్దరు సభ్యులుగా నియమించబడతారు.

1) ప్రధాని : అధ్యక్షులు

2) సభ్యులు : లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు, కేంద్ర హోంశాఖ మంత్రి, లోక్‌సభ మరియు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులు.

3) అధికారరీత్యా సభ్యులు : 1) నేషనల్ మైనారిటీ కమీషన్ ఛైర్మెన్.

2) నేషనల్ యస్.సి. కమీషన్ ఛైర్మెన్

3) నేషనల్ యస్.టి. కమీషన్ ఛైర్మెన్

4) నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్ ఛైర్ పర్సన్

పదవీ కాలం : 5 సం॥లు లేదా 70 సం॥ల వయస్సు, ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.

నోట్ : పదవీ విరమణ తరువాత వీరు ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు.

తొలగింపు : ఛైర్మెన్ మరియు సభ్యులు యు.పి.యస్.సి. ఛైర్మెన్ సభ్యుల వలె తొలగింపబడతారు.

తాత్కాలిక ఛైర్మెన్ : ఛైర్మెన్ చనిపోయినా రాజీనామా చేసిన సభ్యులలో ఒకరిని తాత్కాలిక ఛైర్మెన్‌గా రాష్ట్రపతి నియమిస్తారు.

విధులు : దేశంలోని పౌర హక్కులకు విగాతం కలిగినప్పుడు తనకు తానై జోక్యం చేసుకుంటూ అవసరమైన విషయాలలో కేంద్ర ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది. సివిల్ కోర్టు హోదా కలిగి ఉంటుంది.

ప్రధాన కార్యాలయం : న్యూ ఢిల్లీ

ప్రస్తుత ఛైర్మెన్ రాజేంద్రబాబు.

**రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ :**

నిర్మాణం : ఒక ఛైర్మెన్, నలుగురు మెంబర్స్ ఉంటారు.

నోట్ : హై కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఛైర్మెన్‌గా

2) హై కోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి సభ్యుడుగా

3) జిల్లా జడ్జిగా పనిచేసిన వ్యక్తి సభ్యుడుగా

4) మానవ హక్కులకు సంబంధించి పరిజ్ఞానం ఉన్న ఇద్దరు వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

ఈ కమీషన్ సభ్యులను ఎంపిక చేయుటకు ఏర్పాటు చేయబడిన కమిటి :

1) సి.యం. అధ్యక్షుడు

2) రాష్ట్ర హోం మంత్రి సభ్యుడు

3) అసెంబ్లి స్పీకర్ సభ్యుడు

4) అసెంబ్లి ప్రతిపక్ష నాయకుడు సభ్యుడు

నియామకం : గవర్నర్ నియమిస్తాడు.

పదవీ కాలం : 5 సం॥లు లేదా 70 సం॥ల వయస్సు

నోట్ : పదవీ విరమణ తరువాత ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు.

**తాత్కాలిక చైర్మెన్** : చైర్మెన్ రాజీనామా చేసినా, మరణించినా, సభ్యులలో ఒకరిని తాత్కాలిక చైర్మెన్‌గా గవర్నర్ నియమిస్తాడు.

వార్షిక నివేదికను గవర్నర్‌కు సమర్పించాలి. ప్రస్తుత మానవ హక్కుల కమీషన్ చైర్మెన్ జస్టిస్ సుభషన్ రెడ్డి.